ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 10.10.2026 | సంపుటి : 13 సంచిక : 81 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కాక్రోచ్ ఆందోళనల నేపథ్యంలో

# అప్రకటిత ఎమర్జెన్సీ

ఢిల్లీలో హైఅలర్ట్

- 57 మెట్రో స్టేషన్ల మూసివేత.. రైల్వేస్టేషన్లలోనూ ఆంక్షలు..
- విద్యార్థులు, కార్యకర్తల నిర్బంధం.. ముందస్తు అరెస్టులు..
- రాకపోకలకు తీవ్ర ఆటంకం..
- నిరసనను కట్టడికి భారీ భద్రత
- అడుగడుగునా పోలీసు నిఘా.. ఇంటర్నెట్ సేవలపైనా ఆంక్షలు







సీజేపీ ఆందోళనలకు పిలుపునివ్వడంతో ఢిల్లీలో అన్ని రహదారులపై బారికేడ్లు పెట్టి భారీ భద్రత ఏర్పాటు చేసిన దృశ్యం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ సహా సర్ ప్రక్రియను రద్దు చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ శనివారం ఆందోళనలకు పిలుపునివ్వడంతో దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. రవాణా సదుపా యాలతో పాటు పౌరుల రాకపోకలపైనా నియంత్రణ చర్యలు చేపట్టారు. సెంట్రల్ దిల్లీలో ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు.జంతర్ మంతర్‌కు నాలుగు కిలోమీటర్ల పరిధిలో శుక్రవారం రాత్రి 10గంటల నుంచి శనివారం రాత్రి 10 వరకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు అమల్లో ఉండనున్నట్లు దిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నాయి. ఈ నిర్దేశిత ప్రాంతాలు మినహా దిల్లీ అంతటా మొబైల్ సేవలు యథాతథంగా కొనసాగుతాయని తెలిపాయి. శనివారం ఆందోళనల నేపథ్యంలో న్యూదిల్లీ జిల్లాను 20 జోన్లుగా విభజించి.. ఆందోళనలకట్టడి ప్రణాళికను అమలు చేయనున్నట్లు మిగతా 2లో..

**దేశ రాజధాని ఢిల్లీలో అప్రకటిత ఎమర్జెన్సీని తలపించే పరిస్థితులు నెలకొన్నాయి. ఓటరు జాబితాల సవరణపై నిరసనగా శనివారం (అక్టోబరు 10) జరగనున్న ఆందోళన నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరవ్యాప్తంగా భారీగా బలగాలను మోహరించడంతోపాటు ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఏకంగా 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయడంతో రాజధానిలో రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది.**

## అమిత్ షా అపాయింట్‌మెంట్లు, పర్యటనలన్నీ రద్దు

సీజేపీ నిరసనల నేపథ్యంలో నిర్ణయం

## యువతకు భయపడితే దేశం మొత్తాన్ని మూసివేయండి: సీజేపీ

2లో..

## ఆంక్షలపై సుప్రీం ఆగ్రహం

### ఈగను చంపేందుకు సుత్తి వాడతారా!



- అన్ని మెట్రో స్టేషన్లను మూసేస్తే ప్రజలు ఎలా ప్రయాణిస్తారు?
- కొన్నింటినైనా తెరవండి.. కేంద్రానికి ధర్మాసనం ఆదేశాలు
- పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటం ఎంతముఖ్యమో.. శాంతిభద్రతలను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్య

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**సీఈసీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ భారీ ఆందోళనలకు పిలుపునివ్వడంతో కేంద్రం దిల్లీలో ప్రయాణ ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. నిరసన తెలిపే పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటంతో పాటు.. శాంతిభద్రతలను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించింది. కేంద్రం చర్యలు కీటకాన్ని మిగతా 2లో..



## భవిష్యత్ అవసరాలకు తగినట్లు ప్రజా రవాణా

**హైదరాబాద్(జనంసాక్షి):**భవిష్యత్ అవసరాలకు తగినట్లు క్యూర్ పరిధిలో ప్రజా రవాణా సదుపాయాలు మెరుగుపర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్యూర్ పరిధిలో ప్రజా రవాణా మెరుగు, వివిధ రహదారుల అనుసంధానత, రీసైకిల్డ్ వాటర్ మిగతా 2లో..

- ఆధునిక సాంకేతికతకు పెద్ద పీట వేయాలి
- కేబీఆర్ చుట్టూ మరింత సజావుగా రాకపోకలు
- రీసైకిల్డ్ వాటర్ వినియోగంపై పూర్తి స్థాయి అధ్యయనం
- క్యూర్ పరిధిలో పనుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్




## రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా ఇండీ కూటమి నేతలు

2లో..

సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు, సర్ పరిణామాలు, ఈసీల మధ్య విభేదాలపై ముర్ముకు ఫిర్యాదు

తమిళ మూలాలున్న..

మానవతా వాది నవనీతమ్ 'నవీ' పిళ్లైకి

## నోబెల్ శాంతి బహుమతి



శాంతి, అంతర్జాతీయ చట్టాలను ప్రోత్సహించడానికి కృషి చేసినందుకు దక్కిన పురస్కారం




**స్వీడన్ (జనంసాక్షి):**ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్షిణాఫ్రికాకు చెందిన నవనీతమ్ 'నవీ' పిళ్లైని వరించింది. శాంతి, అంతర్జాతీయ చట్టాలను ప్రోత్సహించడానికి కృషి చేసినందుకు గాను ఈ అవార్డుకు నవీ పిళ్లైని ఎంపిక చేసినట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. భారత మూలాలు ఉన్న నవనీతమ్ అంతర్జాతీయంగా మానవ హక్కుల కోసం విశేషంగా కృషి చేశారు. ఈమె పూర్వీకులు తమిళనాడు నుంచి దక్షిణాఫ్రికాకు వలస వెళ్లారు.ఐరాస మానవ హక్కుల విభాగం హైకమిషనర్‌గా పనిచేసిన నవనీతమ్.. 2003-2008 కాలంలో అంతర్జాతీయ నేర న్యాయస్థానం జడ్జీగా పనిచేశారు. దక్షిణాఫ్రికాలో తొలి నల్లజాతి మహిళా న్యాయమూర్తిగానూ పిళ్లై గుర్తింపు పొందారు. నవనీతమ్ పిళ్లై తల్లిదండ్రులు శాంతమ్మ నాయుడు, నారాయణస్వామి నాయుడు. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంఘర్షణలు దౌత్యం, ఒప్పందాలు, చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కారం అవుతున్నాయని నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. మరింత శాంతియుత ప్రపంచానికి అంతర్జాతీయ చట్టం ఓ పునాది అని.. ప్రస్తుతం అనేక సంఘర్షణలు, సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో ఇది అత్యంత అవసరమని అభిప్రాయపడింది. శరీర రంగు కారణంగా ఒకప్పుడు ఆమెను మిగతా 2లో..

## ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలు ప్రశాంతం

### 97శాతం పోలింగ్.. 17న ఫలితాల వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 97శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 115 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 34,889 ఓట్లలో 33,973 ఓట్లు పోలయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో 98శాతం, కరీంనగర్‌లో 97శాతం పోలింగ్ నమోదైంది. ఏ యూనియన్ విజయం సాధిస్తుందో అర్ధరాత్రికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో గెలుపుపై ఈ నెల 17న అధికారిక ప్రకటన వెలువడనుంది.




## నిరసనల్లో మహిళా పోలీసులపై లైంగిక వేధింపులు

కేంద్రం సంచలన ఆరోపణలు 2లో..

### అమెరికా మరో శాంతి ప్రతిపాదన

## పంపింది

ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి కీలక వ్యాఖ్యలు



**టెహ్రాన్(జనంసాక్షి):**ఇరాన్ గత వారం అమెరికా దృష్టికి తీసుకువచ్చిన శాంతి ప్రతిపాదనను అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి కీలక విషయాలు వెల్లడించారు. తాము చేసిన ప్రతిపాదనను మొదట తిరస్కరించిన అమెరికా.. మళ్లీ తమకు ప్రత్యామ్నాయ ప్రతిపాదన పంపిందని మిగతా 2లో..

## 'ఏఐ'ను 'ఎస్ఐ' అని పిలవాల్సిందే..

2లో..

అలా పిలవని వారిని దేశ ద్రోహులుగా పరిగణిస్తాం: ట్రంప్





## సమగ్ర భూసర్వే ఏడాదిన్నరలోపు పూర్తి

- 500 గజాల లోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపుతాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ

2లో..

**హైదరాబాద్(జనంసాక్షి):** జీవో 59 దరఖాస్తుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 500 గజాల లోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మెమో నంబర్ 48030 పేరిట కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జీవో 59 అమలులో అక్రమాలకు తావు లేదని.. నిబంధనల మేరకు నిర్ణయాలు ఉంటాయని పొంగులేటి పేర్కొన్నారు. గతంలో జీవో 59లో అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కన్వేయన్స్ డీడ్స్ కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలని అధికారులను మిగతా 2లో..

### 'గ్లోబల్ కాన్ఫిడెన్స్ సెంటర్'గా

## హైదరాబాద్

- ప్రపంచ స్థాయి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే 'ఎకో సిస్టమ్'
- గ్లోబల్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
- ఫిన్‌టెక్ దిగ్గజం 'బ్యాక్‌బేస్' డెవలెప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం

**హైదరాబాద్(జనంసాక్షి):**గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల గమ్యస్థానంగానే కాకుండా... హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే 'గ్లోబల్ కాన్ఫిడెన్స్ సెంటర్'గా తీర్చిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్ అవసరాలు, సవాళ్లు, భవిష్యత్ సాంకేతిక మార్పులకు మిగతా 2లో..



### ఉప ఎన్నికల్లో గెలిచిన అధికార పార్టీలు

తమిళనాట టీవీకే, బెంగాల్‌లో భాజపా హవా

### గుత్తాధిపత్యాన్ని అనుమతించబోం

స్టార్‌లింక్ సేవలపై మస్క్ ఆరోపణలు.. తిప్పికొట్టిన సింధియా

### నోయిడా ఎయిర్‌పోర్టుకు మోదీ పేరు!

### తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు

వివరాలు 2వ పేజీలో..

# అప్రకటిత ఎమర్జెన్సీ..

పోలీసులు వెల్లడించారు. నిరసనకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందన్న కారణంతో ఢిల్లీ పోలీసులు 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమ ణ ద్వారాలను మూసివేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌ను కోరారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి ప్రారంభమైన ఈ ఆంక్షలు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకునే వరకు కొనసాగనున్నాయి. ప్రభావిత స్టేషన్లలో రైళ్లు మారేందుకు ఇంటర్‌చేంజ్ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ఆ సదుపాయం కూడా ఉండదని అధికారులు వెల్లడించారు.

**రైల్వే స్టేషన్ల వద్ద తనిఖీలు.. విద్యార్థుల నిర్బంధం**

ఢిల్లీకి చేరుకునే రైళ్లపై కూడా ఆంక్షలు విధించారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను శనివారం ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రద్దు చేశారు. నిరసనలో పాల్గొనేందుకు బయలుదేరిన విద్యార్థులు, కార్యకర్తలను పలుచోట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రైల్వే స్టేషన్లు, నగర ప్రవేశ మార్గాల వద్ద తనిఖీలు ముమ్మరం చేయడంతో ఢిల్లీకి చేరుకోవాలనుకునే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిరసనకారులు జంతర్‌మంతర్ వైపు కదలకుండా అడ్డుకునేందుకు పోలీసులు



ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని కీలక ప్రాంతాలు, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన రహదారుల వద్ద నిఘా పెంచారు. అనుమానితులను తనిఖీ చేయడంతోపాటు నిరసనల్లో పాల్గొనేందుకు వస్తున్నవారిని గుర్తించి అడ్డుకునే చర్యలు చేపట్టారు. ఢిల్లీ వ్యాప్తంగా వేలాది మంది పోలీసులతోపాటు కేంద్ర సాయుధ బల గాలను కూడా రంగంలోకి దించారు. నిరసన నేపథ్యంలో ఇంటర్నెట్ సేవలపై కూడా ఆంక్ష లు విధించనున్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. సమాచార ప్రసారం, ప్రజల రాకపోకలపై ఆంక్షలు, ప్రజా రవాణా వ్యవస్థలో అంతరాయాలు రాజధానిలో తీవ్ర నిర్బంధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. నిరసనలకు అనుమతి నిరాకరించిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో ముందస్తు చర్యలు చేపట్టారు.

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసనకారులు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అయితే నిరసనలను అడ్డుకునే చర్యల్లో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను తీవ్రంగా పరిమితం చేయడం, విద్యార్థులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం, నగరవ్యాప్తంగా నిఘా పెంచడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు, సాధారణ పౌరుల స్వేచ్ఛపై చర్చకు దారితీస్తున్నాయి. ఒకవైపు నిరసనలను నియంత్రించేందుకు భారీ భద్రతా ఏర్పాట్లు.. మరో వైపు ప్రజల సాధారణ రాకపోకలకు తీవ్ర ఆటంకాలు. ఈ పరిణామాలతో దేశ రాజధాని ఢిల్లీలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**విపక్ష ఎంపీల కీలక భేటీ..**

దిల్లీలో ఆందోళనల వేళ.. ఇండియా కూటమి ఎంపీలు సంవిధాన్ సదన్‌సెంట్రల్ హాలులో భేటీ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో జరిగే సమావేశంపై చర్చించారు. ఇండియా కూటమికి చెందిన 10 మంది నేతలకు రాష్ట్రపతి సమయం ఇచ్చారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. సీఈసీ నిర్ణయాలపై విపక్ష ఎంపీలు రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నారు.

## అమిత్ షా అపాయింట్‌మెంట్లు, పర్యటనలన్నీ రద్దు

న్యూఢిల్లీ(జనంసాక్షి):సీఈసీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ప్రతిపక్ష ఇండియా కూటమి దిల్లీలో భారీ ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో కఠిన భద్రతా చర్యలను అమలు చేస్తున్నారు. కేంద్రం 20వేలకు పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్ని అపాయింట్‌మెంట్లు, అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. దిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లోని పరిస్థితులపై రెండ్రోజులుగా ఆయన అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున ఆందోళనకారులు జంతర్‌మంతర్ వద్దకు చేరుకునే అవకాశం ఉండడంతో దిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలను పెంచారు. జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. నిరసనకారులను నిరంతరం పర్యవేక్షించడానికి సీసీటీవీ నిఘా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. రైల్వే, బస్ స్టేషన్ల వద్ద భద్రత పెంచారు. నిరసనకారులుగా నటిస్తూ.. నేరస్థులు ఆందోళనల్లో పాల్గొనకుండా అడ్డుకునేందుకు భద్రతా సంస్థలు చర్యలు చేపట్టాయి. సోషల్ మీడియా పోస్టులపైనా ప్రత్యేక నిఘా పెట్టాయి. నేటి నుంచి మూడు రోజుల పాటు భారీ నిరసనలు చోటుచేసుకునే అవకాశం ఉండడంతో.. దిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని మెట్రో రైల్ కార్పొరేషన్‌ను పోలీసులు కోరారు. శనివారం న్యూదిల్లీ- హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ల మధ్య కొన్ని గంటల పాటు రైలు సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద జడ్+ భద్రతతో పాటు అదనపు సిబ్బందిని మోహరించారు. మరోవైపు దిల్లీకి వస్తోన్న తమ కార్యకర్తలను పోలీసులు నాగ్‌పుర్, భోపాల్ రైల్వే స్టేషన్‌లలో అడ్డుకుంటున్నారని సీజేపీ ఆరోపించింది.

## యువతకు భయపడితే దేశం మొత్తాన్ని మూసివేయండి

న్యూఢిల్లీ(జనంసాక్షి):శనివారం సీజేపీ నిరసనల నేపథ్యంలో దిల్లీలోని 57 మెట్రో స్టేషన్ల మూసివేత ప్రకటనపై ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శలు గుప్పించారు. జంతర్‌మంతర్ అనేది నిర్దేశిత ప్రదేశమని..అక్కడ నిరసన తెలిపేందుకు ప్రభుత్వ మద్దతు అవసరం లేదని పేర్కొన్నారు. యువతకు భయపడితే మొత్తం దేశాన్నే మూసివేయాలన్నారు.

## 'నిరసనల్లో మహిళా పోలీసులపై లైంగిక వేధింపులు'

న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్ష ఎంపీలు కొన్నిరోజులుగా దిల్లీలో నిరసనలు చేపడుతున్నారు. ఆ నిరసనలకు ఎలాంటి అనుమతి లేదని, అవి చట్టవిరుద్ధమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం సుప్రీంకోర్టు కు తెలిపారు. ఈ ఆందోళనల సమయంలో విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది లైంగిక వేధింపులకు గురై.. గాయపడ్డారని ఆరోపించారు పోలీసు సిబ్బందిని మాటలతో దూషించారని, అయినా వారు బాధ్యతాయుతంగానే వ్యవహరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా ఇండియా కూటమి ఎంపీలు కొద్ది రోజులుగా దిల్లీలో నిరసనలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం వారు జంతర్ మంతర్ వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్తంగా మారింది. బుధవారం జరిగిన నిరసనలో రాహుల్ గాంధీ ఒక మహిళా పోలీసు అధికారిని నెట్టివేసేందుకు ప్రయత్నించారని, అనుచితంగా తాకారంటూ భాజపా (ఃఏఖ) ఆరోపించింది. ధర్నా చేస్తున్న ఒక మహిళను పంపించేయడానికి పోలీసులు ప్రయత్నించిన సమయంలో ఈ ఘటన జరిగిందని పేర్కొంది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను భాజపా ప్రతినిధి ప్రదీప్ భండారీ షేర్ చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ క్షమాపణ చెప్పాలని భాజపా నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నివాస అపార్ట్‌మెంట్ల ఎత్తు పరిమితిని 18 నుంచి 24 మీటర్లకు పెంచింది. 24 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు ఫైర్ టవర్ తప్పనిసరి చేసింది. బేస్‌మెంట్‌లో డీజీ రూముల వెంటిలేషన్‌కు కొత్త వెసులుబాటు కల్పించింది. క్రెడాయ్, నరెడ్కో, బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 అక్టోబర్ 7 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఫైర్ ఎన్‌వోసీ సరళీకరణ, భవనాల్లో అగ్ని భద్రతా చర్యల అమలే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## నోయిడా ఎయిర్‌పోర్టుకు ప్రధాని మోదీ పేరు!

న్యూఢిల్లీ(జనంసాక్షి):నోయిడాలోని జేవార్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రధాని నరేంద్ర మోదీ పేరు పెట్టనున్నారు. దీనికి సంబంధించిన తీర్మానాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదించింది. ఈ విషయాన్ని సీఎం ఆదిత్యనాథ్ లఖ్‌నవూలో మీడియాకు వెల్లడించారు. ఈ విమానాశ్రయం రాష్ట్రంలోనే అతిపెద్దదిగా, దేశంలోనే ఒక ప్రధాన విమానయాన కేంద్రంగా ఆవిర్భవించనుందన్నారు. ఈ విమానాశ్ర యాన్ని స్విస్ సంస్థ జూరిచ్ ఎయిర్‌పోర్ట్ ఇంటర్నేషనల్ ఏజీకి చెందిన అనుబంధ సంస్థ యమునా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌తో కలిసి అభివృద్ధి చేసింది. ఇందులో పెద్ద విమానాలను నిర్వహించగల 3,900 మీటర్ల రన్‌వేతో పాటు, ఆధునిక నావిగేషన్ వ్యవస్థలు కూడా ఉన్నాయి. ఈ ఏడాది మార్చి 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించారు. రూ. 11,282 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ విమానాశ్రయంలో.. జూన్ 15న లఖ్‌నవూ నుంచి వచ్చిన ఇండిగో విమానం తొలిసారి ల్యాండ్ అయ్యింది.

## గుత్తాధిపత్యాన్ని అనుమతించబోం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**

భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కాకుండా కొందరు దేశీయ పారిశ్రామికవేత్తలు అడ్డుకుంటున్నారంటూ.. స్టార్‌లింక్ అధిపతి ఎలాన్‌మస్క్ చేసిన ఆరోపణలపై కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. రంగం ఏదైనా.. భారత్ ఎప్పుడూ గుత్తాధిపత్యాన్ని అనుమతించబోదన్నారు. సంస్థలను దేశంలోకి అనుమతించే ముందు.. భద్రతాపరమైన నిబంధనలన్నీ పరిశీలిస్తామని పేర్కొన్నారు. అన్ని శాటిలైట్ కమ్యూనికేషన్స్ (శాట్‌కామ్) కంపెనీలకు ఒకే రకమైన నియంత్రణ, భద్రతా నిబంధనలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**పంచాయతీరాజ్ ఇంజినీరువారి కార్యాలయము**
**పీఐయూ డివిజన్, నల్గొండ**

Lr.No.D3/Tenders/09/2026-27/DPRENLG | షార్టు టెండరు నోటీసు | Dt:08.10.2026

నల్గొండ జిల్లా నల్గొండ టౌన్‌లో & పీఐయూ డివిజన్‌లో మొత్తం అంచనా విలువ రూ.54.80 లక్షల పనులకు దిగువ సంతకం దారు (06) టెండర్లను ఆహ్వానించడమైనది. దరఖాస్తుకు చివరి తేది: 16.10.2026. టెండరు షెడ్యూల్ జారీ చేయు తేది: 17.10.2026. టెండరు స్వీకరించు& తెరచుతేది: 19.10.2026. మిగతా వివరాలకు నల్గొండ డీపీఆర్ఈ పీఐయూ కార్యాలయము, జడ్పీపీ కాంప్లెక్స్, రెండవ అంతస్థు, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, నల్గొండ టౌన్‌లో సంప్రదించగలరు.

సం/- జిల్లా పీఆర్ ఇంజినీర్,
పీఐయూ.. :: నల్గొండ

DIPR No.11672-PP/CL/ADVT/2026-27

## రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా ఇండీ కూటమి నేతలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఇండీ కూటమి నేతలు సీఈసీ జ్ఞానేశ్ కమార్‌పై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకి ఫిర్యాదు చేశారు. మొదట పార్లమెంటు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో సమావేశమైన నేతలు అక్కడి నుంచి రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా వెళ్లారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఇండీ కూటమి నేతలు సమావేశమయ్యారు. ఎస్ఐఆర్, సీఈసీ వ్యవహారంపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఇండీ కూటమికి చెందిన 10 మంది నేతలు రాష్ట్రపతిని కలిసి సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు, సర్ పరిణా మాలు, ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతిని కలిసిన నేతల్లో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, సుప్రియ సూలే, ఎంఏ బేబీ, మనోజ్ ఝా, డి రాజా, జమ్మూకశ్మీర్ సీఎం ఒ మర్ అబ్దుల్లా, రాజీవ్ రాయ్, తురుమవలన్ ఉన్నారు. అంతకుముందు పార్లమెంటు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో సమావేశమైన ఇండియా కూటమి నేతలు పార్లమెంటు నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. మమతా బెనర్జీ, కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ సహా పలువురు మహిళా నేతలు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అయితే మార్గమధ్యలో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో కూటమి నేతలు వాగ్వాదానికి దిగారు.

## ఆంక్షలపై సుప్రీం ఆగ్రహం

చంపడానికి సుత్తిని వాడినట్లు ఉన్నాయని పేర్కొంది. వివిధ పనుల నిమిత్తం నగరంలోని ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణిస్తుంటారని.. కాబట్టి అన్నింటినీ మూసివేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మూసివేసి ఉన్న మెట్రో స్టేషన్ల సంఖ్య తగ్గించాలని కేంద్రానికి సూచించింది. దిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుకు వ్యతిరేకంగా సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణలో భాగంగా సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. 'మా ఆందోళన ఏ ఒక్క నిరసనకారుడి గురించో లేదా వ్యక్తి గురించో కాదు. మెట్రో, రైల్వే స్టేషన్ల ప్రవేశ ద్వారాలను పూర్తిగా మూసివేయడం గురించే మా ప్రధాన ఆందోళన. జీవనోపాధి కోసం గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, తూర్పు, దక్షిణ దిల్లీల నుంచి దేశ రాజధానికి నిత్యం వేల మంది ప్రయాణిస్తుంటారు. వారందరికీ సొంత వాహనాలు ఉండవు. ప్రజారవాణాపైనే ఆధారపడతారు. ఇలా అన్నింటినీ పూర్తిగా మూసేస్తే వారి పరిస్థితి ఏమవుతుంది?అనియంత్రిత కదలికలను అరికట్టడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకునే అధికారం మీకు ఉంటుంది. కానీ, నిరసనలు ఆపడానికి ప్రజా జీవితాన్ని స్తంభింపచేయడం సరైంది కాదు. ఏ ప్రాంతంలో ఆంక్షలు అవసరం? ఎక్కడ అవసరం లేదనే విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి' అని సుప్రీం కోర్టు పేర్కొంది. న్యాయస్థానం వ్యాఖ్యలపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఆంక్షల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 'గ్లోబల్ కాన్ఫిడెన్స్ సెంటర్'గా హైదరాబాద్

అనుగుణంగా దిగ్గజ కంపెనీలను ఆకర్షించే కాంప్రహెన్సివ్ ఎకో సిస్టంను రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైటెక్ సిటీలో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నెదర్లాండ్స్ గ్లోబల్ ఫిన్‌టెక్ దిగ్గజం 'బ్యాక్‌బేస్' డెవలప్ మెంట్ సెంటర్ ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఆనతికాలంలోనే టెక్నాలజీ, డిజిటల్ బ్యాంకింగ్, ఫిన్‌టెక్ రంగాల్లో హైదరాబాద్ ను గ్లోబల్ కంపెనీలకు ఒక ప్రముఖ గమ్యస్థానంగా తీర్చిదిద్దామన్నారు. బ్యాక్‌బేస్ లాంటి దిగ్గజ కంపెనీల విస్తరణే ఇందుకు నిదర్శనమన్నారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించడం, పెద్ద కంపెనీలను రప్పించడమే కాకుండా... డిజిటల్ బ్యాంకింగ్ సొల్యూషన్స్, సాఫ్ట్ వేర్ ఇంజినీరింగ్ అండ్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి రంగాల్లో ఉపాధి అవకాశాలను దక్కించుకునేలా తెలంగాణ యువతను సంసిద్ధం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. గ్లోబల్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో అడ్వాన్స్డ్ డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలు చూపే సత్తా టెక్నాలజీకి ఉందని, ఆ దిశగా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు నెక్స్ట్ జనరేషన్ డిజిటల్ బ్యాంకింగ్ సొల్యూషన్స్, సాఫ్ట్ వేర్ ఉత్పత్తులను అందించడంలో ఈ బ్యాక్‌బేస్ డెవలప్‌మెంట్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ కొత్తగా 300 మంది హై-స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నెదర్లాండ్స్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ యాన్ క్రెమర్స్, బ్యాక్‌బేస్ సీటీఓ గ్రెగ్ ఫాహి, చీఫ్ ఆఫ్ స్టాఫ్ రీన్‌హార్డ్ షీల్, ఇండియా సైట్ హెడ్ సురభి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భూసర్వే ఏడాదిన్నరలోపు పూర్తి

ఆదేశించారు. నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిందే జీవో 59.ఎర్రవల్లిలో సర్వే కోసం మరోసారి నోటీసులు ఇచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అక్కడ అసైన్డ్ ల్యాండ్ ఉంటే పేదలకు పంచుతామన్నారు. భూసర్వే పురోగతిపై సచివాలయంలో అధికారులతో పొంగులేటి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఎన్నికల్లో హామీ మేరకు అమరవీరులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు. రీసర్వే పేరుతో ప్రజల నుంచి వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏడాదిన్నరలో సమగ్ర భూ సర్వే పూర్తి చేస్తామన్నారు. 7 జోన్లలో సర్వే పర్యవేక్షణకు 14 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. భూ వివాదాలు లేని తెలంగాణను నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## అమెరికా మరో శాంతి ప్రతిపాదన పంపింది

పేర్కొన్నారు. ప్రస్తుతం దానిపై ఇరుదేశాల బృందాల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. త్వరలో అధికారికంగా సమాధానం ఇస్తామన్నారు. ఒకవేళ చర్చలను కాదని.. తమకు వ్యతిరేకంగా ఏదైనా సైనిక చర్య చేపడితే దీటుగా బదులిస్తామని అగ్రరాజ్యాన్ని హెచ్చరించారు. యుద్ధాన్ని విరమించేందుకు తాము ఎల్లప్పుడూ దౌత్యపరంగా సిద్ధంగా ఉన్నామన్నారు. నవంబరులో అగ్రరాజ్యంలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3కు ముందుఇరాన్‌పై దాడులకు తాను ఆదేశించబోనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం పేర్కొన్నారు. టెహ్రాన్‌తో ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని.. త్వరలో యుద్ధం ముగుస్తుందని తాను విశ్వాసంతో ఉన్నానని తెలిపారు. మరోవైపు అగ్రరాజ్యానికి చెందిన విమాన వాహక నౌకలు పశ్చిమాసియా వైపు కదులు తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తు న్నాయి. ఇవి అక్టోబర్ చివరి నాటికి పశ్చిమాసియా తీరాలకు చేరుకుంటాయని తెలిపాయి.

## 'ఏఐ'ను 'ఎస్ఐ' అని పిలవాల్సిందే..

**వాషింగ్టన్(జనంసాక్షి):**

కృత్రిమ మేధను 'సూపర్ ఇంటెలిజెన్స్' లేక ఎస్ఐ అని పిలవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్తున్నారు. అలా పిలవని వారిని దేశ ద్రోహులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. "ఎంతగానో ఆమోదం పొందిన సూపర్ ఇంటెలిజెన్స్‌కు బదులుగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పదాన్ని వాడేవా రిని వైట్‌హౌస్ శత్రువులుగా పరిగణిస్తుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో రాసుకొచ్చారు. ఏఐ పట్ల ప్రజల్లో భయం పెరుగుతుండటంతో పాటు, ఈ సరికొత్త సాంకేతికతపై కఠిన నియంత్రణ అవసరమని డిమాండ్లు వినిపిస్తోన్న తరుణంలో ట్రంప్ 'సూపర్ ఇంటెలిజెన్స్' పేరును ప్రతిపాదించారు. కృత్రిమ మేధ రంగంలో తమ దేశ ఆధిపత్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్'ను కూడా ప్రకటించారు.

## ఉప ఎన్నికల్లో గెలిచిన అధికార పార్టీలు

**చెన్నై(జనంసాక్షి):**

తమిళనాడులో రెండు శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయ్ పార్టీ హవా కొనసాగించింది. మధురాంతకంలో టీవీకే అభ్యర్థి మరగతం కుమారవేల్, ధారాపురంలో సత్యభామ విజ యం సాధించారు. గత ఎన్నికల్లో అన్నాడీఎంకే నుంచి గెలిచి.. ఆ తర్వాత టీవీకేలో చేరిన ఈ మహిళా నేతలు తాజా ఉప ఎన్నికల్లోనూ విజయం సాధించడం విశేషం. ఈ రెండు స్థానాల్లోనూ డీఎంకే రెండో స్థానంలో నిలవ గా అన్నాడీఎంకే మూడో స్థానానికి పరిమితమైంది. పశ్చిమ బెంగాల్‌లోని రెజినగర్‌లో భాజపా అభ్యర్థి శంఖారవ్ సర్కార్, నందిగ్రామ్‌లో హసిరానీ రత్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థిపై సర్కార్ 72వేలకు పైగా మెజార్టీ సాధించగా.. లక్షకు పైగా ఓట్లతో హసిరానీ గెలుపొందారు. పుదుచ్చేరిలోని తట్టంచావడి అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగ్గా.. ఆల్ ఇండియా ఎన్.ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి అశోక్ ఆనంద్ గెలిచారు.

# భవిష్యత్ అవసరాలకు తగినట్లు ప్రజా రవాణా

వినియోగంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో విపరీతమైన రద్దీ ఉన్న ప్రాంతాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుకు అవసరమైన అంశాలపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది ప్రజలు రవాణా సాగించే ప్రదేశాలతో పాటు వివిధ కర్మాగారాల్లో పని చేసే కార్మికులు, ఉద్యోగులు రాకపోకలు సాగించే ప్రదేశాల నుంచి మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో అనుసంధానించేలా పీఆర్టీ ఉండేలా డిజైన్ చేయాలని సీఎం సూచించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్టీలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ముఖ్యమైన కాలనీల ఎంపిక, అత్యాధునిక సాంకేతికత, నిర్వహణకు పెద్ద పీట వేయాలన్నారు. క్యూర్ పరిధిలో వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరిగేలా, రహదారుల్లో సజావుగా రాకపోకలు సాగించేలా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేతో రాకపోకలు మరింత సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేకు వివిధ కాలనీలు, రహదారుల నుంచి వచ్చే రహదారులు కలిసే చోటుతో పాటు ఫ్రీ లెఫ్ట్, యూటర్న్ ల విషయంలో తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. యూటిలిటీస్ తరలింపును వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీ చెక్ పోస్టు వైపు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముంబయి వంటి నగరాల్లో ఏడాదిలోపే పనులు పూర్తవుతున్నాయని, అక్కడి వినియోగిస్తున్న సాంకేతికత, పనుల తీరుపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ప్రారంభించిన పనులు ఏడాదిలోపు పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్ మార్గానికి సమాంతరంగా రేడియల్ రోడ్డు నిర్మాణంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శంకర్‌పల్లి-చేవెళ్ల మధ్య ఇప్పుడు ఉన్న రహదారుల విస్తరణతో పాటు నూతన రోడ్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 500 ఎంఎల్‌డీ రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వల్లి, ఆలూరులోని డాటా సెంటర్లు, ఇతర పరిశ్రమలు రీసైకిల్డ్ వాటర్ వినియోగించుకునేందుకు వీలుగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైరైజ్ బిల్డింగుల నిర్మాణం, ల్యాండ్ స్కేప్స్, పార్కుల్లో రీసైకిల్డ్ వాటర్ వాడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. క్యూర్ చట్టం అమలుకు సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు, హైడ్రా, వాటర్ బోర్డు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కార్యాలయాల పనులు వేగవంతం చేయాలని సీఎం సూచించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవతా వాది నవనీతమ్ 'నవీ' పిళ్లైకి నోబెల్ శాంతి బహుమతి

జడ్జీల ఛాంబర్‌లోకి అడుగుపెట్టనివ్వలేదు. ఆ అవమానంతో ఆమె కుంగిపోలేదు. అక్కడితో ఆగిపోలేదు. పోయినచోటే వెతుక్కోవాలన్నట్లు న్యాయవృత్తిలో రాణించి అదే ఛాంబర్‌లో న్యాయపీఠంపై కూర్చొని తీర్పులిచ్చే స్థాయికి ఎదిగారు. ఆమే.. భారత మూలాలున్న దక్షిణాఫ్రికా న్యాయమూర్తి నవనీతమ్ పిళ్లై జాతి, వర్ణ వివక్షతో బాల్యాన్ని గడిపిన ఆమె.. సమాన హక్కులు, ప్రపంచ శాంతి కోసం పోరాడారు. ఆ కృషే ప్రతిష్ఠాత్మక నోబెల్ 'శాంతి పురస్కారం' వరించేలా చేసింది.

**నిర్బంధ కార్మికుల కుటుంబంలో పుట్టి..**

నవనీతమ్ పిళ్లై 1942లో దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆమె పూర్వీకులు తమిళనాడు నుంచి వలస వెళ్లారు. చక్కెర తోటల్లో పనిచేసేందుకు నవనీతమ్ తాత నిర్బంధ కార్మికుడిగా ఆ దేశానికి వెళ్లారు. ఆమె తండ్రి స్థానికంగా బస్సు డ్రైవర్‌గా పనిచేసేవారు. నవనీతమ్‌కు ఏడుగురు తోబుట్టువులు. చిన్నతనంలో ఎన్నో ఆర్థిక కష్టాలను ఎదుర్కొన్నారు. దానికి తోడు వర్ణ వివక్ష తీవ్రంగా ఉన్న రోజులవి. ఆ సమయంలో అమ్మాయిలు చదువుకోవడం అనేది చాలా పెద్ద విషయం. కానీ, నవనీతమ్ తండ్రి ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. చిన్నప్పటి నుంచి లాయర్ కావాలనేది ఆమె కల. ఇదే విషయం ఓసారి తన టీచర్‌కు చెప్పారట. అప్పుడు ఆ టీచర్ నవ్వి.. "మీ నాన్న సంపన్నుడా? న్యాయవిద్య చదవాలంటే చాలా డబ్బులు కావాలి" అని చెప్పారంటూ నవనీతమ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

**పార్కుల్లోకి రానివ్వలేదు..**

చిన్నతనం నుంచి తాను మూడు విషయాల్లో వివక్ష ఎదుర్కొన్నట్లు నవనీతమ్ తెలిపారు. మహిళగా, భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా వ్యక్తిగా, పేద కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిగా ఆమె ఎన్నో అవమానాలను పడ్డారు. శ్వేతజాతీయుల కోసం రిజర్వ్ చేసిన పార్కులు, బీచుల్లోకి ఆమెను రానివ్వలేదు. 1963లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పట్టా అందుకున్న ఆమె.. ఆ తర్వాత లా డిగ్రీ సంపాదించారు. అనంతరం హార్వర్డ్ యూనివర్సిటీలో డాక్టరేట్ పూర్తిచేశారు. డిగ్రీ పూర్తయ్యాక లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం కోసం ఆమె కొన్ని కంపెనీలకు దరఖాస్తు చేసుకున్నారు. అక్కడున్న శ్వేతజాతీయులు ఆమెకు అవకాశమివ్వలేదు. "నల్లజాతీయురాలు ఇచ్చే ఆదేశాలను శ్వేతజాతీయులు వినే పరిస్థితి ఉంటుందా?' అని హేళన చేశారు. దీంతో ఆమే సొంతంగా న్యాయ సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు కూడా ఆడవాళ్లకు ఇవి అవసరమా అనే చులకన మాటలు ఎదురయ్యాయట. న్యాయవాదిగా ఉన్నప్పుడు వర్ణ వివక్ష కారణంగా తనను కనీసం జడ్జి ఛాంబర్‌లోకి కూడా అడుగుపెట్టనివ్వలేదని ఆమె ఓ సందర్భంలో తెలిపారు. 1995లో నాటి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నెల్సన్ మండేలా ఆమెను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. అప్పుడే ఆమె తొలిసారి జడ్జి ఛాంబర్‌లోకి వెళ్లారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతియేతర తొలి మహిళా న్యాయమూర్తిగా ఆమె గుర్తింపు సాధించారు.

**అత్యాచారాన్ని యుద్ధనేరంగా గుర్తించి..**

1999లో నవనీతమ్ ఇంటర్నేషనల్ క్రిమినల్ ట్రైబ్యునల్ ఫర్ రువాండాకు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ సమయంలో ఓ లైంగిక వేధింపుల కేసులో ఆమె ఇచ్చిన తీర్పు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆమె జడ్జిగా ఉన్న సమయంలో జీన్ పాల్ అకయెసు కేసు విచారణకు వచ్చింది. రువాండాలోని టాబా ప్రాంత మేయర్ అయిన అతడి పాలనలో అనేక దారుణాలు జరిగాయి. అతడి హయాంలో దాదాపు 2వేల మంది హత్యకు గురయ్యారు. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. ఈ కేసులో బాధితులైన వందల మంది మహిళల ఆక్రందనలను నవనీతమ్ స్వయంగా విన్నారు. మారణహోమానికి అత్యాచారాన్ని ఆయుధంగా వాడుకున్నారని, ఇది యుద్ధనేరమే అని పేర్కొంటూ నిందితుడికి శిక్ష విధించారు. ఆ తర్వాత 2003-2008 మధ్య ఆమె అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరించారు.

## జేడీ వాన్స్ వ్యాఖ్యలపై భారత్ మండిపాటు

**అనవసరంగా మాట్లాడారని ఆక్షేపణ**

న్యూఢిల్లీ(జనంసాక్షి):కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, హెచ్‌సీఎల్, క్యాప్‌జెమిని కంపెనీలను పర్మ్ (పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్) నుంచి సస్పెండ్ చేసిన సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆయన అనవసరంగా మాట్లాడారని, నిపుణుల తరలింపుతో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు మేలు జరుగుతోందని స్పష్టంగా చెప్పింది. "నిపుణుల తరలింపు.. భారతీయులకు అవకాశాలు కల్పించడంతో పాటు అమెరికా కంపెనీల సంపదను కూడా పెంచుతోంది. ఆవిష్కరణలు, పరిశోధన, ఉత్పాదకత, పోటీతత్వం, ఉద్యోగకల్పన వంటి విషయాల్లో కంపెనీలకు అత్యాధునిక ప్రతిభ ఎంతో సహాయకారిగా ఉంది. ఈ తరలింపు ఇరుదేశాలకు ప్రయోజనకరమే. ఈ ప్రక్రియలో భాగమైన ప్రతిఒక్కరూ ఈ వాస్తవాన్ని అంగీకరిస్తారని భావిస్తున్నామన్నారు.

## నిజ నిర్ధారణ తర్వాతే వార్తలను ప్రచారం చేయాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నెరడిగొండ అక్టోబర్9 (జనంసాక్షి): మీడియా ప్రతినిధులు వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి,నిజ నిర్ధారణ చేసిన తర్వాతే ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో స్థానిక టీటీడీసీ హాల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ సోషల్ మీడియా,డిజిటల్ మీడియా విస్తరిస్తున్న నేపథ్యంలో ఫేక్ న్యూస్, తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ఏఐ సాంకేతికతపై అవగాహన పెంచుకుంటూ, ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. వార్తల్లో వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలును వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక విలేకరుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టులకు శిక్షణ అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షాలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వర రావు, డీపీఆర్వో విష్ణు వర్ధన్, రచన కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వర్ రావు, మీడియా అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్వర్, దేవేందర్,బేత రమేష్, వినోద్, సురేష్, షాహిద్, వెంకట్,కిరణ్ తదితరులతో పాటు పట్టణ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో
# విద్యుత్ టవరెక్కిన రైతు

- ఇందిరమ్మ ఇల్లు, భూమి విక్రయానికి సహకరించాలని డిమాండ్
- హామీతో ఇవ్వడంతో దిగిన రవీందర్



బెజ్జంకి, అక్టోబర్ 8 (జనంసాక్షి) : మండల కేంద్రంలో శుక్రవారం ఓ రైతు హైటెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. బెజ్జంకి గ్రామానికి చెందిన ధోనే రవీందర్ అప్పుల బాధతో మనస్తాపానికి గురై,తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అప్పులు తీర్చుకునేందుకు భూమి విక్రయానికి సహకరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ టవర్ ఎక్కాడు.సమాచారం అందుకున్న ఎస్ఐ తోట తిరుపతి,గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ ఘటనా స్థలానికి చేరుకుని



రవీందర్‌తో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని, భూమి విక్రయానికి సహకరించి సమస్యల పరిష్కారానికి ప్రయత్ని స్తామని భరోసా ఇచ్చారు. ఎస్సై,సర్పంచ్ హామీతో రవీందర్ సురక్షితంగా కిందకు దిగడంతో అక్కడి పరిస్థితి సద్దుమణిగి అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్



సిరికొండ, అక్టోబర్ 09 (జనంసాక్షి) : సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామంలో ఇంటి పెరట్లో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని సిరికొండ పోలీసులు అరెస్ట్ చేసి రూ.1.80 లక్షల విలువైన 18 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సిరికొండ ఎస్ఐ బి. విక్రమ్ పోలీసు సిబ్బందితో కలిసి వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో నిందితుడి ఇంటిపై సోదాలు నిర్వహించి, గంజాయి సాగు చేస్తున్న వాయి పేట్ గ్రామానికి చెందిన చాహకాత రాము (62) పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ఇంటి పెరట్లో సాగు చేస్తున్న 18 గంజాయి మొక్కలను సంబంధిత అధికారుల సమక్షంలో పరిశీలించి, స్వాధీనం చేసుకు న్నారు. నిందితుడు తన సొంత వినియోగంతో పాటు అధిక ధరకు విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఇచ్చోడ సీఐ సీహెచ్. రమేష్ మాట్లాడుతూ.. గంజాయి సాగు చేయడం, విక్రయించడం, వినియోగించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సాగు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కడెం పెద్దూరులో భారీ చోరీ

- వరుస దొంగతనాల పట్ల భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- విచారణ చేపట్టిన పోలీసులు



కడెం, అక్టోబర్ 9 (జనంసాక్షి) : కడెం మండలంలోని పెద్దూరు గ్రామానికి చెందిన పూస గణేష్ అనే వ్యక్తి ఇంట్లో భారీ చోరీ జరిగింది. కుటుంబీకులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం. పూస గణేష్ తన కుటుంబీకులతోని గత నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ తమ అవసరం నిమిత్తం వెళ్లడంతో ఇది గమనించిన గుర్తుతెలియని దొంగలు గత అర్ధరాత్రి బుధవారం రోజున ఎవరు లేని సమయంలో తమ ఇంటి వెనుక భాగంలో నుండి తలుపుగడియను వాటర్ హీటర్ తో కాల్చితెరిచి ఇంట్లోకి చొరబడ్డారు. గురువారం రోజున ఇంటికి తిరిగి వచ్చిన గణేష్ ఇంట్లో పరిశరాలు గమనించడంతో బీరువా తెరిచి చూడగా అందులో ఉన్న నాలుగు లక్షల రూపాయల నగదు, 8 తులాల బంగారం, 50 తులాల వెండిని దొంగలు అపహరించినట్లు తెలిపారు. ఇది గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో కడెం ఎస్సై సాయి కిరణ్ తమ బృందంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని చోరీ వివరాల పట్ల విచారణ చేపట్టారు. ఘటన స్థలంలో క్లూస్ టీం ద్వారా ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ తో పోలీసులు దొంగల ఆచూకీ కోసం విస్తృతంగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మండలంలో గత కొద్ది రోజుల నుండి వరుస దొంగతనాలు జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అలాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరా ఫుటేజీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. భారీ చోరీలు పట్ల పలు గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో పోలీసులు ప్రతి గ్రామంలో పెట్రోలింగ్ చేయాలని ప్రతి గ్రామస్తులకు సిసి ఫుటేజ్ కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పాలని కోరుతున్నారు.

# మనూరులో తీవ్ర విషాదం..

- చెరువులో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతి
- దసరా పండుగ కోసం బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదం..
- కాపాడే ప్రయత్నంలో మరో ఇద్దరు మృత్యువాత



నారాయణఖేడ్, అక్టోబర్ 9 (జనం సాక్షి): సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండల కేంద్రం సమీపంలో చెరువులో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. దసరా పండుగ కోసం బట్టలు ఉతికేందుకు వెళ్లిన సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పండుగ వేళ ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో మనూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మనూరు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మనూరు గ్రామానికి చెందిన మాటూరి సంగమేశ్వర్‌రెడ్డి (45) శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో గ్రామ సమీపంలోని చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆయన చెరువులో పడిపోయారు. ఆయన్ను కాపాడేందుకు వెళ్లిన మాటూరి నరసింహారెడ్డి (45), కృష్ణవేణి (38) సైతం నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న స్థానికులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నరసింహారెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి మృతదేహాలను వెలికితీశారు. కృష్ణవేణిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ ఆమె కూడా మృతి చెందారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లయింది.



### కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

పండుగ వేళ సంతోషంగా గడపాల్సిన కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొనడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామస్థులు ఈ ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాన్షీరాంకు భారతరత్న ఇవ్వాలి

- తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత




హైదరాబాద్ (జనంసాక్షి) : మహనీయులు కాన్షీరాంకు భారతరత్న ఇవ్వాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాన్షీరాం స్ఫూర్తితో సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తామని చెప్పారు. అణగారిన వర్గాలకు నిజమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే ఆ మహనీయునికి మనమిచ్చే ఘనమైన నివాళి అని చెప్పారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా అణగారిన వర్గాలను అసెంబ్లీకి తీసుకెళ్లి తీరుతామన్నారు. తెలంగాణ రక్షణ సేన సామాజిక న్యాయ సంకల్పానికి కాన్షీరామే స్ఫూర్తి అని చెప్పారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలంతా ఈ సామాజిక న్యాయ సంకల్పానికి కట్టుబడి, బహుజన సాధికారత కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన ప్రధాన సిద్ధాంతమైన పాంచజన్యాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో రైతులను దోపిడీ చేస్తున్న దళారులను పార్టీ నాయకత్వం ప్రశ్నిస్తే ఇప్పుడు అన్ని పార్టీలు రైతులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి నాయకుడు నిత్యం ప్రజల మధ్యే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాన రాజకీయ పార్టీలతో మనం తలపడాల్సి ఉంటుందని.. అందుకు పార్టీ నాయకత్వం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఓటరుగా కవిత తన ఓటు నమోదు చేసుకున్నారు. అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికైనా యువకులు, నిరుద్యోగులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిత్రపురికాలనీ సొసైటీలో అవినీతి, అక్రమాలపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉన్న అనిల్ అనే వ్యక్తి.. సొసైటీలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. చిత్రపురి కాలనీ సాధన సమితి నాయకులతో కలిసి శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఒకే వ్యక్తి ఇంత అవినీతికి పాల్పడటానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని మంత్రుల సహకారం ఉన్నదని చెప్పారు. అనిల్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటి వరకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఫిల్మ్ ఫెడరేషన్‌లోని అన్ని విభాగాలను చెరబట్టిన అనిల్.. ఇప్పటికీ చిత్రపురి కాలనీలో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సినీ కార్మికులకు మేలు చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నటుడు ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీకి 1994 లో 67 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు.

# చదువుతోపాటు క్రమశిక్షణ, నైపుణ్యాలు అలవర్చుకోవాలి

- తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ




మహబూబాబాద్, అక్టోబర్ 9, (జనం సాక్షి): విద్యార్థులు పోటీ ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలంటే చదువుతో పాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ నలంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై. కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన పట్టణంలోని ఆర్తి గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో నిర్దేశించుకునే లక్ష్యాలే భవిష్యత్తుకు పునాది అని,విద్యార్థులు తమ ఆసక్తులను గుర్తించి, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో విద్యనభ్యసించి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. పట్టుదల, క్రమశిక్షణతో శ్రమిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్యం లేని చదువు మన జీవితానికి ఉపయోగపడదని, ప్రతి విద్యార్థిని విద్యార్థి కష్టపడి చదవాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాస్, లక్ష్మణ్, డోలి లింగబాబు, పిల్లి సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ శంకర్, జూనియర్ ప్రిన్సిపల్ శ్రీపాల్ రెడ్డి, అధ్యాపకులు ప్రసాద్, రమేష్, రవిశంకర్, రాజు, ప్రసాద్, శేఖర్, కే ప్రసాద్, ఉప్పలయ్య, రవి, కుమార్, కిషన్, ముత్తయ్య, నరేష్, రేణుక, పూజిత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక కష్టాలను జయించి ఎవరెస్ట్ చెంతకు..

- ఆదివాసీ బిడ్డ కన్నీబాయి సాహస గాథ
- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ పై జాతీయ జెండా.
- కన్నీబాయి సాహస యాత్ర పై జనంసాక్షి ప్రత్యేక కథనం



కెరమెరి, అక్టోబర్ 9(జనంసాక్షి) : ఆ యువతి ఒక ఆదివాసీ బిడ్డ. ఆర్థిక ఇబ్బందులు, ఆవేదనలు ఆమెకేం కొత్త కాదు. విపత్కర పరిస్థితులు ఎదురైనా, కుటుంబ సమస్యలు బాధించినా వెనకడుగు వేయలేదు. కళ్లముందే తండ్రి మరణించినా, ఆయన చివరి కోరికను నెరవేర్చడమే లక్ష్యంగా అతికష్టమైన పర్వతాలను అధిరోహిస్తూ దూసుకుపోతుంది. ఆమే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం బీమన్ గొంది గ్రామానికి చెందిన మడావి కన్నీబాయి.

### తండ్రి కోరికను నిజం చేసేలా..

ఆదివాసీలలోనే అత్యంత వెనుకబడిన కొలాం తెగకు చెందిన యువతి కన్నీబాయి. సౌకర్యాలు తక్కువ, ఆర్థిక కష్టాలు ఎక్కువ. అయినా వెనకడుగు వేయలేదు. "నీ గెలుపు అందరికీ ఆదర్శంగా నిలవాలి" అనే తండ్రి చివరి కోరికను నిజం చేసే దిశగా అడుగులు వేస్తోంది. స్కూల్లో చదువుకునే రోజుల్లోనే సాహస క్రీడల ప్రకటన చూసి ఆకర్షితురాలైంది. స్థానికంగా ఉండే జలపాతాలపై ట్రెక్కింగ్ చేస్తూ పట్టు సాధించింది.



### విజయాల పరంపర..

2019 జూన్ 2న 6,512 అడుగుల భగీరథ-2 పర్వతాన్ని అధిరోహించి స్వర్ణం గెలుచుకుంది. 2020 జనవరిలో ఏపీ విశాఖ అరకు లోయలో నిర్వహించిన ప్రపంచ వాటర్ రాపెల్లింగ్ పోటీల్లో కళ్లకు గంతలు కట్టుకొని పాల్గొని ఏకంగా 4 బంగారు పతకాలు సొంతం చేసుకుంది. కన్నీబాయి జీవితమంతా కష్టాల సుడిగుండమే. 2022 జనవరి 1న అరకు పోటీలకు వెళ్లాల్సిన రోజే తండ్రి జైతు అనారోగ్యంతో కన్నుమూశాడు. తండ్రి అంత్యక్రియలు ముగిసిన మరుసటి రోజే పుట్టెడు దుఃఖాన్ని గుండెల్లో దాచుకొని పోటీలకు బయలుదేరి, కన్నీళ్లను దిగమింగుకుని 4 స్వర్ణ పతకాలు సాధించింది. అదే సంవత్సరం 2022 జూన్ 2న ఉత్తరాఖండ్ లోని 14,700 అడుగుల పంగర్చుల పర్వతంపై జాతీయ జెండా ఎగరేసి తెలంగాణ ఖ్యాతిని చాటింది. ప్రస్తుతం తెలంగాణ అడ్వెంచర్ క్లబ్ అంబాసిడర్ స్థాయికి ఎదిగింది.

తాజాగా రాష్ట్ర అడ్వెంచర్ క్లబ్ తరపున మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు ఎంపికైంది. గత ఆగస్టులో రాష్ట్రం నుంచి ఈ యాత్రకు ఎంపికైన కన్నీబాయి, 17 దేశాలకు చెందిన బృంద సభ్యులతో కలిసి నేపాల్ లోని లుక్లా నుంచి సెప్టెంబర్ 28న ప్రయాణం ప్రారంభించి నాలుగు రోజుల్లో 5,364 మీటర్ల (17,696 ఫీట్ల) ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను చేరుకుని జాతీయ జెండాను ఎగురవేసింది. ఒక గిరిజన బిడ్డ పట్టుదలతో సాధించిన ఈ విజయం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకం. ప్రభుత్వం ఆమెను ఆదుకొని ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు.

## యువత ఆన్లైన్ మోసాల బారిన పడొద్దు

- కుటుంబ సభ్యులందరికీ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించండి
- వరంగల్ సీపీ ఎన్.శ్వేత



హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి) : డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని తమ విలువైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. శుక్రవారం హనుమకొండ భీమారంలోని ఎస్వీఎస్ కళాశాల ఆడిటోరియంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించబోయే వ్యక్తులు మీరేనని, ప్రస్తుతం మీరు ఉన్న వయస్సు జీవితానికి అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారుప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ అశోక్, సైబర్ క్రైమ్ ఎస్ఐ శివకుమార్, ఎస్వీఎస్ కళాశాల అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

- కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 09 (జనంసాక్షి): జిల్లాలో కొత్త పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమూల్ తరహాలో పాల ఉత్పత్తిని పెంచాలని, స్థానిక వనరులతో కొత్త వ్యాపారాలను ప్రోత్సహించాలని సూచించారు. బాసర గోదావరి పుష్కరాల సందర్భంగా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణహిత ఉత్పత్తులు, పరిశుభ్రమైన ఆహార తయారీ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఎల్‌డీఎం రామ్ గోపాల్, పారిశ్రామికవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

నేను అనగా బోయిని శ్రీను తండ్రి ఆశన్న ఇంటి.నెం.1-70/1, గ్రామం ఏర్పుమళ్ళ, మం॥ బొంరాస్ పేట్, జిల్లా వికారాబాద్. నా ఆటో నంబర్ TS34TB4934 కు సంబంధించి ఒరిజినల్ RC, NOC తేదీ:23/09/2026 రోజు తుంకిమెట్ల సమీపంలో పోయినవి. అట్టి ఒరిజినల్ పేపర్లు దొరికిన వారు ఫోన్:9666728278 నంబరుకు కాల్ చేసి తెలపగలరు.

## కేంద్రానికి ఎందుకింత టెన్షన్.. అటెన్షన్

దేశ రాజధాని ఢిల్లీ ఇప్పుడు ఒక కోటను తలపిస్తోంది. ఇరవై వేలకు పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలు, సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు, సీసీటీవీ నిఘా, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలు, రైల్వే, బస్ స్టేషన్ల వద్ద భద్రత, ఏకంగా 57 మెట్రో స్టేషన్ల మూసివేత కోసం విజ్ఞప్తి. ఇదంతా ఒక రాజకీయ పార్టీ, ప్రతిపక్ష కూటమి పిలుపునిచ్చిన నిరసన కోసమే. ఇంత పెద్ద ఏర్పాట్లు చూస్తే ఎవరికైనా ఒకే ప్రశ్న వస్తుంది: కేంద్ర హోంమంత్రికి ఎందుకింత టెన్షన్? ఒక నిరసనపై ఎందుకింత అటెన్షన్?

అమిత్ షా అన్ని అపాయింట్‌మెంట్లు, అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. రెండు రోజులుగా ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహిస్తూ, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద జడ్ ప్లస్ భద్రతకు తోడు అదనపు సిబ్బందిని మోహరించారు. జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అనుమతి నిరాకరించారు. నాగ్‌పూర్, భోపాల్ రైల్వే స్టేషన్లలో తమ కార్యకర్తలను అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే, పోలీసులు సోషల్ మీడియా పోస్టులపైనా ప్రత్యేక నిఘా పెట్టారు. శాంతియుతంగా సాగే ఆందోళనను ఎదుర్కొనేందుకు ఇంత యంత్రాంగాన్ని కదిలించాల్సిన అవసరం ఏమొచ్చింది? ప్రభుత్వానికి తన వైఖరిపై నమ్మకం ఉంటే, ప్రజల గొంతును ఇంతగా భయపడాల్సిన పనేముంది?

నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు. ఆర్టికల్ 19 ప్రకారం శాంతియుతంగా, ఆయుధాలు లేకుండా సమావేశమయ్యే స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ ఉంది. అది ప్రభుత్వం దయతో ఇచ్చేది కాదు, పౌరులకు పుట్టుకతో వచ్చినది. నిరసనల పేరుతో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్య తీసుకోవడం వేరు. కానీ నిరసన జరగకముందే నగరాన్ని దిగ్బంధించడం, నిరసనకారులను నిర్బంధించడం, రవాణా సౌకర్యాలను నిలిపివేయడం వేరు. ఇది నివారణ కాదు, నియంత్రణ. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి, పోలీసులకు స్పష్టమైన సంకేతాలిచ్చింది. నిరసన హక్కును అణిచివేయడం తగదని, అనుమతుల పేరుతో ఆ హక్కును నిర్వీర్యం చేయకూడదని హెచ్చరించింది. అయినా అదే పద్ధతి కొనసాగడం ఆందోళన కలిగించే విషయం.

గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ కనీ వినీ ఎరుగని రీతిలో ఇంత భారీ బందోబస్తు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైతు ఉద్యమం, పౌరసత్వ చట్ట వ్యతిరేక ఆందోళనల సమయంలోనూ కొన్ని ఆంక్షలు విధించినా, ఇలా మెట్రో సేవలను, రైళ్లను నిలిపివేసే ప్రయత్నం చేయలేదు. ఈ ఆందోళన ప్రభుత్వాన్ని ఇంతగా కలవరపెడుతున్నదంటే, లేవనెత్తిన అంశం సామాన్యమైనది కాదనే అర్థం. ఎన్నికల సంఘం విశ్వసనీయత, ఓటరు జాబితాలపై అనుమానాలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివి. వాటిపై ప్రశ్నించే వారిని అడ్డుకుంటే, ఆ అనుమానాలు మరింత బలపడతాయే తప్ప తగ్గవు.

ప్రజాస్వామ్యంలో బలం అంటే నిరసనను అణిచివేసే శక్తి కాదు, దాన్ని ఓర్పుతో ఎదుర్కొనే ధైర్యం. నిరసనకారులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెబితే సరిపోయేదానికి, బారికేడ్లు, బలగాలతో సమాధానం చెప్పడం ప్రభుత్వ అభద్రతను చాటుతోంది. కోటల్లాంటి ఏర్పాట్లతో నిరసన గొంతును ఆపవచ్చేమో కానీ, ప్రశ్నలను ఆపలేరు. పాలకులు గుర్తించాల్సింది ఇదే: భయపెట్టి నిశ్శబ్దం సాధించడం కంటే, మాట్లాడనిచ్చి నమ్మకం సంపాదించడమే ఏ ప్రభుత్వానికైనా శ్రేయస్కరం.

# న్యాయమే శాంతికి పునాది..
# నావి పిళ్లైకు నోబెల్-2026 శాంతి పురస్కారం

**యుద్ధ నేరాలపై జవాబుదారీతనం.. మానవ హక్కులకు రక్షణ.. అంతర్జాతీయ న్యాయవ్యవస్థ బలోపేతానికి విశిష్ట గుర్తింపు**



ప్రపంచంలో శాంతి అంటే యుద్ధాలు లేకపోవడమేనా? తుపాకులు మౌనంగా ఉన్నంత మాత్రాన ప్రజలకు న్యాయం జరిగినట్టేనా? బలవంతుడి దురాక్రమణను ప్రశ్నించలేని పరిస్థితి, అణగారిన వర్గాలకు న్యాయం అందని వ్యవస్థ, మహిళలపై హింసకు శిక్ష పడని సమాజం కొనసాగుతున్నప్పుడు నిజమైన శాంతి ఎక్కడ ఉంటుంది? న్యాయం, సమానత్వం, మానవ గౌరవం, బాధితులకు న్యాయపరమైన పరిష్కారం లభించినప్పుడే శాంతికి సార్థకత చేకూరుతుంది. ఈ సూత్రాల కోసం దశాబ్దాలుగా కృషి చేసిన దక్షిణాఫ్రికా న్యాయవాది, న్యాయమూర్తి నావి పిళ్లైకు 2026 నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడం ప్రపంచానికి ఇదే సందేశాన్ని అందిస్తోంది. అంతర్జాతీయ న్యాయవ్యవస్థను బలోపేతం చేయడం, యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకమైన నేరాలు, మారణహోమాలకు పాల్పడినవారిని జవాబుదారీగా నిలబెట్టడం, మానవ హక్కులను పరిరక్షించడం వంటి కృషికి ఈ గుర్తింపు లభించింది. శక్తిమంతమైన దేశాలకూ, బలహీనమైన దేశాలకూ ఒకే న్యాయసూత్రం వర్తించాలనే ఆశయం ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

### వర్ణవివక్ష నుంచి అంతర్జాతీయ న్యాయస్థానాల వరకు

1941లో దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో భారతీయ తమిళ మూలాలున్న కుటుంబంలో జన్మించిన నావి పిళ్లై, వర్ణవివక్ష పాలనలో అణగారిన ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాన్ని ప్రత్యక్షంగా చూశారు. 1967లో సొంత న్యాయవాద సంస్థను ప్రారంభించి, వర్ణవివక్ష వ్యతిరేక కార్యకర్తలు, హక్కుల కోసం పోరాడినవారికి న్యాయపరంగా అండగా నిలిచారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత న్యాయవిద్య అభ్యసించి 1988లో న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. 1995లో దక్షిణాఫ్రికా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తొలి శ్వేతజాతీయేతర మహిళగా చరిత్ర సృష్టించారు. అణచివేతను అనుభవించిన సామాజిక నేపథ్యం నుంచి వచ్చిన ఆమె, తరువాత అంతర్జాతీయ న్యాయరంగంలో కీలక బాధ్యతలు చేపట్టడం ప్రజాస్వామ్య ప్రస్థానంలో విశిష్ట ఘట్టం. న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం పెరగడం ఎంత ముఖ్యమో, ఆ వ్యవస్థ ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించడం అంతకంటే ముఖ్యమని ఆమె జీవితం చాటిచెబుతోంది.

### రువాండా మారణహోమం.. న్యాయచరిత్రలో మైలురాయి

1994లో రువాండాలో జరిగిన మారణహోమంలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ నేరాల విచారణ కోసం ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ట్రిబ్యునల్‌లో నావి పిళ్లై న్యాయమూర్తిగా, అనంతరం అధ్యక్షురాలిగా సేవలందించారు. అక్కడి చారిత్రాత్మక అక్తయేసు కేసులో అత్యాచారం, లైంగిక హింస నిర్దిష్ట పరిస్థితుల్లో మారణహోమం, మానవత్వానికి వ్యతిరేకమైన నేరాలుగా పరిగణించవచ్చనే న్యాయసూత్రాలకు బలమైన గుర్తింపు లభించింది. ద్వేషప్రచారం, మారణహోమానికి ప్రేరేపించే ప్రసంగాలపై కూడా అంతర్జాతీయ న్యాయవ్యవస్థ బాధ్యతను నిర్ధారించే మార్గాలు బలోపేతమయ్యాయి. ఈ పరిణామం మహిళలపై లైంగిక హింసను యుద్ధాల్లో జరిగే ఉపపరిణామంగా కాకుండా, తీవ్రమైన అంతర్జాతీయ నేరంగా గుర్తించే దిశగా కీలక ముందడుగు. బాధితుల వేదనకు న్యాయవ్యవస్థలో స్థానం కల్పించడం, నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకోకుండా చూడడం ఆమె సేవల్లో ప్రధానమైనవి. అనంతరం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసి, అంతర్జాతీయ నేరాలకు వ్యక్తిగత బాధ్యతను నిర్ధారించే న్యాయవ్యవస్థలోనూ భాగస్వామ్యమయ్యారు.

### మానవ హక్కుల పరిరక్షణలో అంతర్జాతీయ పాత్ర

2008 నుంచి 2014 వరకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా పనిచేసిన నావి పిళ్లై, ప్రపంచవ్యాప్తంగా హక్కుల ఉల్లంఘనలు, జాతి వివక్ష, రాజకీయ అణచివేత, మహిళలపై హింస వంటి అంశాలపై అంతర్జాతీయ చర్చకు ప్రాధాన్యం కల్పించారు. మానవ హక్కులు ఏ దేశానికో, ఏ వర్గానికో పరిమితమైనవి కావు. ప్రతి మనిషి జీవించే హక్కు, స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం పొందాలనే సూత్రం ప్రజాస్వామ్యానికి పునాది. అయితే మిత్రదేశాల ఉల్లంఘనలపై మౌనం పాటిస్తూ, ప్రత్యర్థి దేశాల చర్యలను మాత్రమే ప్రశ్నిస్తే అంతర్జాతీయ న్యాయవ్యవస్థ విశ్వసనీయత దెబ్బతింటుంది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. న్యాయం రాజకీయ అనుకూలతలకు బందీ కాకూడదు. ఈ సూత్రాన్ని ప్రపంచం ఆచరణలో పెట్టాల్సిన అవసరాన్ని నావి పిళ్లై ప్రస్థానం గుర్తుచేస్తోంది.

### గాజా సంక్షోభం.. ఆరోపణలు, న్యాయప్రక్రియల మధ్య తేడా

2021 నుంచి 2025 వరకు ఆక్రమిత పాలస్తీనా భూభాగానికి సంబంధించిన ఐక్యరాజ్యసమితి స్వతంత్ర విచారణ కమిషన్‌కు ఆమె అధ్యక్షత వహించారు. 2025లో ఆ కమిషన్ గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని తన నివేదికలో నిర్ధారించింది. ఇజ్రాయెల్ ఈ ఆరోపణలను తీవ్రంగా తిరస్కరించింది. ఇక్కడ ఒక కీలకమైన న్యాయపరమైన విషయాన్ని గుర్తించాలి: విచారణ కమిషన్ నివేదికలోని నిర్ధారణ అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చే తుది తీర్పుతో సమానం కాదు. అయినప్పటికీ ఆ నివేదికలోని సాక్ష్యాలు, ఆరోపణలు, బాధితుల అనుభవాలను విస్మరించలేం.

గాజాలో పౌరుల ప్రాణనష్టం, ఆహారం, నీరు, వైద్యం వంటి అత్యవసర అవసరాల కొరత అంతర్జాతీయ మానవతా చట్టాల అమలుపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. పాలస్తీనా ప్రజల హక్కులను పరిరక్షించడం, ఇజ్రాయెల్ పౌరుల భద్రతను గుర్తించడం పరస్పర విరుద్ధాలు కావు. ఏ పక్షం చేసినా పౌరులపై దాడులు, బందీలుగా ఉంచడం, యుద్ధ నేరాల ఆరోపణలు నిష్పాక్షిక విచారణకు లోబడాలి. బాధితుల జాతీయతను బట్టి న్యాయం మారకూడదు. మయన్మార్‌లో రోహింగ్యాలపై మారణహోమం ఆరోపణలకు సంబంధించిన అంతర్జాతీయ న్యాయస్థానం ప్రక్రియలోనూ నావి పిళ్లై తాత్కాలిక న్యాయమూర్తిగా వ్యవహరించారు. ఈ బాధ్యతలు అంతర్జాతీయ న్యాయం దేశాల సరిహద్దులకే పరిమితం కాదని, తీవ్రమైన నేరాలపై జవాబుదారీతనం అవసరమని స్పష్టం చేస్తున్నాయి.

### అంతర్జాతీయ న్యాయవ్యవస్థకు పరీక్ష

శక్తిమంతమైన దేశాలు తమకు అనుకూలమైనప్పుడు అంతర్జాతీయ సంస్థలను సమర్థిస్తూ, ప్రతికూల నిర్ణయాలు వచ్చినప్పుడు వాటి అధికారాలను ప్రశ్నిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. అంతర్జాతీయ న్యాయస్థానాలకు స్వయంగా అన్ని తీర్పులను అమలు చేయగల శక్తి లేకపోవడం, దేశాల సహకారంపై ఆధారపడాల్సి రావడం కూడా ప్రధాన సవాళ్లు. న్యాయం ఎంపిక చేసుకుని అమలయ్యే వ్యవస్థగా మారితే ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. అందుకే అంతర్జాతీయ సంస్థల స్వతంత్రత, నిష్పాక్షిక విచారణ, తీర్పుల అమలు, బాధితులకు పరిహారం కీలకం. ఈ సందేశం భారతదేశానికీ వర్తిస్తుంది. రాజ్యాంగం ముందు అందరూ సమానులనే సూత్రం మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కనిపించాలి. మహిళలు, ఆదివాసీలు, మైనారిటీలు, అణగారిన వర్గాలు న్యాయం పొందేందుకు అడ్డంకులు ఎదుర్కొనకూడదు. న్యాయవ్యవస్థ స్వతంత్రత, చట్టబద్ధ పాలన, మానవ హక్కుల పరిరక్షణ ఏ ప్రజాస్వామ్యానికైనా బలమైన పునాదులు.

### శాంతి అంటే మౌనం కాదు.. న్యాయం జరిగే పరిస్థితి

నోబెల్ శాంతి పురస్కారం ప్రకటించడమే ప్రపంచ సమస్యలకు పరిష్కారం కాదు. యుద్ధాలు ఆగిన తరువాత బాధితులకు న్యాయం జరగాలి. నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకోకూడదు. అంతర్జాతీయ చట్టాలు బలహీనులకే పరిమితం కాకుండా బలవంతులకూ వర్తించాలి. నావి పిళ్లైకు లభించిన ఈ గౌరవం వెనుక ఉన్న అసలు సందేశం అదే. అణచివేతను ప్రశ్నించడం, బాధితుల పక్షాన నిలబడటం, చట్టాన్ని అధికారానికి అతీతంగా నిలబెట్టడం ఆమె ప్రస్థానంలోని ప్రధాన విలువలు. తుపాకులు మౌనంగా ఉన్నంత మాత్రాన శాంతి వచ్చినట్టుకాదు. బాధితుడికి న్యాయం జరిగినప్పుడు, బలహీనుడికి రక్షణ లభించినప్పుడు, అధికారంలో ఉన్నవారూ చట్టానికి లోబడినప్పుడు, ప్రతి మనిషి గౌరవంగా జీవించగలిగినప్పుడే నిజమైన శాంతి సాకారమవుతుంది. న్యాయం లేని శాంతి తాత్కాలిక విరామం మాత్రమే.. న్యాయంతో కూడిన శాంతే మానవాళి భవిష్యత్తుకు పునాది.



కాలగిరి శ్రీనివాసరెడ్డి
సీనియర్ జర్నలిస్ట్
సెల్: 9010128884

# సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధం

**అవినీతి నిర్మూలనకు సమాచార హక్కు చట్టం ప్రజలకు ఆయుధం**

**ప్రభుత్వ పాలనలో పారదర్శకత – అధికార యంత్రాంగంలో జవాబుదారితనం**

**సమాచార హక్కు చట్టం 2005 – సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం**

**సమాచారం అనేది అధికారం కాదు, ప్రజల హక్కు..**

**చీకటిని చీల్చే వెలుగు – ఆర్టీఐ**

**నీకు తెలియని విషయాన్ని అడగడం నేరం కాదు, చెప్పకపోవడమే నేరం..**

**మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ నినాదం – హమారా పైసా, హమారా హిసాబ్"– మా డబ్బు, మా లెక్క.**

**ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా అమలు చేస్తున్నాయి..?**

చట్టానికి 20 ఏళ్లు పూర్తయ్యాయి (అక్టోబర్ 2025). కానీ అమలు మాత్రం చాలా బలహీనంగా ఉంది అని అన్ని నివేదికలు చెబుతున్నాయి. 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం భారత ప్రజాస్వామ్యంలో ఒక చారిత్రాత్మక మలుపు. దీని ముందు ప్రభుత్వ ఫైలులోని నోటింగ్ చూడాలంటే ఎంపీ, ఎమ్మెల్యేకే సాధ్యం అయ్యేది. ఈ చట్టం వచ్చాక పల్లెటూరి రైతు కూడా కలెక్టర్ ఆఫీసును ప్రశ్నించగలడు.

సమాచార హక్కు చట్టం – 'సత్వర పరిష్కారం సహ చట్టం కేసులను అనతి కాలంలోనే పరిష్కరించి పారదర్శకంగా, నిష్పాక్షికంగా సమాచారం అందుబాటులో ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి అధికారుల పనితీరు, సమర్థవంతంగా ఎంతో గొప్పగా చట్టం అమలు జరగాలి. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రచారం కూడా శరవేగంగా క్షేత్రస్థాయిలో వెళ్ళాలి ద్వారా ప్రభుత్వం సంపూర్ణ పారదర్శకత జవాబుదారితనం అవినీతి నిర్మూలన లక్ష్యంగా ముందుకు నడుస్తుంది. సర్కార్ పారదర్శకత పాలనకు పెద్ద పీట వేస్తూ అవినీతిరహిత వ్యవస్థ కోసం సహ చట్టం అడుగులు వేస్తుంది దీని ద్వారా సమాజంలో జనరంజక పాలన తో ముందుకు సాగుతుందని భావించవచ్చు. సమాచార కమిషన్ చాలా ప్రతిష్ఠాత్మకంగా పనిచేస్తుంది దేశ వ్యాప్తంగా ఎక్కువ గా కేసులు విచారించి వెంటనే కేసులు పరిష్కారము చేయడం. క్రమంలో సమాచార కమిషన్ చేస్తున్న కృషి అనేక రాష్ట్రాలు ఆదర్శంగా ఉండాలి. సమాచారం నిరాకరించి విషయాన్ని ఆయన రాతపూర్వకంగా తెలియజేయాలి సమాచారం కోసం దరఖాస్తుదారు దరఖాస్తు చేసినప్పుడు దానితోపాటు నిర్ణీత రుసుము చెల్లించాలి నగదు గాని డీడీ గాని బ్యాంకు చెక్కులు, ఇండియన్ పోస్టల్ ఆర్డరు గాని, కోర్టు కి స్టాంపుల ద్వారా కానీ అందచేయవచ్చు ప్రజల చేతిలో జ్యోతి వలే సమాజానికి వెలుగు ఇచ్చేలా చూడాలి. ఈ చట్టాన్ని పకడ్బందీగా భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకు రావడం జరిగింది ఇది ఒక విప్లవాత్మకమైన చట్టం గా భారతదేశ రాజ్యాంగంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది. భవిష్యత్ తరాలకు అవినీతి రహిత ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడానికి ఆకాంక్షించే పేదల పాలిట సామాన్య ప్రజలకు ఈ చట్టం ఒక వరంగా మారుతుందని భావించి దొడ్డిదారిలో అక్రమాలకు సంపాదించే వారికి అడ్డుకట్ట వేసే సహ చట్టం అండగా నిలుస్తుంది. అందుకే భారతదేశంలో నూతన శకం గా అన్నివర్గాల భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం సహ చట్టానికి రూపకల్పన చేసింది.

భారతదేశంలో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుంచి అనేక ఏళ్ల కాలంలో పాలన పరమైన వ్యవస్థలు పారదర్శకత పెరిగింది ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకుంటు ప్రభుత్వంలోని చాలా విభాగాలు శాఖలు నుంచి ప్రజలు సమాచారం సహ చట్టం ద్వారా పొందగలుగుతున్నారు చట్టం రాకముందు సమాచారం లభించాలంటే కష్టంగా ఉండేది. అలాంటిది ఇది ప్రభుత్వ విభాగాల్లో కూడా నేడు పౌరులు సమాచార హక్కు చట్టం కింద ఒక దరఖాస్తు కోరిన సమాచారం లభిస్తుంది ఎందుకు చట్టంలో ప్రజలు అనేక విషయాలను వెలుగు చూడని చీకటి కోణాలను బహిర్గతం చేసే శక్తి స్వేచ్ఛగా స్వతంత్రంగా వ్యవహరించే వేసులుబాటు కలిగింది. ప్రజలు తెలుసుకునే హక్కు పాలనలో పారదర్శకత విషయంలో సమాచార హక్కు చట్టం ఒక విప్లవాత్మకమైన చట్టం రాజ్యాంగంలో మనకున్న మంచి చట్టాల్లో ఇది ఒకటి ఆర్టీఐ పటిష్టంగా అమలు జరగాలి.

స.హ చట్టం ద్వారా సమాచారం ఎలా అడగాలి ఎలా తెలుసుకోవాలి అనే ప్రశ్న చాలా మందికి వెంటాడుతూ ఉంటుంది. మరికొంతమంది అవగాహన లేక పోవడం మూలంగా స.హ.చట్టం జోలికి పోకుండా తమకు కావలసిన సమాచారం తెలియక సమస్యలతో సతమతం అవుతున్న వాటి మూల ఎక్కడ ఉంది ఎలా తెలుసుకోవాలి ఇబ్బందులు పడుతూ ఉంటారు సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అడిగి తెలుసుకోవడం చాలా సులభం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటుంది అక్కడ ప్రజా సమాచార అధికారి ఫోన్ నెంబర్ ఉంటుంది తమకు కావలసిన సమాచారం కోసం ఆ ప్రభుత్వ కార్యాలయంలో నికి వెళ్లి 10 రూపాయలు చెల్లించి లేక తెల్ల రేషన్ కార్డు ఉంటే ఒక జిరాక్స్ పెట్టి సెక్షన్6(1) కింద దరఖాస్తు చేసుకుంటే చాలు ఈ దరఖాస్తు రుసుము వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు రుసుం చెల్లించవలసిన అవసరం లేదు. మండల స్థాయి ఐదు రూపాయలు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి లలో పది రూపాయలు రుసుం చెల్లించాలి మీరు దరఖాస్తు చేసుకున్న నాటినుంచి సెక్షన్ 7(1)ప్రకారం 30 రోజులు అందులోకోరిన సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 8 , 9




మినహాయింపు తప్ప మిగతా సమాచారాన్ని ఇవ్వాలి, సమాచారాన్ని నిరాకరిస్తే మొదటి అప్పిలేట్ అధికారికి సెక్షన్ 19 (1 )కింద చేసుకోవాలి ఇక్కడ కూడా సమాచారం నిరాకరిస్తే సెక్షన్ 19 (3), 18 (1) కింద సమాచార కమిషన్ కు ఫిర్యాది చేయవచ్చు సహ చట్టం గురించి మరింత సమాచారం కోసం తెలుసుకోవడానికి ఆన్లైన్ లో గూగుల్‌లో tsic. gov. in సెర్చ్ చేయవచ్చు.

తమ కలం గళంతో ప్రజలను మేలుకొలుపుతు సమాజ శ్రేయస్సు దెయ్యంగా అన్ని వర్గాల ప్రజల జీవితాన్ని వెలుగు నింపి చైతన్యం కల్పిస్తుంది. ప్రతి ఒక్కరు సమాచారం తెలుసుకునే అవకాశం ఉండాలి ప్రభుత్వం యంత్రాంగాల లో ఏమి జరుగుతుంది ప్రజలంతా అవగాహనతో సంతోషంగా ఉండాలి దేశం,రాష్ట్రం సుభిక్షంగా మారాలే అనే సదుద్దేశంతో ప్రయోజనాలను, ప్రజా హక్కులను బంగం కలగకుండా అడ్డుకట్ట వేస్తుంది. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో వివరాలతో పాటు అర్హత కలిగిన వారికి ఫలాలు అందడానికి పారదర్శకంగా పనులు జరుగుతాయి. అక్రమాలకు తప్పులు జరగకుండా చరమ గీతం పాడినట్టు ఉంటుంది. ప్రజలకు సహ చట్టం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి భాగస్వామ్యం కావాలి సామాన్య ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిది ఈ చట్టం ఆరంభం నుంచి అనేక సమాచారాలను వెలుగులోకి తీసుకు వచ్చినది.

చట్టం నూతన శకం నాంది పలికినది దశాబ్దాల నాటి నుంచి సమాజంలో చట్టాలను బూజు దులుపుతూ అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన సమాచార హక్కు చట్టం చీకటి రహస్యాలు పనులను వెలుగులోకి తీసుకురావడానికి అన్ని కోణాల్లో ఆలోచించి అన్ని వర్గాల ప్రజలను భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సమాచార హక్కు చట్టానికి రూపకల్పన చేశారు. ప్రజలకు అన్ని సమాచారాల మీద అవగాహన ఉండాలని లక్ష్యంమే సహ చట్టం ముఖ్య ఉద్దేశం.

సమస్యల పరిష్కారం సహ చట్టం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాడనికి దరఖాస్తు చేసుకుంటారు తద్వారా కొన్ని చోట్ల రెవెన్యూశాఖ మొదటి దశలోనే సమస్యల పరిష్కారానికి సానుకూలంగా వ్యవహరిస్తారు. మరికొంతమంది జాప్యం చేస్తూతూ సమస్యల పరిష్కారానికి పక్కదారి పట్టిస్తారు. అలాంటి సమాచార కమిషన్ విచారణలో పరిష్కారము కి అడుగులు పడతాయి. ఇప్పుడు అలాంటి సమస్యలు లేకుండా తెలంగాణ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం తీసుకురావడం మంచి శుభ పరిణామంగా భావించవచ్చు. ఎందుకంటే నిజంగా ప్రజలకు దక్కవలసిన హక్కులను దక్కకుండా అవకతవకలకు పాల్పడుతూన్నా అధికారులన చిక్కుముడులన్నిటిని విప్పడానికి సహ చట్టం ఎంతగానో దోహదపడేంది. కొత్త రెవెన్యూ చట్టం తీసుకురావడం జరిగింది నాటి నుంచి సామాన్య ప్రజలకు రక్షించాలన్న ఉద్దేశంతో తెచ్చినది.

తెలంగాణ రాష్ట్ర సర్కార్ సరికొత్త పాలనా సంస్కరణలతో పరిపాలన వలన ప్రభుత్వం ప్రజలకు దగ్గర చేసింది దశాబ్దాలుగా బూజుపట్టిన చట్టాలను తిరగరాసి పారదర్శక పాలన కు పెద్ద పీట వేస్తూ అవినీతిరహిత వ్యవస్థ కోసం నడుము కట్టి జనరంజక పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుంది.

ప్రభుత్వం పాలనలో పారదర్శకత ఉండడానికి పంచాయతీ రాజ్ చట్టం, మున్సిపల్ చట్టం, కొత్త రెవెన్యూ చట్టం ప్రజా శ్రేయస్సు కోసం భవిష్యత్ తరాల కోసం పారదర్శకత జవాబుదారీతనం ఉండాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టింది చెప్పవచ్చు. పేదోళ్లకు నోరు లేని వారికి అండగా ఉండడానికి రెవెన్యూ కష్టాలు లేకుండా శాశ్వతంగా చరమ గీతం పలుకుతూ ఈ చారిత్రాత్మక కొత్త రెవెన్యూ చట్టంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకతతో రెవెన్యూ పోర్టల్ తీసుకువచ్చారు భూ తల్లికి పూర్తి రక్షణ ఉంటుంది. ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం ప్రజలకు యుద్ధ కవచంగా, చారిత్రాత్మకమైన ఈ తరుణంలో అద్భుతమైన ప్రగతి బాటలు వేసే దిశగా అడుగులు పడతాయి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచే చట్టం ఇది. శాసనసభ వేదికగా కొత్త రెవెన్యూ చట్టం ను ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి గారే రెవెన్యూ శాఖ లో జరుగుతున్న అవకతవకల గురించి రైతులు పడుతున్న అరిగోస గురించి ఎంతో చక్కగా వర్ణించారు ఇలాంటి ఇబ్బందులు భవిష్యత్తరాలకు రావద్దని. ఈ చట్టం పారదర్శకత జవాబుదారీతనం ఉండాలని అన్నదాతల భూములపై సర్వాధికారం వారికే ఉండాలని. కిరికిరి లేకుండా ఎంతో పకడ్బందీగా చట్టం అమలవుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు మొత్తం పాలనాధికార యంత్రాంగంకి ఆ మాట ఒక బలమైన సంకేతమైంది.

కొత్త చట్టం తీసుకు వచ్చినప్పుడు పొరపాటులు జరగకుండా ఇది సమాచార హక్కు చట్టం పాలనలో పారదర్శకత అధికారులలో జవాబుదారీతగా అనే విధానం, నినాదం సహ చట్టం యొక్క ఉద్దేశం చట్టంలో స్పష్టంగా కనిపిస్తుంది. దీనివలన సహ చట్టానికి వెసులు బాటు కలుగుతుంది భావించవచ్చు. ఎందుకంటే గతంలో సమాచార హక్కు చట్టంలో ఎక్కువగా దరఖాస్తులు వచ్చే శాఖలు రెవెన్యూ, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ శాఖలలో వచ్చేవి ఇప్పుడు అంత దరఖాస్తులు తగ్గడానికి వేసులుబాటు దొరుకుతుందని భావించవచ్చు. ఎందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చట్టం ను పకడ్బందీగా ఆన్లైన్ తీసుకొస్తున్నారు. దీనివల్ల తెలంగాణ భూ తల్లి స్వేచ్ఛ భూసంబంధమైన కిరికిరి లేకుండా పారదర్శకంగా పరిష్కారం కనిపిస్తుంది అనీ భావించవచ్చు. అలాగే సమాచార హక్కు చట్టంలో చిన్నచిన్న సంస్కరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఉదాహరణకు సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉన్న పౌర సమాచార అధికారి మొదటి అప్పిలేట్ అధికారి ఆర్టిఐ చట్టం పట్ల అవగాహన తో వెంట వెంటనే దరఖాస్తుదారులు అడుగుతున్న సమాచారాన్ని ఇవ్వాలి పెనాల్టీ 250 రోజు చొప్పున 25 వేల వరకు పెనాల్టీ వేసే విధానాన్ని రోజుకు 1000 రూపాయల చొప్పున లక్ష రూపాయల వరకు పెరాల్టి వేసే మార్పు సంస్కరణ తీసుకురావాలి డివిజన్ స్థాయిలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆర్టిఐ సమీక్ష సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహించాలి జిల్లా స్థాయిలో అదే తరహాలో నిర్వహించి క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలకు ఆర్టిఐ చట్టపట్ల అవగాహన కలిగించే విధంగా సంస్కరణలు తీసుకురావాలి సమాచార హక్కు చట్టం ప్రతి పాఠ్యపుస్తకంలో సిలబస్ పెట్టాలి, చట్టం పటిష్టంగా అమలు కావడానికి సంస్కరణలు తీసుకురావడం ఎంతో ఆవశ్యకత ఉంది దాని ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు కావడానికి చట్టం యొక్క లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుంది

పౌరులు 30 రోజుల్లో రావాల్సిన సమాచారం కోసం 2–5 సంవత్సరాలు వేచి చూడాల్సి వస్తోంది. సమాచారం అడిగినందుకు అనేకమంది మంది ఆర్టీఐ కార్యకర్తలు చంపబడ్డారు, మరి కొంతమంది పై మందిపై దాడులు జరిగాయి. చట్టం బలంగా ఉంది, కానీ అమలులో కొంత జాప్యం లోపాలు లోపించింది. చాలామంది సమాచారం కోసం ఆర్టీఐ వేయడం వల్లనే, అధికారులు ఫోర్జరీ చేయాలంటే భయపడతారు. ఆర్టీఐ చాలా పవర్ ఫుల్ ఆయుధం రాష్ట్రంలో, పెండింగ్ వాయిదాలో ఉన్న కేసులు కూడా సకాలంలో పరిష్కారం అవ్వాలని భావిస్తున్నాను.

ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా భారతదేశం రెపరెపలాడడానికి కృషిచేసిన గొప్పతనం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సొంత. విశ్వవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఏ దేశంలో లేని విధంగా ఏ దేశంలో వెతికిన దొరకని అతి పెద్ద రాజ్యాంగం ప్రపంచ దేశాలలో భారతదేశం రాజ్యాంగం. అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ విశాల రాజ్యాంగాన్ని 448 ఆర్టికల్స్ 25 భాగాలు 12 షెడ్యూల్తో 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశల శ్రమతో రచించి, పౌరులకు కుల మత తారతమ్య భేదాలు లేని, సమగౌరవంతో జీవించేలా సమానత్వపు హక్కుల్ని అందించారు.



డా.గుగులోతు శంకర్ నాయక్
9908817986

## అల్లావుద్దీన్ కోటిలో ఘనంగా గార్వి షరీఫ్ ఉత్సవాలు



**అమీర్‌పేట్, అక్టోబర్ 09 (జనం సాక్షి) :** సనత్ నగర్ డివిజన్ అల్లావుద్దీన్ కోటిలో గార్వి షరీఫ్ ఉత్సవాలు స్థానికులు షాహిద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వేడుకలకు ముఖ్య అతిథులుగా సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నేత రాపోలు తిమోతి (టోనీ బాయ్) పాల్గొన్నారు గార్వి షరీఫ్ లో మత పెద్దలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఆయన సొంత నిధులతో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది గా పైగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాపోల్ తిమోతి మాట్లాడుతూ హిందూ ముస్లింలు అన్నదమ్ములుగా కలిసిమెలిసి గార్వి షరీఫ్ ఉత్సవాలను జరుపుకోవడం మన ప్రాంతంలోని మతసామరస్యానికి చెందిన మని అన్నారు అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యతతో పండగలు జరుపుకోవడం హైదరాబాద్ నగర ప్రత్యేకతగా పేర్కొన్నారు మత పెద్ద మీర్జా బేగ్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అందరికీ ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు గార్వి షరీఫ్ ఉత్సవం సందర్భంగా దర్గా పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరం నెలకొంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు మతసామరస్యం సోదర భావం పరస్పర గౌరవానికి ప్రత్యేకగా నిలిచిన ఉత్సవాలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి ఈ వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నేత రాపోలు ఎలీషా , హాజీ, గేర్షం, ప్రవీణ్, సమీర్, బెన్ హిన్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం

- చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
- వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో మోకాళ్ల ఆపరేషన్లకు సీ-ఆర్మ్ మిషన్..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం,పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో 9 వ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు నిర్వహించారు.ఆసుపత్రిలో బేరా యంత్రాన్ని ప్రారంభించారు. డీఈఐసీ కేంద్రంలో దాదాపు 18 మంది పిల్లలు ఫిజియోథెరపీ ద్వారా శారీరక ఇబ్బందులు దూరమై ఇప్పుడు నడుస్తున్నారని పలువురు తల్లితండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు,బెల్లం,నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను తల్లుల మాదిరిగా అంగన్‌వాడీ టీచర్లు సంరక్షిస్తున్నారని,వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### మోకాళ్ల ఆపరేషన్లకు సీ-ఆర్మ్ మిషన్...

వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా మోకాళ్లకు సంబంధించిన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్ల నిర్వహణలో సీ-ఆర్మ్ మిషన్ అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, తాజాగా మిషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన పేదలకు ఉచితంగా మోకాళ్ల శస్త్రచికిత్సలు అందిస్తున్నామని, వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు విద్యుత్ బిల్లుల భారం లేకుండా ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు.



### తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

గర్భిణులు,బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు.

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్ళు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు,ఆర్డీఓ కే ఎస్ బీ. కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు జాబితా తయారీని పకడ్బందీగా చేపట్టాలి

- నవంబర్ 6లోగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేయాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** రానున్న మహబూబ్‌నగర్ - రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓటరు జాబితా తయారీ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) పి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా తయారీ ప్రక్రియపై సమీక్షించారు. ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తుదారుల అర్హతల నిర్ధారణ, ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన, తుది జాబితా ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్‌పై అధికారులకు పలు సూచనలు




చేశారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 6 కావడంతో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలు, సంబంధిత ధ్రువపత్రాలను ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించిన అనంతరం అదే రోజు నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించి, నిర్ణీత గడువులో వాటిని పరిష్కరించాలని సూచించారు. అనంతరం అనుబంధ జాబితాల తయారీ, ముద్రణ ప్రక్రియను డిసెంబర్ 25లోగా పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా తయారీలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యమివ్వాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**మద్దూరు, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఎం మద్దూరు ఏరియా కార్యదర్శి ఉడ్మలగిద్ద గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం మద్దూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మద్దూరు, కొత్తపల్లి మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 36 శాతం తక్కువ వర్షాలు కురవడంతో రైతులు సాగు చేసిన పంటల్లో దాదాపు 80 శాతం ఎండిపోయాయని తెలిపారు. ముఖ్యంగా కంది, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోరు మోటార్ల ద్వారా నీరు అందక వేరుశనగ సాగు చేయలేని పరిస్థితి నెలకొందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల బ్యాంకు రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి అన్నదాతలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి అశోక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ అలీ, వెంకటేశ్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో అధునాతన ఇఎన్‌టీ వాయిస్ - ఎయిర్వే చికిత్సలు

- యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డా. అశీష్ డోరా ఘన్పూర్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** యశోద హాస్పిటల్స్ , సోమాజిగూడలో సమగ్ర ఇఎన్టి వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తూ, లారింజాలజీ, పీడియాట్రిక్ ఇఎన్టి, ఎయిర్వే సర్జరీ, హెడ్ నెక్ సర్జరీ, రైనాలజీ, స్కల్ బేస్ సర్జరీ, ఓటాలజీ, అలర్జీ వంటి విభాగాల్లో అధునాతన వైద్య సేవలను అందించే ప్రత్యేక నిపుణుల బృందం అందుబాటులో ఉందని డా.అశీష్ డోరా ఘన్పూర్ తెలిపారు. కరీంనగర్ యశోద హాస్పిటల్ లో విలేకరుల సమావేశంలో డాక్టర్ అశీష్ డోరా ఘన్పూర్ మాట్లాడుతూ... పేషంట్లు వాయిస్, మింగడంలో సమస్యలు, పిల్లల్లో శ్వాసనాళాలకు సంబంధించిన సమస్యలు, లారింగోట్రాకియల్ స్టెనోసిస్, స్వరపేటికకు సంబంధించిన సమస్యలు, గురక, నిద్రలో శ్వాసకు సంబంధించిన సమస్యలు, ఇతర క్లిష్టమైన శ్వాసనాళ సమస్యలకు ఈ బృందం ప్రత్యేక పరీక్షలు, వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలను అందిస్తోందని తెలిపారు. హై-డెఫినిషన్ ఎండోస్కోపీ, న్యారో బ్యాండ్ ఇమేజింగ్, స్ట్రోటోస్కోపీ వంటి ఆధునిక నిర్ధారణ సదుపాయాలు, అలాగే అధునాతన శస్త్రచికిత్సా పద్ధతుల సహకారంతో, వివిధ ఇఎన్టి సబ్స్పెషాలిటీల నిపుణుల సమన్వయంతో ఒకే చోట సమగ్ర, శాస్త్రీయ ఆధారాలతో కూడిన రోగి కేంద్రిత వైద్య సేవలను అందించడమే ఈ యూనిట్ లక్ష్యం అని తెలిపారు. ఈ నిపుణుల బృందంలో



లారింజాలజీ, పీడియాట్రిక్ ఇఎన్టి, ఎయిర్వే సర్జరీ, అలర్జీ, ఓటాలజీలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన డా. అశీష్ డోరా ఘన్పూర్ హెడ్, నెక్ ఆంకో సర్జరీ, రైనాలజీ, స్కల్ బేస్ సర్జరీలో నైపుణ్యం కలిగిన డా. ఎన్. అపూర్వా రెడ్డి ఉన్నారు. సాధారణ ఇఎన్టి సమస్యల నుంచి సంక్లిష్టమైన ఇఎన్టి, వాయిస్, ఎయిర్వే సమస్యల వరకు అన్ని రకాల పరిస్థితులకు సమగ్ర ఇఎన్టి కేంద్రంగా సేవలందించడమే మా లక్ష్యమని, వివిధ ఇఎన్టి సబ్స్పెషాలిటీల నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, రోగులకు ప్రత్యేకమైన, సమగ్ర వైద్య సేవలను అందించాలనుకుంటున్నామని డా. అశీష్ డోరా ఘన్పూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్లు సుధీర్ రెడ్డి, శ్రావన్ కుమార్ పాల్గొన్నారు.

## గణేష్‌పూర్ మైనింగ్ దందాను అడ్డుకట్ట వేయాలని ఎస్పీకి వినతి

- పోలీస్ బాస్‌కు మొర పెట్టుకున్న సర్పంచ్ రేవంత్

**న్యాల్‌కల్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు, మండలంలోని గణేష్ పూర్ గ్రామ శివారులో.. దాదాపు 200 ఎకరాల నిమ్జ్ (జాతీయ పెట్టుబడులు ఉత్పాదక మండలి) భూములను కబ్జాచేసి అక్రమంగా మైనింగ్ దందాను కొనసాగిస్తున్నారని, అక్రమ మైనింగ్ దందాను కొనసాగిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని హుసెల్లి గ్రామ సర్పంచ్ రేవంత్ విన్నవించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారి (ఎస్పీ) పరితోష్ పంకజ్ జన్మదినం సందర్భంగా.. సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ పెట్టుబడులు ఉత్పాదకమండలి (నిమ్జ్) ప్రాజెక్టులో భాగంగా.. పరిశ్రమల ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల నుండి దాదాపు 200 ఎకరాలకు పైగా అసైన్డ్, పట్టా భూములను స్వాధీనం చేసుకొని భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని అందించి, అట్టి భూములను నిమ్జ్ అధికార యంత్రాంగం సర్వే చేపట్టి చుట్టూ కంచెను సైతం ఏర్పాటు చేసిందని, కంచెను ఏర్పాటు చేసిన భూముల్లోనే కర్ణాటక, మహారాష్ట్ర, పలువురు స్థానికులు భూములను కబ్జా చేసుకుని మైనింగ్ (ఎర్రరాయి తవ్వకాలు) దందాలు కొనసాగిస్తున్నారని, జిల్లా, నియోజకవర్గపు, మండలానికి చెందిన నిమ్జ్, రెవెన్యూ, పోలీస్, కొందరు అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు పరోక్షంగా మద్దతు ఇవ్వడం మూలంగానే ప్రభుత్వ భూములను కబ్జాచేసి ఎదేచ్ఛగా దందాను



కొనసాగిస్తున్నారని ఎస్పీకి విన్నవించారు. జూలై 7న జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి మైనింగ్ స్థలాలను పరిశీలించారని, అక్రమంగా మైనింగ్ పాల్పడితే.. వెంటనే సమాచారం ఇవ్వాలని డీఎస్పీ హెచ్చరించిన, తిరిగి డిఎస్పి హెచ్చరికలు, ఆదేశాలను బేఖాతరు చేస్తూ దందాను కొనసాగిస్తున్నారని వివరించారు. మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో నేపథ్యంలో.. కొందరు గుర్తు తెలియని దుండగులు.. రైతులు, సరిహద్దు గ్రామాలను టార్గెట్ చేస్తూ తరుచుగా చోరీలకు పాల్పడి, రైతులు, కౌలు రైతులకు, తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించారని సర్పంచ్ రేవంత్ పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మఖ్తల్, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ప్రతి ఒక్క పట్టభద్రుడిని (గ్రాడ్యుయేట్) వ్యక్తిగతంగా కలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఇంజనీర్లను కలిసి మాట్లాడాలని సూచించారు. ఏ ఒక్క పట్టభద్రుడిని కూడా నిర్లక్ష్యం చేయకుండా ఓటర్ల నమోదు, పార్టీ మద్దతుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ ఏకంగా 2,70,000 (రెండు లక్షల డెబ్బై వేల) ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన చారిత్రాత్మక విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు, ఉద్యోగులకు చేసిన మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మరింత సురక్షితమైన ప్రాంతంగా సీఎంసీని తీర్చిదిద్దుతాం

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్ని పిల్లలకు, జూనియర్ సిటిజన్స్ కు మంచి సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన పేర్కొన్నారు. ఈ మేరకు సిఎంసి మరియు యూనిసెఫ్ ఇండియా కలిసి సంయుక్తంగా శుక్రవారం మాదాపూర్ పరిధి నాక్ భవనంలోని సిఎంసి ప్రధాన కార్యాలయంలో ' జూనియర్ సిటిజన్స్ - ఏ చైల్డ్ ఫ్రెండ్లీ అండ్ సేఫ్ సైబరాబాద్' అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి యూనిసెఫ్ ఇండియా డిప్యూటీ రిప్రెజెంటేటివ్ జస్ఫర్ మోలార్ మరియు ఇతర యూనిసెఫ్ ఇండియా ప్రతినిధులతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మరియు యూనిసెఫ్ ఇండియా కలిసి సంయుక్తంగా చైల్డ్-ఫ్రెండ్లీ మరియు సేఫ్ సైబరాబాద్‌పై ప్రత్యేక దృష్టిని సారించడం జరిగిందన్నారు. సైబరాబాద్‌ను పిల్లలకు మరింత సురక్షితమైన, సమగ్ర మరియు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దడానికి సిఎంసి ప్రతిపాదిస్తున్న దృష్టికోణం, కార్యాచరణ విధానంపై సమావేశంలో వివరంగా చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు, కిశోరులను జూనియర్ సిటిజన్స్‌గా గుర్తిస్తూ, నగర ప్రణాళిక, అభివృద్ధిలో వారి అవసరాలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు వివరించారు. వీధులు, పార్కులు, పాఠశాలలు, ప్రజా ప్రదేశాలు, రవాణా, ప్రాథమిక




సేవలు, భద్రత వంటి అంశాల్లో పిల్లలకు అనుకూలమైన విధానాలను ప్రవేశపెట్టడం ఇందులో భాగంగా ఉంటుందన్నారు. ప్రతిపాదిత జూనియర్ సిటిజన్స్ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ మూడు జోన్ల పరిధిలో పిల్లలతో క్రమబద్ధమైన సంప్రదింపులు, వారి అభిప్రాయాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కమిషనర్ వివరించారు. పాఠశాలలకు సురక్షిత మార్గాలు, పాదచారుల మౌలిక వసతులు, పార్కులు, ప్రజా ప్రదేశాలు, నీరు -- పారిశుధ్యం, రవాణా, కమ్యూనిటీ భద్రత వంటి అంశాల్లో పిల్లల సూచనలను పరిగణనలోకి తీసుకునేలా ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. పిల్లల భాగస్వామ్యాన్ని ఒక్కసారి నిర్వహించే కార్యక్రమంగా కాకుండా నిరంతర సంస్థాగత ప్రక్రియగా కొనసాగించాల్సిన అవసరాన్ని కమిషనర్ వివరించారు. పిల్లల నుంచి సేకరించిన సూచనలను జూనియర్ సిటిజన్స్ చార్టర్ ఆఫ్ ఆస్క్ రూపంలో రూపొందించి, వాటిని వార్డు ప్రణాళికలు, బడ్జెట్ ప్రతిపాదనలు, శాఖల కార్యాచరణ ప్రణాళికల్లో పరిగణనలోకి తీసుకునే విధానాన్ని ఇందులో భాగంగా ప్రతిపాదించారు. తీసుకున్న చర్యలపై పిల్లలకు తిరిగి సమాచారం అందించే విధానం కూడా ఇందులో ఉంటుందని కమిషనర్ తెలిపారు. పిల్లల భాగస్వామ్యం, సమగ్రత, భద్రత, పారదర్శకతతో పాటు సిఎంసి శాఖలు, పాఠశాలలు, కుటుంబాలు, కమ్యూనిటీ సంస్థల మధ్య సమన్వయానికి సమావేశంలో ప్రాధాన్యత ఇచ్చినట్లు కమిషనర్ తెలియజేశారు. పట్టణ ప్రణాళిక, పార్కులు--ప్రజా ప్రదేశాలు, రవాణా, పౌర సేవలు, పాఠశాలలు, భద్రత వంటి అంశాల్లో చైల్డ్ ఇంపాక్ట్ ను పరిగణనలోకి తీసుకునే విధానంపై కూడా దృష్టి సారించినట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చైల్డ్ రైట్స్ సెక్రటేరియట్ సెల్‌ను సిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ మరియు యూనిసెఫ్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించామన్నారు. సైబరాబాద్‌లో బాలల హక్కులు, చైల్డ్-ఫ్రెండ్లీ పట్టణ పరిపాలనకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరం సమన్వయం చేయడానికి ఈ సెల్ ఒక సంస్థాగత వేదికగా పనిచేయనుందని కమిషనర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ఇండియా చీఫ్ ఆఫ్ ఫీల్డ్ సర్వీసెస్ సోలెడాడ్ హెరేరా, యూనిసెఫ్ హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డాక్టర్ జెలాలెమ్ బి. టాఫెస్సే, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనీ కుట్టి జార్జ్, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ వివిఎల్ సుభద్రాదేవి, ఆయా జోన్ల కమిషనర్లు, వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు అనుమతులు సకాలంలో మంజూరు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను




**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా పరి శ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహ క కమిటీ, టీఎస్-ఐపాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులు, వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులు, పారిశ్రామికవేత్తలకు అందించాల్సిన సేవలు, అనుమతుల మంజూరు ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అద నపు కలెక్టర్ శ్రీను మాట్లా డుతూ రాష్ట్రంలో పారిశ్రా మిక అభివృద్ధిని ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం అమ లు చేస్తున్న టీఎస్-ఐపాస్ విధానం ప్రకారం పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు అనుమతులు మంజూరు చేసే విషయం లో అనవసర జాప్యాన్ని నివారించాలని, దరఖా స్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ప్రభు త్వ శాఖల నుంచి అందా ల్సిన సేవలు పారదర్శకం గా, వేగవంతంగా అందేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపా రు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖల నుంచి పొందాల్సిన అను మతులు, ధ్రువపత్రాలు, ఇతర సేవల విషయంలో దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని దరఖాస్తు ల స్థితిగతులను ఎప్పటిక ప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్ లో ఉన్న అంశాలను త్వరి తగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, నూతన పరిశ్రమల స్థాప నకు అవసరమైన సహకారం అందించాలని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించి 16 యూని ట్లు, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించి 5 యూనిట్లు మంజూరైనట్లు జిల్లా అదన పు కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన పారిశ్రామికవే త్తలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో పారి శ్రామిక రంగం అభివృద్ధి చెందడం ద్వారా పెట్టుబడు లు పెరగడంతో పాటు స్థాని కంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ దిశగా సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేస్తూ, పరిశ్రమల స్థాప నకు సంబంధించిన ప్రక్రియ ను మరింత సమర్థవం తంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్ గౌడ్, డీ ఆర్డీవో వెంకట్ రాములు, ఎల్ డీ ఎం సురేష్ ఆత్రేయ, ఏ ఎం వి ఐ సాయితేజ్ రెడ్డి, అటవీ శాఖ అధికారి రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్, విద్యుత్ శాఖ అధికారి రాజు నాయక్, ఏ సీ టీ వో సునీల్ సచిన్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చందనబ్రదర్స్‌లో సినీ నటి పాయల్ రాజ్‌పుత్



**మెదక్ టౌన్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** మెదక్ పట్టణ ములోని ప్రముఖ చందన బ్రదర్స్ లో టాలి వుడ్ సినీ నటి పాయల్ రాజ్ పుత్ సందడి చేసింది శుక్రవారం రోజున ప్రముఖ షాపింగ్ మాల్ చందన బ్రదర్స్‌లో దసరా సందర్భంగా నూతనంగా స్త్రీలకు పురుషాలకు కొత్త డిజీన్స్ అందుబాటులో వున్నాయి ప్రతీ చీరాల మీద ఆఫర్స్ వున్నాయి. ఈ రోజు ఉదయం షాపింగ్ మాల్ హీరోయిన్ జ్యోతి ప్రజల్వన చేశారు. షాపింగ్ మాల్ లో కస్టమర్స్ మాట్లాడూరు. జీన్స్ షార్ట్స్ ట్రోల్ జేర్స్ సియార్మెస్ వైట్ హౌస్ ఓట్టో ప్రముఖ డిజీన్స్ అందుబాటులో వున్నాయి. 1600? మూడు జిన్స్ మూడు కాటన్ 444 కు మూడు షర్ట్స్ 1300 షర్ట్స్ 1000 షర్ట్స్ 499 ఫార్మ్డ్ కిల్లర్ జీన్స్ సరాసమైన ధారలు వున్నాయి. చందన బ్రదర్స్ మేనిజర్ శ్రీనివాస్, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట నుండి సిరిసిల్ల రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలి

- సిద్దిపేట కలెక్టర్ కె. హైమవతి



**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** సిద్దిపేట నుండి సిరిసిల్ల వరకు రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షణ చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ, అర్ అండ్ బి, పి ఆర్ అధికారులతో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎన్. నవ్య శ్రీ (ఐఆర్ ఎస్ ఈ) తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో రైల్వే లైన్ నిర్మాణంలో పెండింగ్ లో సమస్యలు, బ్రిడ్జి నిర్మించే ప్రాంతాల్లో భూ సేకరణ వివరాలు గూర్చి రైల్వే అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నకోడూరు మండలంలో చిన్నకోడూరు మాచాపూర్, గంగాపూర్ విఠలాపూర్, నారాయణరావు పేట మండలం లో గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ సమస్యల గూర్చి అధికారులతో క్లుప్తంగా చర్చించారు. పెండింగ్ లో ఉన్న ప్రాంతాలను రైల్వే, రెవెన్యూ, అర్ అండ్ బి, పిఆర్, అందరూ కలిసి పర్యవేక్షణ చేసి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టే దగ్గర డైవర్షన్ బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను, భూ సేకరణ పెండింగ్ తదితర పూర్తి సమాచారాన్ని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రైల్వే పనుల వల్ల పక్కన రైతులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చెయ్యాలని, బ్రిడ్జి నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే పనులు అయ్యేంతవరకు స్థానిక శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సదానందం, రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూర్తి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సాంకేతికతను సమర్థంగా వినియోగించాలి

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎస్పీ డి. సునిత రెడ్డి




**వనపర్తి, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** జిల్లాలో నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు వేగవంతం, పెండింగ్ కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ డి. సునిత రెడ్డి ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

ప్రతి ఎఫ్ఐఆర్‌ను ఈ-సాక్ష్య విధానంలో నమోదు చేసి, కేసులకు సంబంధించిన ఆధారాలను నిబంధనల ప్రకారం సేకరించాలని ఆదేశించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధనల ప్రకారం 60, 90 రోజుల గడువుతో సంబంధం ఉన్న కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్‌లు, జీరో ఎఫ్ఐఆర్‌లపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

### సాంకేతికతతో దర్యాప్తు వేగవంతం

టీజీ కాప్ (టి జి సి ఓ పి), హెచ్‌ఆర్ఎంఎస్ (హెచ్ ఆర్ ఎం ఎస్), సీఈఐఆర్ (సి ఈ ఐ ఆర్) పోర్టళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పోలీసు విధులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని ఎస్పీ తెలిపారు. నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. నాట్‌గ్రిడ్ (ఎన్ఏటిజిఆర్ఐడి) వ్యవస్థను నిబంధనల ప్రకారం ఉపయోగించడంతో పాటు సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం పెంపొందించుకోవాలని ఆదేశించారు.

### పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం

డయల్-112 ద్వారా అందే అత్యవసర ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో సహాయం అందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ-పెట్టీ కేసులు, ఐటీ యాక్ట్ కేసులు, దర్యాప్తులో ఉన్న (యు ఐ) కేసులు, ఇతర పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చార్జ్‌షీట్ల దాఖలు శాతాన్ని పెంచడంతో పాటు సమన్లు, వారెంట్ల అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ డి. సునిత రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీతో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**వీపనగండ్ల, అక్టోబర్ 10 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ ద్దిన్నే గ్రామంలో రైతువేదికలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తిప్ప స్వామి మండల వ్యవసాయ అధికారి ఎ.డాకేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం, చిన్నంబావి,వీపనగండ్ల మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓఎస్) జిల్లా పౌరసరఫరాల శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ శిక్షణ సమావేశంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ,కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ చేపట్టాల్సిన విధానాలు,సంబంధిత శాఖల సమన్వయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, రైతులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు.

## సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై గ్రామస్థులకు అవగాహన



**చిలప్‌చేడ్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** గ్రామల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు ప్రజల భద్రతపై అవగాహన కల్పించేందుకు చిలప్ చేడ్ మండలంలోని సోమక్కపేట గ్రామంలో ఎస్సై నర్సింలు పోలీసు కలాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింలు మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మూఢనమ్మకాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతతో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే పరిణామాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని, బాల్యవివాహాలను అరికట్టి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో ప్రజా భద్రత, సామాజిక చైతన్యం, బాధ్యతాయుత ప్రవర్తనపై అవగాహన పెంపొందించేందుకు నిర్వాహకులు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెస్త దుర్గ చలం,ఎస్సై నర్సింలు, పోలీసు సిబ్బంది కళాబృందం పాల్గొన్నారు.

## తడ్కల్‌లో కదం తొక్కిన రైతన్నలు...

- సబ్‌స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయింపు



**కంగ్టి, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో రైతులు రోడ్డెక్కారు. తడ్కల్ విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రైతులు, బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేస్తుంటే, కీలక సమయంలో నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ అందిస్తామన్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే నియోజకవర్గవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, అక్టోబర్ 10 (జనం సాక్షి) :** ప్రస్తుత కాలంలో రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను జోడించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో 'ఆత్మ'సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు, కిసాన్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రసాయన ఎరువులు, మితిమీరిన యూరియా వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు సేంద్రియ పద్ధతులు ఎంతో మేలని సూచించారు. వ్యవసాయంలో శ్రమను, ఖర్చును తగ్గించుకోవడానికి డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పశుపోషణ రంగంలో స్థిరత్వం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న గొర్రెలు, మేకల ఉచిత బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేళాలో శాస్త్రవేత్తలు ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పరికరాలు, స్టాళ్లను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, 'ఆత్మ' కమిటీ ప్రతినిధులు, మండల పరిషత్ అధికారులు మరియు నియోజకవర్గ పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## టీబీ ముక్త గ్రామపంచాయతీగా తలారివానిపల్లి

- జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు
- సర్పంచ్ గండికోట సురేష్‌కు ఘన సన్మానం




**బెజ్జంకి, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** బెజ్జంకి మండలంలోని తలారివానిపల్లి గ్రామ పంచాయతీ టిబీ (క్షయ) ముక్త గ్రామ పంచాయతీగా జాతీయ స్థాయిలో ఎంపికై అరుదైన గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) చేతుల మీదుగా శుక్రవారం గ్రామ సర్పంచ్ గండికోట సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండికోట సురేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. తలారివానిపల్లి టిబీ ముక్త గ్రామ పంచాయతీగా జాతీయ స్థాయిలో ఎంపిక కావడం గ్రామ ప్రజలకు గర్వకారణమని అన్నారు. టిబీ నివారణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,వ్యాధి నిర్ధారణ,చికిత్సకు వైద్య సిబ్బంది చేపట్టిన నిరంతర చర్యలు ఈ గుర్తింపునకు ప్రధాన కారణమని తెలిపారు. గ్రామ,మండల వైద్యాధికారులు,వైద్య సిబ్బంది చేసిన కృషికి సర్పంచ్ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లలమర్రిని ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పిల్లలమర్రిని అన్ని ఆధునిక సౌకర్యాలతో ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ పిల్లలమర్రిని సందర్శించి పర్యాటక, అటవీ, మత్స్య, విద్య, పురావస్తు శాఖల ఆధ్వర్యంలో రూ.2.5 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

### ప్రవేశ ద్వారం, మౌలిక వసతుల పరిశీలన

పర్యటనలో భాగంగా ప్రవేశ ద్వారం, టికెట్ కౌంటర్, మరుగుదొడ్లు, ప్రహరీ తదితర అభివృద్ధి పనులను పరిశీలించి సందర్శకులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు.

బిర్లా తరహాలో సైన్స్ మ్యూజియం, చిల్డ్రన్స్ పార్క్ ఆధునికీకరణ సైన్స్ మ్యూజియాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం తరహాలో ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. చిల్డ్రన్స్ పార్క్‌ను రంగురంగుల ఆట పరికరాలతో ఆధునికీకరించాలని, పాత పరికరాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### పురావస్తు ప్రదర్శనశాల, మర్రిచెట్టు, జింకల పార్క్ పరిశీలన

పురావస్తు శాఖ ప్రదర్శనశాలలో చారిత్రక వస్తువులకు సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, పైకప్పు పెచ్చులు ఊడిన పాత భవనాలకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పిల్లలమర్రి మర్రిచెట్టు పరిసరాల్లో పరిశుభ్రత, ల్యాండ్‌స్కేపింగ్, తాగునీరు, చెత్తబుట్టల ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. జింకల పార్క్‌లో 85 జింకల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

### ఆక్వేరియం ఆధునికీకరణ

27 ఏళ్ల క్రితం నిర్మించిన ఆక్వేరియం భవనాన్ని ఆధునికీకరించి 3డీ గ్రాఫిక్స్, ఆకర్షణీయ పెయింటింగ్స్‌తో అభివృద్ధి చేయాలని, నిధుల కోసం మత్స్యశాఖ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. జలచరాలు, పాముల జీవన విధానంపై సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, డీఆర్ఓ నిర్మల, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి రాధా రోహిణి, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక న్యాయస్థానంలో టైపిస్టు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 09(జనంసాక్షి) :** జిల్లాలో అత్యాచార, పోక్సో చట్టం కేసుల సత్వర విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానంలో ఒప్పంద ప్రాతిపదికన ఒక టైపిస్టు పోస్టును భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు నెలకు రూ.19,500 సమీకృత వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సాంకేతిక పరీక్షల్లో ఆంగ్ల టైపురైటింగ్ ఉన్నత శ్రేణి పరీక్ష, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. కంప్యూటర్ నిర్వహణలో పరిజ్ఞానం, అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు నిండి, 34 సంవత్సరాలు నిండని వారై ఉండాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుందని తెలిపారు. టైపింగ్ నైపుణ్య పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 20 కంటే ఎక్కువ దరఖాస్తులు అందితే నిబంధనల ప్రకారం అర్హత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఇంటర్వ్యూలకు పిలవనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు, పుట్టిన తేదీ, వర్తించే సామాజిక వర్గ ధ్రువపత్రం, స్థానికతకు సంబంధించిన ధ్రువపత్రాల ధ్రువీకరించిన ప్రతులను జతచేయాలని సూచించారు. అభ్యర్థి చిరునామా రాసిన కవరును రూ.25 విలువైన తపాలా బిళ్లలతో, తపాలా శాఖ నిర్దేశించిన రిజిస్టర్డ్ పోస్టు రుసుముకు అనుగుణంగా జతపరచాలని పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను మూసివేసిన కవరులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ప్రధాన న్యాయస్థానం, ములుగు చిరునామాకు స్పీడ్ పోస్టు, కొరియర్ ద్వారా పంపించాలని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 22న సాయంత్రం 5 గంటల్లోగా కార్యాలయానికి చేరాలని స్పష్టం చేశారు. నేరుగా, వ్యక్తిగతంగా దరఖాస్తులు స్వీకరించబోమని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్నవి, గడువు తర్వాత అందిన దరఖాస్తులు తిరస్కరిస్తామని తెలిపారు. పూర్తి నోటిఫికేషన్ వివరాలను https://districts.ecourts.gov.in/muluguµµ (https://districts.ecourts.gov.in/mulugu) వెబ్‌సైట్‌లో పరిశీలించాలని ఆమె ప్రకటలో తెలిపారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

- రాష్ట్ర సమాచార అదనపు సంచాలకులు డిఎస్ జగన్



హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి) :సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని, వారి చురుకైన పాత్ర అత్యంత విలువైనదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ అన్నారు. శుక్రవారం వరంగల్ ప్రెస్ వేదికగా లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియస్ జగన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ లో సుధీర్ఘ కాలంగా పని చేసిన తాను జర్నలిస్టు సోదరులతో జిల్లా అభివృద్ధి పరంగా ఎన్నో సూచనలు తీసుకోవడం, వాటిని జిల్లా అధికారులకు అందచేయడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాల అమలు విజయవంతమైందని తెలిపారు.దేశ ప్రజలు మెచ్చే జాతర మేడారం విజయవంతం కావడానికి జర్నలిస్టుల కృషి గొప్పదని తెలిపారు. కార్యక్రమంలో నాటి తరం, నేటి తరం జర్నలిస్టుల కలయిక గొప్ప అనుభూతిగా వర్ణించారు.సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కె. వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా పౌర సంబందాల అధికారిగా చాలా కాలంగా పనిచేసిన తనకు జర్నలిస్టు సోదరులతో మమేకమైన సంబంధం వుందని, జిల్లాలో కనుమరుగైన కళా రంగ సంస్థలను ఆదుకునేందుకు కాకతీయ కళా వైభవం,శతరూప కార్యక్రమాలను నిర్వహించిన సంధర్భాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వ కార్యక్రమ విజయంలో పాత్రికేయుల కృషి మరువరానిదని పేర్కొన్నారు.వరంగల్లులో ఏపిఆర్ఓ గా ప్రారంభమైన ప్రస్థానం మూడు దశాబ్దాలు కొనసాగి ఈ జిల్లాతో విడదీయరాని సంబంధం అని పేర్కొన్నారు.

సమాచార శాఖ పూర్వ జాయింట్ డైరెక్టర్ మనోహర చారి చాలకాలం తరువాత లయన్స్ క్లబ్ కార్యక్రమం వల్ల వరంగలకు వచ్చే అవకాశం దక్కింది దీనకి కారణం సీనియర్ జర్నలిస్టులు..మారతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచు కావాలని కోరారు.జిల్లా లయన్స్ గవర్నర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి యేటా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా ప్రతి సంవత్సరం సమాజసేవలో ముందుండే జర్నలిస్టులు,వైద్యులు, ఇంజనీర్లను సత్కరించడం తమ ఆనవాయితీ అని ఈ సందర్భంగా తమ సంస్థ సభ్యులు పి.వి.మదన్ మోహన్ జర్నలిస్టు సత్కార కార్యక్రమాన్ని భుజాన వేసుకొని అరవై మంది జర్నలిస్టులతో పాటు పూర్వ డిపిఆర్వోలను భాగస్వామ్యం చేయడం మహత్తర విషయం అన్నారు. గతంలో స్వచ్ఛంద సంస్థ అద్యక్షునిగా తన ప్రయాణం డిపిఆర్ఓలతో కొనసాగిందని గుర్తుచేశారు.కార్యక్రమ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు లయన్ మదన్ మోహన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల జర్నలిజం కాలంలో అనేకమంది జర్నలిస్టులు తన పట్ల సోదర భావం ప్రకటించారని, అందుకే లయన్స్ క్లబ్ ద్వారా అందరిని కలువాలనే తలంపే ఈ కార్యక్రమం చేపట్టేలా చేసిందని, తన విలేఖరి జీవన ప్రస్థానంలో జిల్లా కలెక్టర్ ఎస్పీలతో పాటు డిపిఆర్వోలతో వున్న అనుబంధం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, స్వంత భవనానికి స్థలం భవనానికి శ్రీకారం చుట్టిందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఎన్నడూ లేని విధంగా వరంగల్ జిల్లాలో జిల్లా పూర్వ పౌర సంబంధాల అధికారులతో పాటు వివిధ హోదాల్లో స్థిరపడిన అధికారులను గత మూడు దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులను ఘనంగా ప్రోగ్రాం కమిటి చైర్మన్ సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్ అద్యక్షతన ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో విడిజి1 రమణా రెడ్డి,పిఆర్వో అజీత్,చీఫ్ కోఆర్డినేటర్ టి. నరేందర్ పిడిజిలు కన్నా పరుశరాములు ,పొట్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు వైద్యం రాజ గోపాల్,నరహరి,పరికిపండ్ల వేణు, అవార్డు గ్రహీతలు గడ్డం కేశవమూర్తి, బిఆర్ లెనిన్,తోట సుధాకర్, కక్కెర్ల అనిల్, రాజ్ నారాయణ,వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య, వెంకట రమణ, వహీద్ గుల్షన్,దయాసాగర్, రవీందర్ రావు,కెకె,క్రిష్ణ మోహన్, పెద్దీశ్,సోమ నర్సయ్య, రాజేంద్రప్రసాద్, సాయిరాం,యంసాని శ్రీనివాస్ తో పాటు సుధీర్ఘకాలంగా ఫోటో జర్నలిస్టు సేవలందిన సకినాల శ్యాం,దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లయన్ పెండెం వేణుమాధవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## విధుల నుంచి తొలగించారని బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో



**కేసముద్రం, అక్టోబర్ 9 (జనం సాక్షి):** స్థానిక వ్యవసాయ మార్కెట్లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ ను అకారణంగా తొలగించారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మార్కెట్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. కంప్యూటర్ ఆపరేటర్ ఏర్పుల కుమారస్వామికి మద్దతుగా పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తన భార్య సునీత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఉప్పరపల్లి గ్రామ సర్పంచిగా విజయం సాధించినట్లు తెలిపారు. తన భార్య కాంగ్రెస్ పార్టీపై విజయం సాధించడంతో కక్షపూరితంగా తనను విధుల నుంచి మార్కెట్ చైర్మన్ తొలగించినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తన కు న్యాయం చేయవలసిందిగా కోరాడు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బానోత్ దేవేందర్,దార్ల రామ్మూర్తి, రాహుల్,పవన్ కళ్యాణ్, తారా సింగ్, ఆవుల ఐలయ్య, కుమారస్వామి, యాకరాజ్యం,బండారు గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టేకు కలప పట్టివేత

- రూ.3,04,000 విలువైన కలప సీజ్



**నూగూర్ వెంకటాపురం, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం డి ముక్తర్ హుస్సేన్ ఆదేశాల మేరకు అధికారులు దాడులు నిర్వహించారు. సూరవీడు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలను గుర్తించి సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ.3,04,000 ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ, "అటవీ సంపదను దోచుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమ కలప రవాణాపై నిఘా పెట్టాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తాం" అని హెచ్చరించారు. పట్టుబడిన కలపను వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఫారెస్ట్అధికారులు ఏదిర సెక్షన్ ఆపిసర్ బి జై సింగ్, ఎఫ్ బి ఓ పి చంద్ర మోహన్, బి లాలు,ఎఫ్ బి ఓ పవన్ హర్ష, బి మోహన్ ఎఫ్ బి ఓ, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శలో అలరించిన దసరా, బతుకమ్మ సంబరాలు

- ఆకట్టుకున్న ఆదికావ్యం రామాయణ ప్రదర్శన



**కాటారం, అక్టోబర్ 9 (జనం సాక్షి):** మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో శుక్రవారం బతుకమ్మ, దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, స్థానిక మహిళలు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేయడంతో పండుగ వాతావరణం ముందు గానే నెలకొంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆదికావ్యమైన రామా యణ ఇతిహాసంలోని విశేష దృశ్యాలను అద్భుతంగా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. అనంతరం రావణాసురుడి దహనం, బాణసంచా ప్రదర్శన మరింత హోరుగా సాగింది. విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ "బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి వేడుకలు పిల్లలకు పండగల గొప్పతనాన్ని తెలియజేస్తయన్నారు. మన సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్ లో లైఫ్ లైన్ రైలులో ఏర్పాటుచేసిన పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ వరకు కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో లైఫ్ లైన్ రైలులో వైద్యులు పలు రకాల వైద్య సేవలు, చికిత్సలను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చేవారు ఆధార కార్డును తీసుకురావాలని, ఈ వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఉచిత వైద్య సేవలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో పారదర్శకత

- చట్టం అమలులో అధికారులు బాధ్యతగా పనిచేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు




**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 09(జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరుగుతుందని, ప్రజా భాగస్వామ్యంతో సుపరిపాలన సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి , స్థానిక సంస్థలు సంపత్ రావులు అన్నారు. సమాచార హక్కు వారోత్సవాలు--2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం--2005 జిల్లా స్థాయి వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాచార హక్కు వారోత్సవాలు--2026 రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సీహెచ్ మహేందర్, సంపత్ రావు, అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తామని, విధుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని కోరే విధానాన్ని ప్రజలకు వివరించాలని, ప్రజాప్రతినిధులు, పౌరులు, పౌరసమాజ సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. చట్టం అమలులో ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన అవగాహన పత్రాలు, నోటీసులను స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ప్రదర్శించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా పాలనపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సమాచారం కోసం వచ్చే పౌరులకు దరఖాస్తు ప్రక్రియపై తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పారదర్శకత, జవాబుదారీ తనాన్ని రోజువారీ విధుల్లో భాగంగా పాటించాలని, ప్రజలకు సమాచారాన్ని చేరువ చేయడంలో ప్రతి అధికారి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు, పిఐఓ లు, అసిస్టెంట్ పిఐఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా, వడ్డేపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ ఎల్. నరేందర్ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించారని, అసభ్య పదజాలం ఉపయోగించారని, ఇతర దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని ఆయనపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు అందాయి. పోలీసులు, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది జోక్యం చేసుకున్నారు. తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ సహా విద్యార్థి సంఘాలు వినతిపత్రాలు సమర్పించాయి.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా జంగపల్లి సమ్మయ్య




**కాళేశ్వరం , అక్టోబర్ 9 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండల ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జెడ్పీహెచ్ఎస్ కాళేశ్వరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జంగపల్లి సమ్మయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోనికల రాజేందర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్ కుమార్, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా సమ్మయ్యకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీస్తూ, వారిని వివిధ క్రీడల్లో ప్రోత్సహించడంలో ఆయన చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు కొనియాడారు. కాళేశ్వరం పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ విజయాలు సాధించడంలో వ్యాయామ ఉపాధ్యాయుడు జంగపల్లి సమ్మయ్య సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

- లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పస్రా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలు, పాటిస్తూ సీఐ దయాకర్ పర్యవేక్షణలో మేరకు పస్రా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.పండుగల నేపథ్యంలో రహదారులపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తాజుద్దీన్ సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.లారీ డ్రైవర్లు వాహనాలను నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై ఇతర వాహనదారులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర విషాదానికి గురవుతున్నాయని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై బాధ్యతతో వ్యవహరించాలని ఎస్సై కోరారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసుల తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ప్రయాణికులు, వాహనదారులు పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని పస్రా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్.సి ఆర్ పి ఆఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు సాగాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద





**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రతి ఆడపడుచుకు ఎంతో ప్రత్యేకమైనదని, తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే ఈ పండుగ మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబమని రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్యార్థి దశ నుంచే తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించు కోవాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళా కమిషన్ అధ్యక్షురాలిగా తాను అనేక సవాళ్లను అధిగమిస్తూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని నేరెళ్ల శారద తెలిపారు.సమాజంలో మహిళలపై జరుగు తున్న అకృత్యాలు, దాడులు రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. మహిళలందరూ ఒకచోట చేరి, బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు నిస్తుందని పేర్కొన్నారు.కూడా చైర్మన్ గుండు సుధారాణి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఉత్తర తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన గొప్ప విద్యాసంస్థ అని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు ఆచార్య బి. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ మహిళలు బతుకమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకుం టారని అన్నారు. డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం కళాశాలకు ఆర్థిక సహాయం అందించేలా సంబంధిత వర్గాలు కృషి చేయాలని కోరారు. నాయిని నీలిమ, మహిళా కమిషన్ సభ్యులు రాధాబాయి, రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ అని అన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో అత్యంత ప్రధాన మైనదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ ఎస్.ఎన్. రెహమాన్, అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ ఆదిరెడ్డి, సహాయ రిజిస్ట్రార్ సునీల్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సుచరిత, డాక్టర్ సునీత, శ్రీలక్ష్మి, ఇతర అధ్యాపకులు, మహిళా కమిషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. డీజే సంగీతం మధ్య కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
10 అక్టోబర్ 2026

# ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పనుల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన నివేదికలను నిర్దేశించిన నమూనాలో వాస్తవ సమాచారంతో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వాస్తవ వివరాలు సమర్పించకుండా నిర్లక్ష్యం వహిస్తే సమీక్షలు కొనసాగించడంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో పథకం అమలుకు ఎవరు బాధ్యత వహిస్తున్నారో స్పష్టంగా నిర్ధారించుకొని, ప్రతి అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఎంపీడీవోలు పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ ఏఈలు ఎంపీడీవోల సమన్వయంతో పనిచేయాలని, సర్వే వివరాల సేకరణ, నివేదికల సమర్పణ, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎల్-1 జాబితాలోని దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్-2 జాబితాలోని దరఖాస్తుదారుల అర్హత, భూమి పత్రాల లభ్యతను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పరిశీలించి, అర్హులైన వారిని నిబంధనల ప్రకారం ఎల్-1 జాబితాలోకి తీసుకురావాలని సూచించారు. భూమి పత్రాలు లేవనే కారణంతో అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం సరికాదని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ భూమా, ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూమా, లేక అభ్యంతరాలు లేని ఇతర భూమా అనే అంశాలను సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్ధారించాలని తెలిపారు. స్థానిక సర్పంచ్‌లు, గ్రామ పెద్దలతో చర్చించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. భూమికి సంబంధించిన యాజమాన్య పత్రాలు అందుబాటులో లేకపోయినా, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలించి, మిగిలిన అర్హతలు సరిపోతే దరఖాస్తులను ఎల్-1 స్థాయికి పంపించాలని ఆదేశించారు. ఈ అంశాలపై శిక్షణ సమయంలోనే స్పష్టమైన సూచనలు జారీ చేశామని తెలిపారు. ఎల్-3 జాబితాలో ఉన్న లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారిని ఎల్-1 జాబితాలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్-2, ఎల్-3, ఎల్-0 జాబితాల్లోని దరఖాస్తులతో పాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారిని ఎల్-1 స్థాయికి తీసుకురావాలని సూచించారు. ఎల్-0, కొత్త దరఖాస్తుల వివరాలను నిర్దేశించిన నమూనాలో తయారు చేసి హౌసింగ్ పీడీకి పంపాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందుకోసం అన్ని మండలాలకు ఒకే విధమైన నమూనాను రూపొందించాలని సూచించారు. గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులైన ఎల్-1 దరఖాస్తులు కలెక్టర్ లాగిన్‌కు చేరుతాయని, అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి విచారణ వివరాలు, స్పష్టమైన సిఫార్సులు, సమర్థన నివేదికలను కలెక్టర్‌కు భౌతికంగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి సిఫార్సులు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఇందిరమ్మ ఇళ్ల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, తల్లాడ, రఘునాథ పాలెం, ఖమ్మం అర్బన్, మధిర తహసీల్దార్లు, ఈడీఎం దుర్గాప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో తొలగించిన ఓటర్ల పేర్లను పునః పరిశీలించాలి

- అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలి
- మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎస్ఐఆర్(ఎస్ఐఆర్)లో వివిధ కారణాలతో తొలగించిన ఓటర్ల పేర్లను క్షుణ్ణంగా పునఃపరిశీలించి, అర్హులైన వారి పేర్లను తిరిగి జాబితాలో చేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ అధికారులను కోరారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ సర్కిల్ - 36 డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ప్రతి పేరును సంబంధిత రికార్డుల ఆధారంగా సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మహేష్ యాదవ్ పేర్కొన్నారు. తొలగించిన పేర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరారు. అలాగే, ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పునః పరిశీలన ప్రక్రియలో పారదర్శకత పాటించడంతోపాటు, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మధుకర్ యాదవ్, కరుణాకర్, నాని పాల్గొన్నారు.

## ఆత్మకూర్ మున్సిపాలిటీలో ఉపాధి పనులు చేపట్టాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




**ఆత్మకూర్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** ఆత్మకూరు మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనులు చేపట్టాలని వనపర్తి జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా శుక్రవారం కమిషనర్ నరేష్ కుమార్, పురపాలక చైర్మన్ నాగమణి కి వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలలో గ్రామీణ పల్లెలను విలీనం చేయడంతో గ్రామీణ ప్రాంతాలు, మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి పనులు రద్దయ్యాయని, దీంతో ప్రజలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక తాగునీటికి సైతం నీటి ఎద్దడి ఏర్పడిందని, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కరువు జిల్లాలు, మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలో ఉపాధి పనులు కోరుతూ కేంద్రానికి లేఖ రాసినప్పటికీ స్పందన లేదని అన్నారు. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ. 12,000 ఇవ్వాలని కోరారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మున్సిపాలిటీ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించి రోజు కూలి రూ. 400 ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.పట్టణాలు, మున్సిపాలిటీలలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని, అటువంటి వారిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో పట్టణ మున్సిపాలిటీలలో ఉపాధి రద్దు చేయడం సరైంది కాదని దుయ్యబట్టారు. ప్రస్తుత కరువు పరిస్థితుల నేపథ్యంలో పట్టణాల్లో ఉపాధి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు చేరువైన పాలన

- కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం
- మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా దశాబ్ది కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు సూచించారు. జిల్లాలవారీగా కార్యక్రమాలు చేపట్టి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాల పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టిందని నామ గుర్తుచేశారు. గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో పాటు ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మార్గం సుగమమైందని వివరించారు. జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు ప్రజలు సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన పరిస్థితులు తగ్గడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా, వైద్య సదుపాయాల విస్తరణకు కొత్త జిల్లాలు దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాభై వేల కోట్ల రూపాయలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టారని నామ వివరించారు. ఖమ్మం ఐటీ హబ్ ద్వారా ఐటీ రంగంలో అవకాశాల కల్పన, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా వైద్య విద్య విస్తరణకు ప్రాధాన్యత లభించిందన్నారు. భద్రాచలం ప్రాంతంలో వరద ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు కరకట్ట, ఫ్లడ్ బ్యాంక్ అభివృద్ధి అంశాలతో పాటు ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్ వంటి మౌలిక సదుపాయాలు కూడా జిల్లా అభివృద్ధిలో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని వివరించారు. ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రధాన రహదారులను నాలుగు లైన్ల రోడ్లుగా విస్తరించడం, సెంట్రల్ లైటింగ్, ఆధునిక జంక్షన్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలతో వివిధ వర్గాలకు ప్రయోజనం**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, విద్యార్థులు, గిరిజనుల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేసినట్లు నామ పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గురుకుల



విద్యాసంస్థలు, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు స్థానిక మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యతనిచ్చాయని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనం, అంతర్గత రహదారులు, ఇతర సదుపాయాల అభివృద్ధితో పాటు పట్టణాల్లో డ్రైనేజీలు, రహదారులు, వీధి దీపాలు, ప్రజా సదుపాయాల కల్పనకు ఈ కార్యక్రమాలు దోహదపడ్డాయని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారుల వంటి సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.

## జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలుకు కృషి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీల్లో నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. పాల్వంచ పట్టణంలోని సీఆర్ భవన్‌లో శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పాల్వంచ మండల స్థాయి మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అలాగే జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు నష్టం కలిగించే జీవో నంబర్ 51 (మల్టీపర్పస్ విధానం) రద్దు అంశంపై అసెంబ్లీలో గళమెత్తుతానని చెప్పారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం, ఉద్యోగ భద్రతతో పాటు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ భరోసా, యూనిఫాంలు, శానిటైజర్ కిట్లు అందించేలా సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. సొంత ఇల్లు లేని అర్హులైన పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు ప్రత్యేక కేటాయింపు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు తనవంతుగా పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, బికేయంయు జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు, యూనియన్ నాయకులు లంబా నాయక్, బాలకృష్ణ, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీను, లెనిన్, మమత, వినయ్, రామనాథం, రవి, దుర్గా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి



**చేర్యాల, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తానని, రాబోయే రోజుల్లో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**కోహిర్, అక్టోబర్ 9 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోహిర్ తహసీల్దార్ సుప్రియ పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన కల్పించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పరిపాలనా ప్రక్రియలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయాలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై నిబంధనలకు అనుగుణంగా సమాచారం పొందేందుకు ఈ చట్టం ప్రజలకు అవకాశం కల్పిస్తుంది.ప్రజలకు తమ హక్కులపై అవగాహన ఉండటం ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పాలనా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంపొందించవచ్చు. సమాచార హక్కు చట్టం ద్వారా నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకుని సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి అందుబాటులో ఉన్న సమాచారాన్ని పొందవచ్చు. అయితే చట్టంలోని మినహాయింపులకు లోబడి మాత్రమే సమాచారం అందించబడుతుంది. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహన ఉండటం అవసరమని పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలు, సమాచారాన్ని కోరే విధానం, దరఖాస్తు ప్రక్రియ, సంబంధిత అధికారుల బాధ్యతలపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై స్పష్టత లభిస్తుంది. కోహిర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుప్రియ, నాయబ్ తహసీల్దార్ మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ చరణ్, నాగరాణి, శోభరణి, ధనరాజ్,వాలిద్దీన్, మరియు గ్రామ పాలనా అధికారులు ఖదీర్, యాదగిరి, శ్రీనివాస్, మరియు తహసీల్దార్ ఆఫీస్ సిబంది తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం

- అభివృద్ధి పనులకు భూమిపూజ..
- నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు..
- 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**బూర్గంపహాడ్, అక్టోబర్ 9 (జనంసాక్షి) :** పినపాక నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. బూర్గంపహాడ్ మండలం సారపాకలో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేయడంతో పాటు, తాళ్లగొమ్మూరు పరిధిలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరయ్యారు. అదేవిధంగా బూర్గంపహాడ్ మార్కెట్ యార్డులో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

**రూ.1.02 కోట్లతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం.**

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణస్వామి ఆలయ ప్రాంతంలో రూ. 1.02 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ చేశారు. ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఐటీసీ-పీఎస్పీడీ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల సహకారంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారుల సమన్వయంతో ఈ పనులు చేపట్టనున్నారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానికంగా మురుగునీటి సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.

**నిరుపేద కుటుంబంలో ఇందిరమ్మ ఇంటి సంతోషం**

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా తాళ్లగొమ్మూరు పరిధికి చెందిన నిరుపేద లబ్ధిదారురాలు తేజావత్ సోనా నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక ప్రోత్సాహంతో నిర్మించుకున్న ఇంటిలోకి అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**- 70 మంది లబ్ధిదారులకు రూ.70.08 లక్షల చెక్కులు**

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన 70 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చెక్కులు పంపిణీ చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కొక్కరికి రూ. 1,00,116 చొప్పున మొత్తం రూ. 70,08,120 విలువైన చెక్కులను అందజేశారు. గ్రామపంచాయతీల సర్పంచులు, మండల



అధికారుల సమన్వయంతో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జముల రెడ్డి, డిటి ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ, సంబంధిత అధికారులు, ఐ టి సి మేనేజర్ చెంగల్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, వారాల వేణు, భోజన ప్రసాద్, చిప్పరాజు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# 6వేల హెచ్-1బీ వీసాలపై వివరణ ఇస్తాం

### జేడీవాన్స్‌కు బదులిచ్చిన మైక్రోసాఫ్ట్

**వాషింగ్టన్(జనంసాక్షి):**'పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్)' నుంచి సస్పెన్షన్‌కు గురైన కంపెనీల జాబితాలో మైక్రోసాఫ్ట్ కూడా ఉంది. ఈ టెక్ సంస్థ అమెరికన్ ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించిందని.. పర్మ్ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తోందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై తాజాగా మైక్రోసాఫ్ట్ స్పందించింది. "అమెరికా శ్రామిక శక్తి, ప్రతిభపై మాకు నమ్మకం ఉంది. అందుకే మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో అధిక శాతం అమెరికన్లే ఉన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి అదనపు సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. గత ఆర్థిక సంవత్సరంలో మేం 6వేల హెచ్-1బీ వీసా (ఊ-1ః ఎతిబజీ) దరఖాస్తులను సమర్పించాం. వాటిలో 80 శాతం ప్రస్తుతమున్న ఉద్యోగుల విధుల్లో మార్పులు చేసేందుకు ఉద్దేశించినవే. కొత్తవారిని నియమించుకోవడం కోసం కాదు. మిగిలిన దరఖాస్తులేమో.. ఇప్పటికే చట్టబద్ధంగా అమెరికాలో ఉంటూ కంపెనీలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన వ్యక్తులవి. అమెరికా వర్క్‌ఫోర్స్‌తో పోలిస్తే వారు ఒక శాతం వరకే ఉన్నారు. వారు మనదేశానికి కొత్తగా వచ్చినవారు కాదు. ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా ఉన్న విదేశీ నిపుణుల కోసం మాత్రమే హెచ్-1బీ పిటిషన్లు దాఖలు చేస్తాం" అని స్పష్టం చేసింది.

# విదేశీ ప్రయాణాలకు ఎయిరిండియా ఈజీ రోమ్ సిమ్‌కార్డులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**విదేశీ పర్యటనల్లో టెలికాం రోమింగ్ సేవల కోసం ట్రావెల్ సిమ్ కార్డులు విక్రయించాలని టాటా గ్రూప్ విమానయాన సంస్థ ఎయిరిండియా నిర్ణయించింది. టాటా కమ్యూనికేషన్స్ భాగస్వామ్యంతో ఎయిరిండియా విక్రయించే ఈ సిమ్‌కార్డులు ఈజీ రోమ్ పేరిట లభిస్తాయి. ఎయిరిండియా బ్రాండ్ వెబ్ పేజీపై భౌతిక సిమ్‌కార్డు, ఇ-సిమ్ రూపంలోనూ వీటిని కొనుగోలు చేయొచ్చని సంస్థ తెలిపింది. విదేశాల్లో పర్యటించేప్పుడు వాయిస్‌కాల్స్, డేటా సేవలు ఈ సిమ్‌కార్డు ద్వారా లభిస్తాయి. సిమ్‌కార్డు ఉచితంగా లభిస్తుందని, రోమింగ్ ప్యాక్‌కు ధర చెల్లించాలని వివరించింది. అమెరికా, ఐరోపా (యునైటెడ్ కింగ్‌డమ్ సహా), ఆస్ట్రేలియా, ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియాలోని దాదాపు 30 దేశాల్లో పర్యటనల సందర్భంగా ఈ సిమ్‌కార్డు వినియోగించుకోవచ్చని పేర్కొంది.

AIR INDIA

# రూ.10 లక్షల కోట్ల మదుపర్ల సంపద నష్టం

**ఎఫ్ఐఐల అమ్మకాలు.. రూ.12943.58 కోట్లు**
**డీఐఐల కొనుగోళ్లు.. రూ.10703.11 కోట్లు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**
మన స్టాక్ మార్కెట్‌లో బేర్ నష్టపాతం సృష్టించింది. మదుపర్ల సంపద గురువారం ఒక్కరోజే రూ.10 లక్షల కోట్ల మేర ఆవిరైంది. అంతర్జాతీయంగా చమురు బ్యారెల్ ధర 105 డాలర్లకు సమీపానే ఉండటంతో ద్రవ్యోల్బణం పెరగొచ్చనే ఆందోళనలు అధికమయ్యాయి. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకుల తరహాలోనే.. దేశీయంగా ఆర్‌బీఐ నాలుగేళ్లలో తొలిసారి కీలక రేట్లు పెంచడమే కాక, భవిష్యత్‌లోనూ పెంచొచ్చంటూ ఇచ్చిన సంకేతాలు భయపెట్టాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు భారీగా అమ్మకాలు జరపడం, రూపాయి విలువ క్షీణత కూడా ఒత్తిడిని పెంచాయి. దీంతో మరో వారాన్ని నష్టాలతో ముగించేందుకు సూచీలు సిద్ధమవుతున్నాయి. ఇటీవలి వారాల్లో నమోదవుతున్న నష్టాల నుంచి మదుపర్లకు కాస్త ఊరటనిస్తూ, ఈ వారం మొదటి రెండు రోజులు మన సూచీలు లాభాల్లో ముగిశాయి. అయితే ఆర్‌బీఐ రేట్ల పెంపు, చమురు ధర పెరిగిన నేపథ్యంలో బుధవారం నష్టపోయిన మార్కెట్.. గురువారం మరింత పతనమైంది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 72,668 పాయింట్ల వద్ద లాభాల్లో (క్రితం ముగింపు 72,638.70) ఆరంభమైంది. వెంటనే నష్టాల్లోకి వచ్చిన సెన్సెక్స్, 71,327.75 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి దిగివచ్చింది. చివరకు 1045.46 పాయింట్లు క్షీణించి, 71,593.24 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 371.25 పాయింట్లు కోల్పోయి 22,231.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇది 21 నెలల కనిష్ఠ స్థాయి. ఇంట్రాడేలో 22,179.90 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. ఇది సూచీకి 52 వారాల కనిష్ఠం. సెన్సెక్స్



30 కంపెనీల షేర్లలో టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ మినహా మిగతావి నష్టాల్లో ముగిశాయి. ఐటీసీ 4.24%, ఇండిగో 3.36%, పవర్‌గ్రిడ్ 3.16%, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 3.10%, అదానీ పోర్ట్స్ 2.59%, ఎన్‌టీపీసీ 2.43% నష్టపోయాయి. మస్క్ ఆరోపణల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 2.43 శాతం నష్టపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.40,000 కోట్ల మేర తగ్గింది. అదానీ గ్రూపు కంపెనీల షేర్లూ ఒత్తిడికి లోనయ్యాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ 7.53%, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.43%, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 5.08%, అదానీ పవర్ 4.37%, అంబుజా సిమెంట్స్ 4.07%, ఎన్‌డీటీవీ 3.73%, అదానీ టోటల్ గ్యాస్ 3.48%, ఏసీసీ 3.05% తగ్గాయి. విశాల్ నిర్మితి లిమిటెడ్ షేరు ఎక్స్ఛేంజీలో నమోదైన రోజే డీలాపడింది. ఇష్యూ ధర రూ.220తో పోలిస్తే, బీఎస్ఈలో 2.27% తక్కువగా రూ.215 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. చివరకు 7.16% నష్టంతో రూ.204.25 వద్ద ముగిసింది.

మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.10.01 లక్షల కోట్లు తగ్గి రూ.460.97 లక్షల కోట్ల (4.76 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 13 పైసలు తగ్గి 96.88 వద్ద ముగిసింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 4.27% పెరిగి 104.48 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# డిపాజిట్లపై వడ్డీ రేట్లు 3 నెలల వరకు పెరగకపోవచ్చు

### వ్యవస్థలో అధిక నగదు లభ్యతే కారణం

### ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి



**ముంబయి:** బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 3 నెలల వరకు పెంచకపోవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. వ్యవస్థలో నగదు లభ్యత అధికంగా ఉన్నందున, డిపాజిట్ల సేకరణకు అధిక వడ్డీ చెల్లించేందుకు బ్యాంకులు ముందుకు రాకపోవచ్చని గురువారం ఇక్కడ అభిప్రాయపడ్డారు. కేంద్ర బ్యాంక్ రుణ రేట్లు పెంచే దిశగా తీసుకునే చర్యల వల్ల, బ్యాంకులు తమ నికర వడ్డీ మార్జిన్ల (ఎన్ఐఎం)ను 3 త్రైమాసికాల వరకు విస్తరించుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. రుణ వృద్ధి ప్రస్తుత అధిక స్థాయిల్లోనే కొనసాగితే, రుణాల జారీకి అవసరమైన నిధులను సమకూర్చుకునేందుకు కొన్ని బ్యాంకులు డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచొచ్చని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్నందున, డిపాజిటర్లకు అనుకూల వాస్తవ వడ్డీ రేటు చెల్లించాలనీ ఎస్‌బీఐ ఛైర్మన్ తెలిపారు. రుణ వృద్ధి రేటు 14-15%: ఎస్‌బీఐ రుణాల జారీలో 14-15% వృద్ధి కొనసాగొచ్చని శెట్టి అంచనా వేశారు. ఎస్‌బీఐ పరంగా చూస్తే, నామమాత్ర జీడీపీ కంటే రుణ వృద్ధి 2-3% ఎక్కువగా ఉండాలని తాము భావిస్తున్నామని వెల్లడించారు. ఇందువల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం నిలకడగా ఉంటుందని వివరించారు. ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్ల రూపంలో బ్యాంకులు సేకరించిన 133 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12.65 లక్షల కోట్లు) వచ్చే 2-3 త్రైమాసికాల్లో వినియోగంలోకి వస్తాయని తెలిపారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల పెంపు ఎన్ఐఎంలపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. కీలకరేట్లను మరో 50 బేసిస్ పాయింట్ల (మొత్తం 0.75%) మేర పెంచొచ్చని అందరూ భావిస్తున్నారని, ఈ ప్రయోజనం బ్యాంకుల ఎన్ఐఎం వృద్ధికి 2-3 త్రైమాసికాల పాటు సహకరిస్తుందని ఎస్‌బీఐ ఛైర్మన్ వెల్లడించారు.

# 25 గిగావాట్ల పవన ప్రాజెక్టులకు పునరుజ్జీవం!

చెన్నై: జీవితకాలం ముగిసే దశకు చేరుకున్న దాదాపు 25 గిగావాట్ల సామర్థ్యం ఉన్న పవన విద్యుత్ ప్రాజెక్టుల పునరుజ్జీవానికి ప్రభుత్వం వ్యూహాలు రచిస్తోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ఈ ప్లాంట్లను దశాబ్దాల కిందట, అప్పటి సాంకేతికతతో ఏర్పాటు చేశారని, వీటిని ఆధునికీకరించడం వల్ల మరింత సమర్థంగా పనిచేస్తాయని 8వ 'విండర్జీ ఇండియా 2026' సదస్సులో మంత్రి పేర్కొన్నారు. పవన విద్యుత్ సామర్థ్యంలో తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశీయంగా 59 గిగావాట్ల పవన విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉందని, 2030 కల్లా 100 గిగావాట్ల లక్ష్యాన్ని చేరే దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన అన్నారు. ఆ సమయానికి దేశీయంగా విద్యుత్ గిరాకీ గరిష్ఠంగా 459 గిగావాట్లకు చేరుతుందనే అంచనాలున్నాయి.



**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.30 | ₹ 5.32 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹ 1,59,370 | ₹ 1,73,859 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,45,000

# ఐటీ కంపెనీలకు అమెరికా షాక్..

### ఆ రెండింటినీ కలిపిచూడొద్దు:నాస్కామ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**
హెచ్-1బీ వీసా ఉద్యోగులకు గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కంపెనీలను అనుమతించే 'పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్)' నుంచి సస్పెండ్ చేస్తూ టీసీఎస్, ఇన్ఫోసిస్ సహా 8 కంపెనీలకు ట్రంప్ సర్కార్ షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై నాస్కామ్ స్పందించింది. ఇమిగ్రేషన్ (శాశ్వత నివాసం), నైపుణ్యం కలిగిన ఉద్యోగుల బదిలీని వేర్వేరుగా చూడాలని.. రెండూ భిన్నమైన విషయాలని వెల్లడించింది "పర్మ్ కార్యక్రమం కింద కొత్త దరఖాస్తులను దాఖలు చేసే వీలులేకుండా.. అమెరికాలో పనిచేస్తున్న భారత ఐటీ కంపెనీలు సహా మరికొన్నింటిపై సస్పెన్షన్ విధించింది. ఈ నిర్ణయంతో అమెరికాలో పనిచేసేందుకు వీలున్న అవకాశాలపై ప్రభావం పడుతుంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల బదిలీ రెండు వేర్వేరు విషయాలు. వాటిని ఒకే కోణంలో చూడొద్దు. ఇదే విషయాన్ని మేం ఎప్పటినుంచో చెబుతూ వస్తున్నాం. అమెరికాలో స్వల్పకాలిక నైపుణ్యాల కొరతను తీర్చడంలో హెచ్-1బీ వీసా కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో కూడా స్వల్పకాలంలో ప్రతిభావంతుల కొరత తీర్చేలా ఇది కొనసాగుతుంది.అయితే.. కొన్నేళ్లుగా భారత టెక్ కంపెనీలు హెచ్-1బీ వీసాపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకుంటున్నాయి. అదే సమయంలో స్థానికంగా నియామకాలు చేపడుతున్నాయి. స్థానికంగా ఉద్యోగాలు సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా పర్మ్ ప్రక్రియతో హెచ్-1బీ వీసాల నుంచి శాశ్వత నివాసానికి మారే ఉద్యోగుల సంఖ్య పరిమితంగానే ఉంది. భారత టెక్ కంపెనీలు 80కిపైగా దేశాల్లో స్థానిక చట్టాలకు కట్టుబడి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. యూఎస్‌లో కూడా ఈ పరిస్థితిని నిబంధనల ప్రకారం ఎదుర్కొంటాయని విశ్వసిస్తున్నాం" అని నాస్కామ్ పేర్కొంది.




# జియో 1600 శాటిలైట్‌లు.. 23 గ్రౌండ్ స్టేషన్‌లు

భూమి, సముద్ర జలాల్లో 100% కవరేజీకి ప్రణాళిక సాధారణ స్మార్ట్‌ఫోన్ నుంచి నేరుగా శాటిలైట్ కాల్స్ అంతరిక్షం నుంచి నేరుగా హై-స్పీడ్ ఇంటర్నెట్ (శాటిలైట్ ఇంటర్నెట్) సేవలు అందించేందుకు రిలయన్స్ జియో సిద్ధమవుతోంది. దిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్- 2026 పదో ఎడిషన్‌లో జియో తమ ప్రతిపాదిత అంతరిక్ష ప్రాజెక్ట్‌ను 'సావరిన్ శాటిలైట్ కనెక్టివిటీ' పేరిట గురువారం ప్రదర్శించింది. భూమికి సమీప కక్ష్య (లో-ఎర్త్ ఆర్బిట్)లో పరిభ్రమించే దాదాపు 1600 శాటిలైట్‌లతో కూడిన మెగా కాన్‌స్టెలేషన్‌ను జియో రూపొందించనుంది. జియోటెరిస్ట్రియల్ నెట్‌వర్క్‌లు (టవర్లు, కేబుళ్లు) వేయడానికి వీలులేని క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లోనూ ఈ నెట్‌వర్క్ పనిచేస్తుంది. శాటిలైట్ నెట్‌వర్క్‌ను మనదేశంలోని మౌలిక సదుపాయాలతో అనుసంధానించేందుకు దేశవ్యాప్తంగా వ్యూహాత్మకంగా 23 గ్రౌండ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. 6 లక్షల గ్రామాలకు చేరువ: దేశవ్యాప్తంగా 6 లక్షల గ్రామాలకు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందించడంతో పాటు భూమి, సముద్ర జలాల్లో 100% కవరేజీ కల్పించాలని జియో లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ లేకపోయినా, స్మార్ట్‌ఫోన్ నుంచి నేరుగా శాటిలైట్ ద్వారా ఫోన్ కాల్స్ చేసుకునే డైరెక్ట్-టూ-డివైస్ కాలింగ్ సదుపాయం ఈ ప్రాజెక్టులో ప్రధాన భాగం.

# దీర్ఘకాలిక లక్ష్యాల కోసం భారత్ అత్యంత కీలకం

### రోల్స్-రాయిస్

**ముంబయి:** దీర్ఘకాలిక లక్ష్యాల కోసం భారతదేశం తమకు అత్యంత కీలకమని బ్రిటిష్ ఏరో ఇంజిన్ తయారీ సంస్థ రోల్స్-రాయిస్ స్పష్టం చేసింది. ఇంధన భద్రత, మౌలిక సదుపాయాల వృద్ధికి మద్దతు ఇచ్చే వ్యూహాత్మక భాగస్వామిగా తన పాత్రను మరింత బలోపేతం చేసుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొంది. భారత్‌లో తొలిసారిగా తన తొలి బోర్డు సమావేశాన్ని నిర్వహించిన రోల్స్-రాయిస్, దేశంలో దశాబ్దాలుగా ఉన్న తమ భాగస్వామ్యాలు, పెరుగుతున్న ఇంజినీరింగ్ కార్యకలాపాలు, విస్తరిస్తున్న ఉత్పాదక సరఫరా వ్యవస్థ ఆధారంగా భవిష్యత్తు వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపింది. రోల్స్-రాయిస్ సీఈఓ తుఫాన్ 3 రోజుల భారత పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. రక్షణ, ఏరోస్పేస్, ఇంధన రంగాల్లో భారత ప్రాధాన్యతలకు మద్దతు ఇచ్చే అవకాశాలపై చర్చించారు. కంపెనీ చైర్‌పర్సన్ డేమ్ అనితా ఫ్రెవ్, డైరెక్టర్ల బోర్డు బెంగళూరులోని రోల్స్-రాయిస్ గ్లోబల్ కేపబిలిటీ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న సాంకేతిక నైపుణ్యాలను పరిశీలించారు.భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ కోసం స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసేలా, ముఖ్యంగా ఏఎంసీఏ (అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) ఫైటర్ జెట్ ప్రోగామ్ కోసం సరికొత్త కంబాట్ ఇంజిన్‌ను తయారు చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో రోల్స్-రాయిస్ ఆగస్టులో వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో ప్రత్యేకమైన ఏరోస్పేస్ గ్యాస్ టర్బైన్ కాంప్లెక్స్ (ఏజీటీసీ) ఏర్పాటు చేయనున్నారు. ఇది డిజైన్, డెవలప్‌మెంట్, తయారీ, టెస్టింగ్, ఉత్పత్తి వంటి అన్ని వసతులతో కూడిన పూర్తిస్థాయి స్వదేశీ ఏరో ఇంజిన్ వ్యవస్థగా పని చేస్తుంది. 2030 నాటికి భారతదేశం నుంచి సరఫరా వ్యవస్థను రెట్టింపు చేయాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం బెంగళూరులోని గ్లోబల్ కేపబిలిటీ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను మరింత విస్తరిస్తోంది. రక్షణ, ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలనే మన దేశ 'వికసిత్ భారత్' లక్ష్యాలకు భాగస్వామిగా ఉంటూ, దేశీయ పౌర విమానయాన రంగం, పరిశ్రమల వృద్ధికి మద్దతు ఇవ్వడానికి రోల్స్-రాయిస్ కట్టుబడి ఉందని సంస్థ స్పష్టం చేసింది.

# రెండు ముంబయి కంపెనీలపై అమెరికా ఆంక్షలు

**వాషింగ్టన్(జనంసాక్షి):**ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశం నుంచి చమురును వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకునేందుకు అమెరికా చర్యలు చేపట్టింది. ఇరాన్ చమురు వాణిజ్యంలో భాగమైనందుకు.. పలు కంపెనీలు, వ్యక్తులపై తాజాగా ఆంక్షలు విధించింది ఇందులో ముంబయికి చెందిన రెండు కంపెనీలతో పాటు.. ఐదుగురు భారతీయుల పేర్లు కూడా ఉన్నాయి. టెహ్రాన్ సైనిక కార్యకలాపాలపై ఆర్థిక ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఈ ఆంక్షలు విధించింది.ఇరాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి సహకరిస్తున్నారన్న ఆరోపణలపై ముంబయికి చెందిన ఎస్ఎస్‌పీఎల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సముద్ర మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లను అమెరికా విదేశాంగ శాఖ లక్ష్యంగా చేసుకుంది. రెండు కంపెనీలకు చెందిన ప్రతినిధులు ధ్వని వోరా, నిసర్గ్ వోరా, కేతన్ కోచికర్, భూపేంద్రసింగ్ సాహూ, హరిశ్యామ్ హరిహరన్‌లపై ఆంక్షలు విధించింది. మరోవైపు ఇరాన్ పెట్రోలియం ఉత్పత్తులు, వాణిజ్యానికి సంబంధించి మరో 10 సంస్థలు, ఆరుగురు వ్యక్తులు, ఐదు నౌకలపై కూడా ఆంక్షలు విధించింది. ఈ నెట్‌వర్క్ నుంచి ఇరాన్ ప్రభుత్వానికి భారీ మొత్తంలో నగదు అందుతోందని ఆరోపించింది. టెహ్రాన్ సైనిక దళాలకు నిధులు సమకూర్చేందుకు ఈ ఆదాయం కీలకంగా మారిందని పేర్కొంది.



# మాపై ఎలాంటి ప్రభావం లేదు

### గ్రీన్ కార్డ్ ప్రోగ్రామ్ సస్పెన్షన్‌పై స్పందించిన టీసీఎస్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**
అర్హులైన విదేశీ కార్మికులకు గ్రీన్‌కార్డు కోసం కంపెనీలు స్పాన్సర్ చేయడానికి వీలు కల్పించే పర్మ్ కార్యక్రమం నుంచి తమను సస్పెండ్ చేయడంపై ఐటీ దిగ్గజం టీసీఎస్ స్పందించింది ఈ నిర్ణయం తమ సంస్థకు సంబంధించిన నియామక వ్యూహాన్ని, కస్టమర్లకు అందించే సేవలపై ఎలాంటి ప్రభావం చూపదని భావిస్తున్నట్లు చెప్పింది. శుక్రవారం స్టాక్ మార్కెట్ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. గత రెండేళ్లుగా తమ పర్మ్ దరఖాస్తులు చాలా స్వల్పంగా.. సింగిల్ డిజిట్‌కే పరిమితమై ఉన్నాయని టీసీఎస్ తెలిపింది. అందుకే ఈ నిర్ణయం తమను ఎక్కువగా ప్రభావితం చేయదని చెప్పింది. అమెరికా కార్మిక శాఖ జారీ చేసిన ఆదేశాలను పాటిస్తామని చెప్పింది. అలాగే తన కంపెనీ వ్యూహాలను పునరుద్ఘాటించింది. రాబోయే ఐదేళ్లలో అమెరి కాలోనే 15,000 మంది స్థానికులను ఉద్యోగాల్లోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది.ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి ఇతర కంపెనీలు తమ హెచ్-1బీ ఉద్యోగులు తమ వద్దే ఉండేలా చూసుకునేందుకు గ్రీన్‌కార్డ్ ప్రాసెసింగ్‌పై కొంతవరకు ఆధారపడతాయి. కానీ టీసీఎస్ ఇప్పటికే స్థానికులను నేరుగా నియమించుకోవడం ప్రారంభించింది. దీంతో ఈ సస్పెన్షన్ ప్రభావం దానిపై ఎక్కువగా ఉండదని తెలుస్తోంది. హెచ్-1బీ వీసాలపై అమెరికాకు పంపడానికి బదులు కీలకమైన ప్రాజెక్ట్‌లను భారత్‌లోని తమ సెంటర్ల నుంచే నిర్వహిస్తుండటం ఇంకో కారణం.

**పెరిగిన ఉద్యోగుల సంఖ్య డివిడెండు రూ.12**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.13,884 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2025-26 ఇదే కాల లాభం రూ.12,075 కోట్లతో పోలిస్తే ఇది 15% అధికం కావడం విశేషం. 2026-27 ఏప్రిల్-జూన్ లాభం రూ.13,349 కోట్ల కంటే ఎక్కువే. కంపెనీ కార్యకలాపాల ఆదాయాలు రూ.73,188 కోట్లకు పెరిగాయి. 2025-26 ఇదేకాల ఆదాయం రూ.65,799 కోట్ల కంటే ఇది 11.22% అధికం. జూన్ త్రైమాసిక ఆదాయం రూ.72,275 కోట్లుగా నమోదైంది. ఏఐ ఆదాయాలు 3 బి. డాలర్లకు: కృత్రిమ మేధ విభాగాదాయం జూన్ త్రైమాసికంలో 2.6 బిలియన్ డాలర్లు (సుమారు రూ.25,000 కోట్లు) కాగా, సెప్టెంబరు త్రైమాసికంలో 3 బి. డాలర్ల (సుమారు రూ.28,800 కోట్ల)కు చేరిందని కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్తి సుబ్రమణియన్ పేర్కొన్నారు.మొత్తం ఆర్డర్ల విలువ జులై-సెప్టెంబరులో 9.6 బి. డాలర్లకు చేరింది. ఏప్రిల్-జూన్‌లో ఇది 9.5 బి. డాలర్లుగా ఉంది. నికరంగా 4258 ఉద్యోగులు జత: గత 3 నెలల్లో నికరంగా 4,258 మంది ఉద్యోగులను కంపెనీ జత చేసుకుంది. దీంతో సెప్టెంబరు చివరకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,98,056కు చేరుకుంది. ఐటీ సిబ్బంది వలసల రేటు 13.3 శాతంగా నమోదైంది. గిరాకీని దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేపడతామని, నియామక ప్రక్రియ కొనసాగిస్తామని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ అధికారి సుదీప్ కున్నుమాల్ పేర్కొన్నారు. తొలి త్రైమాసికంలో 14,000 మందిని, రెండో త్రైమాసికంలో 10,000 మంది ఫ్రెషర్లను తీసుకున్నట్లు వివరించారు.

ఏ విభాగంలో ఎంత వృద్ధి:ఇంధన, వనరులు, యుటిలిటీ వ్యాపార ఆదాయాలు 5.7% పెరిగాయి. కన్జ్యూమర్ వ్యాపారం 1% తగ్గింది. అతిపెద్ద మార్కెట్ అయిన ఉత్తర అమెరికా ఆదాయాల్లో 1.5% వృద్ధి లభించింది. భారత్‌లో ఆదాయాలు 6% పెరగడం విశేషం. ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండును కంపెనీ బోర్డు సిఫారసు చేసింది. ఇందుకు రికార్డు తేదీ ఈనెల 14.ఫలితాలు వెలువడడానికి ముందు బీఎస్ఈలో టీసీఎస్ షేరు 0.42% తగ్గి రూ.2075.25 వద్ద స్థిరపడింది.

# ఫార్మా అనైతిక మార్కెటింగ్ ధోరణులపై కమిటీ

### కేంద్రానికి సుప్రీం ఆదేశాలు

దిల్లీ: ఫార్మా మార్కెటింగ్ ధోరణుల్లో అనైతికతకు సంబంధించిన అంశాలను విస్తృత స్థాయిలో పరిశీలించడానికి రెండు వారాల్లోగా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీ తొలి సమావేశం జరిగిన రెండు నెలల్లోగా కేంద్రానికి తన సిఫారసులు సమర్పించాలని స్పష్టం చేసింది. అంతకు ముందు పిటిషనర్లతో ఈ కమిటీ చర్చలు జరపాలనీ తెలిపింది. 'ఫార్మా కంపెనీల మార్కెటింగ్, ప్రచార ధోరణుల్లో అనైతికత పెరిగిపోతోందని' ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ ప్రాక్టీషనర్ల (డాక్టర్ల)కు ప్రత్యక్షంగా, పరోక్షంగా నగదు ప్రయోజనాలు, బహుమతులు, ఆతిథ్యం, ప్రాయోజిత ప్రయాణాలు, వినోదం, ఇతరత్రాలను ఇవ్వడం ద్వారా వారి డ్రగ్ ప్రిస్క్రిప్షన్‌పై ప్రభావం చూపుతున్నారన్నది ఆరోపణ. ఆర్టికల్స్ 32, 142 కింద తమ అధికారాలను వినియోగిస్తున్నామని కోర్టు తెలిపింది. ఆరోగ్య హక్కు(ఆర్టికల్ 21) కింద పరిశ్రమ ప్రయోజనాలను, నిబంధనలను సమతౌల్యం చేస్తూ ప్రస్తుత నియమావళి, పర్యవేక్షణ వ్యవస్థల సమర్థతను ఆ కమిటీ మదించాలని ధర్మాసనం పేర్కొంది. నిబంధనల అమలుకు సంబంధించిన అఫిడవిట్‌ను దాఖలు చేయాలనీ ఆదేశాలు జారీ చేసింది.

# టీచర్లకు బిగ్ షాక్..





- ఎఫ్ఆర్ఎస్ హాజరు లేకుంటే జీతానికి బ్రేక్!
- జిల్లాలో 125 మంది ఉపాధ్యాయులకు షోకాజ్‌నోటీసులు..
- ఎంఈఓలపై కలెక్టర్ అసంతృప్తి

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 9 (జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరు నమోదుపై సంగారెడ్డి జిల్లా యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధమైంది. ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్)లో హాజరు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గత నెల రోజులుగా హాజరు నమోదులో లోపాలు గుర్తించిన నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తీవ్రంగా స్పందించారు.

**హాజరు ఆధారంగానే జీతాలు..**
పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదైన హాజరును ప్రామాణికంగా తీసుకొని ఉపాధ్యాయుల జీతాల విడుదల ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో హాజరు నమోదు చేయని ఉపాధ్యాయుల వేతనాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే సాంకేతిక సమస్యల కారణంగా హాజరు నమోదు కాని సందర్భాలను కూడా పరిశీలించాల్సి ఉంది.

**వివరణ ఇవ్వాలని ఆదేశాలు..**
హాజరు నమోదు చేయకపోవడానికి గల కారణాలను ఆధారాలతో సహా వివరించాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వివరణలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. విధులకు సమయానికి హాజరై ఎఫ్ఆర్ఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

**ఎంఈఓలపై కలెక్టర్ అసంతృప్తి...**
ఉపాధ్యాయుల హాజరు నమోదులో లోపాలు కొనసాగుతున్నా మండల విద్యాధికారులు (ఎంఈఓలు) పర్యవేక్షణ చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 8న కలెక్టరేట్‌లో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో పాఠశాలలకు ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వచ్చి వెళ్లడంపై ప్రశ్నించారు. మునిపల్లి మండల విద్యాధికారి భీమ్‌సింగ్‌ను పలుమార్లు ప్రశ్నించినట్లు తెలిసింది.

**బోధనా ప్రమాణాలపై పరిశీలన..**
ఉపాధ్యాయుల హాజరుతో పాటు తరగతి గదుల్లో బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిలను కూడా నిరంతరం పరిశీలిస్తామని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణను పెంపొందించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. తాజా చర్యలతో ఉపాధ్యాయుల హాజరు, సమయపాలనపై పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం కానుంది.

**ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక నిఘా...**
ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఉపాధ్యాయుల హాజరు, సమయపాలనపై జిల్లా విద్యాశాఖ అధికారిని రోహిణి ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. విధులకు ఆలస్యంగా హాజరయ్యే ఉపాధ్యాయులతోపాటు, పాఠశాల ఆవరణలో కాకుండా ఇతర ప్రాంతాల్లో హాజరు నమోదు చేస్తున్న వారిపైనా నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, తనిఖీల సమయంలో విధులకు గైర్హాజరైనట్లు గుర్తించిన ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

**సమయపాలనపై నిరంతర పర్యవేక్షణ...**
ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదులో సమయపాలన పాటించని నేపథ్యంలో గత నెలలో మునిపల్లి మండలంలోని ఓ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారిని, విధుల నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించి ఆ పాఠశాలలోని ముగ్గురు ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేసింది. ఇకపై కూడా ఎఫ్ఆర్ఎస్ ఆధారంగా ఉపాధ్యాయుల హాజరు, సమయపాలనపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి స్పష్టం చేసినట్లు సమాచారం.

**జిల్లావ్యాప్తంగా 125 మంది ఉపాధ్యాయులకు నోటీసులు..**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 125 మంది ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. జిల్లాలో అందరికంటే ఎక్కువ నోటీసులు అందుకున్న ఉపాధ్యాయులు జహీరాబాద్ 22, రామచంద్రపురం 18, సదాశివపేట 15, మునిపల్లి 11, నారాయణఖేడ్ 10 మంది ఉన్నారు.. వీరితోపాటు అమీన్పూర్ 3, చౌటకూర్ 3, హత్నూర్ 7, ఝరాసంగం 1, జిన్నారం 4, కంది 1, కోహీర్ 1, కొండాపూర్ 9, మనూర్ 4, నాగిల్గిద్ద 3, నిజాంపేట్ 2, న్యాల్కల్ 7, పటాన్చెరు 7, పుల్కల్ 5, రాయికోడ్ 3, సంగారెడ్డి 2, సిర్గాపూర్ 3 వట్పల్లి 6 మంది ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది.

# దివ్యశక్తి కంపెనీ, మట్టి మాఫియాపై చర్యలు మాఫీ!



- ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ
- విష వ్యర్థాలను కుమ్మరిస్తున్నా కంపెనీ యాజమాన్యంపై అధికారుల 'జాలి'
- చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తాం: కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్

**కొందుర్గు, అక్టోబర్ 9 (జనం సాక్షి):** మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ, పర్యావరణాన్ని నిలువునా పాతర వేస్తున్న అక్రమార్కులపై అధికారులు కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందుర్గు మండల కేంద్రంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సమీపంలో సర్వే నంబర్ 109 లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని మట్టి మాఫియా యథేచ్ఛగా దోచేస్తోంది. రాత్రి పగలు తేడా లేకుండా వందల సంఖ్యలో టిప్పర్లతో మట్టిని తవ్వి అమ్ముకుంటున్నా, అక్రమంగా ప్రభుత్వ భూమిలో మట్టి తీయడం ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు ఒక్క వాహనాన్ని కూడా అధికారులు సీజ్ చేయకపోవడం గమనార్హం. మట్టి మాఫియా తవ్విన భారీ గుంతలను ఆసరాగా చేసుకొని, కొందుర్గులో కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన దివ్యశక్తి పేపర్ కంపెనీ తమ ప్రమాదకరమైన రసాయన విష వ్యర్థాలను అర్ధరాత్రి వేళల్లో ఈ ప్రభుత్వ


సర్కారు భూమిలో 'దివ్యశక్తి' కంపెనీ విష కాలుష్యం..!

భూమిలోనే కుమ్మరిస్తోంది. ఈ వ్యవహారంపై స్థానికంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నప్పటికీ, రెవెన్యూ శాఖ అధికారులు సదరు కంపెనీపై గాని, మట్టి మాఫియాపై గాని ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాలుష్యానికి కారణమైన దివ్యశక్తి పేపర్ కంపెనీ యాజమాన్యంపై అధికారులు తీవ్రమైన జాలి చూపిస్తున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకోకుండా.. ఇక్కడున్న వ్యర్థాలను రహస్యంగా వేరే చోటికి తరలించుకోవాలని అధికారులే స్వయంగా కంపెనీకి సలహాలు ఇచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కరెంటు కోతలతో ఎండుతున్న పంటలు.. రైతుల గగ్గోలు

- నీళ్లున్నా పంటలకు అందని తడి..
- వ్యవసాయానికి 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతుల డిమాండ్



**ఇల్లందకుంట, అక్టోబర్ 9 (జనం సాక్షి):** విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని, బావుల్లో నీరు ఉన్నా పంటలకు పారించలేని దుస్థితి నెలకొందని ఇల్లంతకుంట మండలం మల్రివానిపల్లి గ్రామానికి చెందిన రైతు ఏనుగు గోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులకు తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 18 గంటల పాటు విద్యుత్ సరఫరా జరిగేదని, ప్రస్తుతం కరెంటు కోతల కారణంగా సాగు చేయడం కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే, వాటికి నీరు అందించేందుకు విద్యుత్ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు సరిగా కురవక వరి పంటలు దెబ్బతింటుండగా, మరోవైపు బావుల్లో ఉన్న నీటిని వినియోగించుకునేందుకు కూడా కరెంటు అందడం లేదన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తే సరైన స్పందన లభించడం లేదని వాపోయారు. రైతు కంట కన్నీరు ఆ రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని పేర్కొన్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే స్పందించాలని గోపాల్‌రెడ్డి కోరారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను కనీసం 18 గంటల పాటు, ముఖ్యంగా పగటిపూట నిరంతరాయంగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం, విద్యుత్ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌కు దోపిడి మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు

- కాంగ్రెస్‌కు దోపిడి మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదు..!
- కళ్లు తెరిచి కరెంటు..నీళ్లు ఇవ్వకపోతే సబ్‌స్టేషన్‌లు ముట్టడిస్తం
- పంటలను కాపాడకపోతే కళ్ల ముందే ప్రాణాలు పోయేలా ఉన్నయ్
- రైతులను కాపాడే వరకు విశ్రమించకుండా పోరాటం చేస్తం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, అక్టోబర్ 09, (జనంసాక్షి) :** కాంగ్రెస్‌కు దోపిడి మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని, కళ్లు తెరిచి కరెంటు..నీళ్లు ఇవ్వకపోతే సబ్‌స్టేషన్‌లు ముట్టడిస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హెచ్చరించారు. పంటలను కాపాడకపోతే కళ్ల ముందే ప్రాణాలు పోయేలా ఉన్నాయని, రైతులను కాపాడే వరకు విశ్రమించకుండా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలు, ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్న క్రమంలో రైతులతో కలిసి శుక్రవారం మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని మంథని కాటారం ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సుమారు గంట పాటు రాస్తారోకో చేపట్టడంతో కిలోమీటరు పొడవునా వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నినాదాలు మార్మోగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పంటల సాగుకు పెట్టుబడులు పెట్టామని, వరిపంట పొట్టదశకు వచ్చిన క్రమంలో కరెంటు లేక నీళ్లు పారక పంటలు ఎండిపోవడంతో ప్రజలు, రైతులు విజ్ఞప్తి చేయడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కరెంటు లేక బోర్లు పని చేయక కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు పంటలు కాపాడకపోతే కళ్ల ముందే రైతులు ప్రాణాలు పోయేలా ఉన్నాయని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురిస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈనాడు రైతుల కోరిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎర్రటి ఎండలో రైతుల కోసం నిలబడ్డారని అన్నారు. కరెంటు నీళ్లు ఇవ్వమంటే ఏవో సాకులు చెప్పవద్దని, ఎల్‌నినో ప్రభావం ఉంటుందని రెండేళ్ల ముందే వాతావరణశాఖ హెచ్చరించిందని, కరెంటుకు డిమాండ్ ఉంటుందని తెలిసినా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, పాలకులు కళ్లు తెరిచి వ్యవసాయానికి సరిపడా కరెంటు ఇవ్వాలని, ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల కష్టాలు తీర్చకపోతే సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇది ప్రజలు, రైతుల ఆందోళన, ఆవేదన అని గమనించి వెంటనే కరెంటు, నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# అగ్నికి ఆహుతైన ట్రాన్స్ఫార్మర్

**గాంధారి, అక్టోబర్ 9 జనంసాక్షి :** తీవ్రమైన ఎండవేడికి ట్రాన్స్ఫార్మర్ ఖాళీ దాదాపు లక్ష రూపాయలు నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని వండ్రికల్ క్యాంప్ నందుగల ప్రకాష్ అనే రైతు పొలంలో మధ్యాహ్నం అకస్మాత్తుగా ట్రాన్స్ఫర్ నుండి పొగలుగా మొదలై ఒక్కసారిగా అగ్గిమంటలు చెలరేగి ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని. లైన్మెన్ అమానుల్లా తెలిపిన వేళల ప్రకారం మధ్యాహ్నం కూడా తీవ్ర వేడితో ట్రాన్స్ఫార్మర్ లోపల నుండి బయటకు ఒక్క ఆయిల్ చుక్క బయటకు వచ్చిన స్పార్కు జరిగి వెంటనే క్షణాల్లో ఇలా వంటలు వ్యాపిస్తాయని అప్పటికి మంటలు ఆపడానికి తీవ్ర ప్రయత్నం చేసిన జరగాల్సిన నష్టం జరిగిందని దాదాపు లక్ష రూపాయల వరకు ట్రాన్స్ఫార్మర్ నియంత్రిక కరెంట్ పోల్ పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నించి మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు.

# షార్ట్ సర్క్యూట్ ప్రమాదం

## చికిత్స పొందుతూ తండ్రీ కొడుకుల మృతి

- పూలాంగ్ ప్రాంతంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం మిన్నంటిన విషాదం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనం సాక్షి:** నగరంలోని పూలాంగ్ ప్రాంతం సమీపంలోని హనుమాన్ నగర్‌లో ఇటీవల చోటు చేసుకున్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం విషాదాంతమైంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తండ్రీ కొడుకులు చికిత్స పొందుతూ (నేడు) శుక్రవారం ఉదయం మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబంలో విషాదఛాయలు అలుముకోగా, స్థానికంగా ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. గత నెల 28వ తేదీ ఉదయం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంట్లోని వస్తువులకు మంటలు అంటుకోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన తండ్రి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఇంట్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇంటి నుంచి దట్టమైన పొగలు, మంటలు వెలువడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. తీవ్ర గాయాలపాలైన తండ్రీ కొడుకులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తండ్రీ కొడుకులకు తొలుత నిజామాబాద్‌లో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఇద్దరూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. వారిని కాపాడేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



**నిజామాబాద్ /ఇందల్వాయి, అక్టోబర్ 9 జనం సాక్షి:** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి అప్పుల ఊబిలో కూరుకు పోయిన ఓ యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇందల్వాయి మండలం గంగారాం తండాకు చెందిన పర్లి కొంద రఘు (29) ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా భారీగా అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆన్‌లై న్ బెట్టింగ్ యువత జీవితాలను ఎలా ఛిన్నాభిన్నం చేస్తోందో ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది.

# విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి





- వైద్య కళాశాల భవనాలు పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 09 (జనం సాక్షి);** వైద్య కళాశాల భవన నిర్మాణ పనులతోపాటు బాలుర, బాలికల హాస్టళ్లు, మెస్ తదితర నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, బాలుర, బాలికల వసతి గృహాలు, తదితర నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణాల పురోగతిని, ఇంకా చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ ఆరా తీశారు. బాలికల వసతి గృహం పనులు పూర్తయ్యాయని, కాంపౌండ్ వాల్ కూడా నిర్మించడం జరిగిందని, బాలుర వసతి గృహం త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రణాళికాబద్ధంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ భవనాలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, పనుల పురోగతిని అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇట్టి పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ బీమ్లా నాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ ఉన్నారు.

**బ్రిడ్జి నిర్మాణ పనులో మరింత వేగం పెంచాలి**
**గంభీరావుపేట :** గంభీరావు పేట – లింగన్నపేట మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశి ంచారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో గంభీరావు పేట – లింగన్నపేట మధ్య హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. 160 మీటర్ల మేర బ్రిడ్జి, రెండు వైపులా కలిపి 300 మీటర్ల మేర అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. వారం రోజుల్లో బ్రిడ్జి పక్క నుంచి అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి రాకపోకలు పునరుద్ధరించాలని సూచించారు. ఆర్అండ్‌బీ అధికారులు పనులను పరిశీలించాలని ఆదేశించారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డీఈ శాంతయ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ వైద్యుల పేరుతో ఆర్ఎంపీ చెలామణి

- చెంగిచెర్ల ఎస్ఎల్ఎన్ఎస్ క్లినిక్‌లో బాలుడి మృతి
- జ్వరం చికిత్సకు వెళ్లిన 14 ఏళ్ల అనురుషిక్ మృత్యువాత
- ఇంజక్షన్ వికటించిందని కుటుంబ సభ్యుల ఆరోపణ
- క్లినిక్ మూసివేసి పారిపోయినట్లు స్థానికుల వెల్లడి
- ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు








**బోడుప్పల్–జనంసాక్షి :** జ్వరం వస్తే వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లిన ఓ బాలుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిన ఈ ఘటన చెంగిచెర్లలో తీవ్ర కలకలం రేపింది.ఎంబీబీఎస్ వైద్యుల పేర్లను ఉపయోగిస్తూ ఆర్ఎంపీ వైద్యం చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో 14 ఏళ్ల బాలుడు అనురుషిక్ మృతి చెందడం స్థానికంగా ఆందోళనకు దారితీసింది.బాలుడికి అందించిన చికిత్స,ఇంజక్షన్ వివరాలు క్లినిక్‌లో వైద్య సేవలు నిర్వహిస్తున్న వ్యక్తి అర్హతలపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**జ్వరం చికిత్సకు వెళ్లి.. మృత్యువాత..!**
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మాత అరవింద కాలనీలో నివాసం ఉంటున్న సత్యనారాయణ కుమారుడు అనురుషిక్ (14) జ్వరంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు క్రాంతికాలనీ చెంగిచెర్లలో ఉన్న ఎస్ఎల్ఎన్ఎస్ క్లినిక్‌కు తీసుకెళ్లారు.అక్కడ పిల్లల వైద్యుడిగా పేర్కొంటున్న వినీత్ రెడ్డి పేరుతో వైద్య సేవలు అందుతున్నాయని,అదే క్లినిక్‌లో సాయి క్రిష్ణ అనే వ్యక్తి బాలుడికి చికిత్స చేసి ఇంజక్షన్ ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.దీంతో సదరు వ్యక్తే క్యాబ్ బుక్ చేసి బాలుడిని మేడిపల్లిలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.అయితే బాలుడు ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందినట్లు తెలిసింది.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బాలుడికి ఏ మందులు ఇచ్చారు? ఏ ఇంజక్షన్ వేశారు? చికిత్స అందించిన వ్యక్తికి వైద్య అర్హతలు ఉన్నాయా? అనే అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.పోస్టుమార్టం నివేదిక, వైద్య రికార్డులు,సంబంధిత నిపుణుల పరిశీలన ఆధారంగానే బాలుడి మృతికి ఖచ్చితమైన కారణం వెల్లడికావాల్సి ఉంది.

**క్లినిక్‌కు తాళం వేసి పరార్..స్థానికుల ఆగ్రహం.!**
బాలుడి మృతి విషయం తెలుసుకున్న స్థానికులు క్లినిక్ వద్దకు చేరుకునేలోపే సాయి క్రిష్ణ షట్టర్‌కు తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో వారి అనుమానాలు మరింత పెరిగాయి.ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్లినిక్ నిర్వహణ, వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తుల అర్హతలు, మందులు మరియు ఇంజక్షన్ల వినియోగంపై తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఎంబీబీఎస్ పేర్ల మాటున ఆర్ఎంపీ వైద్యమా?**
ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన చోట అర్హతలేని వ్యక్తులు చికిత్స అందిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.ఎంబీబీఎస్ వైద్యుల పేర్లను క్లినిక్ బోర్డులపై ప్రదర్శిస్తూ,వాస్తవంగా ఎవరు వైద్యం అందిస్తున్నారనే విషయా న్ని రోగులకు స్పష్టంగా తెలియజేయకపోతే ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కేవలం పైపై తనిఖీలకే పరిమితం కాకుండా క్లినిక్‌లలో వైద్య సేవలు అందిస్తున్న వారి అర్హతలు, రిజిస్ట్రేషన్లు,చికిత్సా విధానాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు.

**శోకసంద్రంలో కుటుంబం.. న్యాయం చేయాలని వేడుకోలు**
కళ్లముందే ఎదిగిన కుమారుడు ప్రాణాలు కోల్పోవడంతో సత్యనారాయణ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. చిన్నపాటి జ్వరంతో బాధపడుతున్న బాలుడు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటుగా మారింది. అనురుషిక్ మృతికి దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాత విచారణ జరిపి,బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు : బాలుడి మృతి ఘటనపై ఆర్ఎంపీ వైద్యుడు సాయి కృష్ణపై మేడిపల్లి ఎస్ఐ ఉదయ్ భాస్కర్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.పోస్టుమార్టం నివేదిక అనంతరం బాలుడి మృతికి గలకారణాలపై మరింత స్పష్టతవచ్చే అవకాశం ఉంది.

# హైటెక్ నగరం.. లోటెక్ వసతులు

## ఆదిభట్లలో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

- రోడ్లపైనే పారుతున్న మురుగునీరు
- కుంటలను తలపిస్తున్న టీసీఎస్ రోడ్డు..
- తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు,
- దుర్గంధంలో స్థానికుల గృహవినిగదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగంపై ప్రజాగ్రహం



**రంగారెడ్డి, అక్టోబర్ 9 (జనంసాక్షి):**

*హైటెక్ నగరంగా రూపాంతరం చెందుతోందని గొప్పలు చెప్పుకుంటున్న ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో కనీస వసతులు మృగ్యమౌతున్నాయి. అభివృద్ధి పేరుతో సాగుతున్న నిర్మాణాల జోరుకు తగినట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఫలితంగా ప్రధాన రోడ్లపై మురుగునీరు పారుతూ, ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.*

**విచ్చలవిడి నిర్మాణాలు.. సరిపోని పైప్‌లైన్లు..**

ఆదిభట్ల ప్రాంతంలో ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండానే అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ప్రైవేట్ హాస్టళ్లు, పీజీ హాస్టళ్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. వందలాది కుటుంబాలు, వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు నివసిస్తున్న ఈ ప్రాంతంలో అందుకు తగినట్టుగా డ్రైనేజీ వ్యవస్థను మాత్రం మెరుగుపరచలేదు. ఉన్న పాత పైప్‌లైన్లు క్యూసెక్కుల కొద్దీ వెలువడుతున్న మురుగు నీటి ఉధృతిని తట్టుకోలేకపోతున్నాయి. ఫలితంగా మ్యాన్ హోల్స్ నిండిపోయి ఎక్కడికక్కడ మురుగు నీరు రోడ్లపైకి ఉప్పొంగుతోంది.

**కుంటలను తలపిస్తున్న టీసీఎస్ రోడ్డు..**

ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, స్థానికులు నిత్యం రాకపోకలు సాగించే ప్రముఖ టీసీఎస్ రోడ్డు డ్రైనేజీ నీటితో పూర్తిగా దెబ్బతిన్నది. రోడ్డుపైనే మురుగు పారుతుండటంతో రోడ్డు కాస్తా ఒక కుంటను తలపిస్తోంది. ముక్కుపుటలు అదిరేలా వస్తున్న దుర్వాసనతో అటువైపు నడిచి వెళ్లాలన్నా, వాహనాలపై ప్రయాణించాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక సమస్యకు తోడుగా, తెలంగాణ చాయ్ హోటల్ యజమాని రోడ్డుపై పోసిన మట్టి దిబ్బలు వాహనదారులకు మరింత శాపంగా మారాయి. మురుగు నీరు ప్రవాహం తమ హోటల్ వైపు రాకుండా దారికి అడ్డంగా మట్టి కట్ట పోయడంతో మరింత మడుగు ఏర్పడింది. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరిగేలా పరిస్థితి తయారైంది.

**బుట్టదాఖలవుతున్న వినతులు..**

ఈ దుస్థితిపై స్థానికులు, వ్యాపారులు, వాహనదారులు ఎన్నోసార్లు అధికారు లకు మొరపెట్టుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థను విస్తరించాలని, పైప్‌లైన్లను పెంచాలని చేస్తున్న వినతులు అధికారుల టేబుళ్లపైనే ఉండిపోయి బుట్టదాఖ లవుతున్నాయి. ప్రజలు పడుతున్న నరకయాతనపై జోనల్ కమిషనర్ సత్యనారాయణ ఇప్పటికైనా దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి కంటికి కనుచూపు మేరలో కూడా కనిపించని అధికారులను తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కనిపించని జోనల్ కమిషనర్..**

హైటెక్ నగరంగా చెప్పుకుంటున్న ఆదిభట్లలో లోటెక్ వసతులతో ప్రజలు పడుతున్న ఈ దుస్థితిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. గత రెండు నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్న జోనల్ కమిషనర్ కు ఫిర్యాదులు వచ్చి పడుతున్నాయి. కానీ, ఆదిభట్ల సర్కిల్ లో బాధ్యత వహిస్తున్న జోనల్ కమిషనర్ సత్యనారాయణ ఇప్పటి వరకు పర్యటించక పోవడం పట్ల ప్రజల మండి పడుతున్నారు. అందుకు సంబంధించిన వివరణ కోసం జోనల్ కమిషనర్ సత్యనారాయణను ఫోన్ సంప్రదించేందుకు"జనంసాక్షి" ప్రయత్నించగా ఆయన ఫోన్ కు రెస్పాండ్ కాలేదు.

**వెంటనే చర్యలు చేపట్టాలి**

పల్లె గోపాల్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు

ఆదిభట్ల వెలసిన నిర్మాణాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి. అనుమతులు తీసుకున్న తర్వాత నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఒక అనుగుణంగా జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు వసతులు కల్పించడం లేదు కనీసం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే పరిస్థితి లేకపోతే ప్రజలు ఎలా జీవిస్తారు. ఉదయం సాయంత్రం వేళల్లో అటువైపు వెళ్లాలంటేనే భయం వేస్తుంది. వందలాది కుటుంబాలు, వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు నివసిస్తున్న ఈ ప్రాంతంలో అందుకు తగినట్టుగా డ్రైనేజీ వ్యవస్థను మాత్రం మెరుగుపరచలేదు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ స్పందించాలి.

# కీలక అంశాలపై ముగిసిన అధ్యయనం

- స్పీకర్ బృందం యూరప్ స్టడీ టూర్ విజయవంతం
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి నేతలు, అభిమానుల ఘన స్వాగతం




**హైదరాబాద్, అక్టోబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ యూరప్ పర్యటన విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఆధ్వర్యంలో చేపట్టిన స్టడీ టూర్ ను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం ఉదయం 9 గంటలకు శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కి వికారాబాద్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. యూరప్ పర్యటనలో భాగంగా జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ దేశాల్లో పలు అధ్యయన కార్యక్రమాల్లో స్పీకర్ బృందం పాల్గొంది. స్టడీ టూర్ లో భాగంగా ఆయా దేశాల పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, చట్టాల రూపకల్పన విధానాలు, శాసనసభల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం,

చట్టాల రూపకల్పన విధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు వంటి అనేక కీలక అంశాలపై స్పీకర్ బృందం అధ్యయనం చేసింది. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి స్పీకర్ బృందం యూరప్ పర్యటనలో విదేశీ ప్రతినిధులకు, పెట్టుబడిదారులకు వివరించింది. ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న సహాయ, సహకారాలు, భద్రత, పారదర్శక విధానాల గురించి వివరించి, వారిలో భరోసా కల్పించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా చేపట్టిన యూరప్ పర్యటన విజయవంతమైందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. స్పీకర్ తో పాటు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, శాసనమండలి కార్యదర్శి నరసింహాచార్యులు కూడా విదేశీ పర్యటన పూర్తి చేసుకుని, హైదరాబాద్ కు చేరుకున్నారు. వీరందరికీ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా స్పీకర్ ప్రసాద్ కుమార్ చేపట్టే కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.

## మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి**



**హైదరాబాద్, అక్టోబర్ 9 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆమె హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని గద్వాల విజయలక్ష్మి ఆకాంక్షించారు.

## స్కూల్ యూనిఫాం కుట్టుపనిలో అన్యాయం

**వికారాబాద్ కలెక్టర్‌కు ధారూర్ మహిళా టైలర్ల ఫిర్యాదు.**

**ధారూర్ అక్టోబర్ 09(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంల కుట్టుపని కేటాయింపుల్లో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని వికారాబాద్ జిల్లా ధారూర్ మండలానికి చెందిన మహిళా టైలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆర్డర్ల కేటాయింపులో ఏకపక్ష వైఖరి గత మూడేళ్లుగా తాము ధారూర్ మండలంలో స్కూల్ యూనిఫాంలను కుడుతున్నామని మహిళలు తెలిపారు.ఈ సంవత్సరం మొదటి విడత పని అందరికీ లభించినప్పటికీ,రెండవ విడత యూనిఫాంల కుట్టుపనిని ఐకేపీ ఏపీఎం మంజుల నిబంధనలకు విరుద్ధంగా ఒకే ఒక్కరికే అలీమా బేగం కేటాయించారని ఆరోపించారు.40-45 మంది ఉపాధికి గండి ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రతి మహిళా టైలర్‌కు పని విభజించి ఇవ్వాల్సి ఉండగా,ఏపీఎం ఇష్టారాజ్యంగా ప్రవర్తించి ఒక్కరికే ఆర్డర్ ఇవ్వడం వల్ల సుమారు 40 నుండి 45 మంది మహిళా టైలర్లు తమ జీవనోపాధిని కోల్పోయారని వారు వాపోయారు.గత మూడేళ్లుగా సీనియర్ టైలర్లుగా కటింగ్,స్టిచింగ్ పనులు చేస్తున్న తమకు పని లేకుండా చేసి అన్యాయం చేశారని తెలిపారు.న్యాయం చేయాలని విజ్ఞప్తిఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి,తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని ధారూర్ గ్రామానికి చెందిన కె. అంజిలి,జి.సావిత్రి, జి. శ్రీదేవి, ప్రసన్న, జ్యోతి, పల్లవి, భవాని, అనీసా బేగం తదితర టైలర్లు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్‌లో తొలగించిన ఓటర్ల పేర్లను పునః పరిశీలించాలి

**అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలి : మహేష్ యాదవ్**



హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 09 (జనం సాక్షి) : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎస్ఐఆర్(ఎస్ఐఆర్)లో వివిధ కారణాలతో తొలగించిన ఓటర్ల పేర్లను క్షుణ్ణంగా పునఃపరిశీలించి, అర్హులైన వారి పేర్లను తిరిగి జాబితాలో చేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ అధికారులను కోరారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ సర్కిల్ - 36 డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ప్రతి పేరును సంబంధిత రికార్డుల ఆధారంగా సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మహేష్ యాదవ్ పేర్కొన్నారు. తొలగించిన పేర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరారు. అలాగే, ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పునః పరిశీలన ప్రక్రియలో పారదర్శకత పాటించడంతోపాటు, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని అధికారులను కోరారు. అర్హులైన ప్రతి ఓటరుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు దక్కేలా అధికారులు స్పందించి, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు మధుకర్ యాదవ్, కరుణాకర్, నాని పాల్గొన్నారు.

### ట్రినిటీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో

# కన్నులపండువగా బతుకమ్మ సంబరాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి - డైరెక్టర్ మమత రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** కరీంనగర్‌లోని వావిలాల పల్లిలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ ట్రినిటీ జూనియర్ కళాశాల (బాలికల) ప్రాంగణంలోని ప్రైమ్ గ్రౌండ్‌లో శుక్రవారం రోజున బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, సంస్కృతీ సాంప్రదాయాల కలబోతగా జరిగాయి. తెలంగాణ మట్టి వాసనను, పల్లె అందాలను, ప్రకృతి విశిష్టతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ సంబరాలు మైదానమంతా పండుగ వాతావరణాన్ని నింపాయి. విద్యార్థినులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ప్రైమ్ గ్రౌండ్ అంతా ఒక సుందర వనంగా మారింది.

ఈ మహోత్సవానికి కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ దాసరి మమత రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ప్రసంగిస్తూ... "తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, మన సాంస్కృతిక మూలాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమైన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని, ఉద్దేశాన్ని నేటి యువతరం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. విద్యార్థినులకు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా, మన సాంప్రదాయ విలువలను సగర్వంగా ముందుకు తీసుకెళ్లేలా తీర్చిదిద్దడానికే కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు పట్టువస్త్రాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి పూల బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ, కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలతో మైదానాన్ని మారుమోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని మహోజ్వలంగా ముగించారు. చివరగా నిమజ్జన కార్యక్రమంతో ఈ వేడుకలు దిగ్విజయంగా ముగిశాయి.

### పారమిత హెరిటేజ్ సిబియస్‌సి

## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 09 (జనంసాక్షి) :** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం,బతుకమ్మ పాటలు, సాంప్రదాయక వంటకాల పోటీలను నిర్వహించి, ఉత్తమ ఎంపికలకు బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు, ఉపాధ్యాయినులు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాద్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

**శంషాబాద్,అక్టోబర్9(జనంసాక్షి) :** పెద్ద షాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్కుడ గ్రామానికి చెందిన కమ్మరి హరీష్ చారి (31) మృతి చెందాడు. ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి వివరాల ప్రకారం.. గురువారం రాత్రి స్నేహితుడిని సుల్తాన్‌పల్లిలో దింపి బైక్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా, బురాన్ ఫామ్‌హౌస్ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కన పడిపోయాడు. ఈ క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి రాములు చారి ఫిర్యాదు మేరకు శుక్రవారం ఉదయం సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పెద్ద షాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాతృభూమి-జీబీ గ్రూప్ సంయుక్తంగా 'లేక్ వ్యూ విల్లాస్' ప్రారంభం

- అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాజెక్టు
- ప్రకృతికి దగ్గరగా, కాలుష్య రహిత వాతావరణంలో విల్లాల నిర్మాణం




హైదరాబాద్, అక్టోబర్ 9 (జనంసాక్షి): రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయతకు ప్రాధాన్యమిస్తూ మాతృభూమి, జీబీ గ్రూప్ సంయుక్తంగా రూపొందించిన మాతృభూమి లేక్ వ్యూ విల్లాస్ నూతన ప్రాజెక్టును అమీర్‌పేటలోని జీబీ గ్రూప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాతృభూమి సీఎండీ యాదగిరి రెడ్డి, జీబీ గ్రూప్ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రాజెక్టు ప్రత్యేకతలను ఛానల్ పార్ట్‌నర్లకు వివరించారు.

ప్రకృతికి దగ్గరగా, కాలుష్య రహిత వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ విల్లా ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'బలమైన భాగస్వామ్యాలు మెరుగైన రేపటిని సృష్టిస్తాయి' అనే నినాదంతో వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. విల్లాల నిర్మాణానికి అనువైన అన్ని రకాల హెచ్ఎండీఏ/డీటీసీపీ అనుమతులతో ప్రాజెక్టును రూపొందించినట్లు వెల్లడించారు. ప్రధాన రహదారికి సమీపంలో, ప్రముఖ పాఠశాలలు, ఆసుపత్రులకు అందుబాటులో ఉండటంతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ప్రాజెక్టు ఉండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. విశాలమైన రహదారులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఆధునిక పార్కులతో మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, బాజీ, రామరాజు, సచిన్, సుధారాణి, చందన, హనుమంతు రావు, మల్లికార్జున్‌తో పాటు రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## పరిపాలనా వికేంద్రీకరణలో కేసీఆర్‌ది కీలక పాత్ర

**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపు**

**వనపర్తి రూరల్, అక్టోబర్ 09, జనంసాక్షి:**

తెలంగాణలో కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటుతో పరిపాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లాలు, మండలాల ఏర్పాటు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 11న కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వేడుకలు నిర్వహించాలని ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు ప్రజలు వందల కిలోమీటర్లు ప్రయాణించి ఇబ్బందులు పడేవారని, 33 జిల్లాలు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన ప్రజలకు చేరువైందని పేర్కొన్నారు. జిల్లా కార్యాలయాల ఏర్పాటు, స్థానిక ఉపాధి అవకాశాల పెరుగుదలకు ఈ సంస్కరణలు దోహదపడ్డాయని తెలిపారు. కొత్త మండలాల్లో కృతజ్ఞతా సభలు, కొత్త జిల్లాల్లో ర్యాలీలు నిర్వహించి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలపాలని నిరంజన్‌రెడ్డి కోరారు.

# గుడిసె దగ్ధం..ఆస్తి నష్టం

**నిత్యావసరాలు, బంగారం, నగదు బూడిద**

**రెండు ద్విచక్ర వాహనాలు సైతం దగ్ధం**



**శంకర్‌పల్లి, అక్టోబర్ 9 (జనం సాక్షి) :**

ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైన ఘటన మొకిలా పోలీస్‌స్టేషన్ పరిధిలోని దొంతాన్‌పల్లిలో గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని నిత్యావసర వస్తువులు, దుస్తులు, బంగారం, నగదుతో పాటు ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. అదృష్టవశాత్తు ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. మహబూబ్‌నగర్ జిల్లా గార్లపాడు గ్రామానికి చెందిన వెంకటమ్మ తన కుమారుడు ఆనంద్‌తో కలిసి గత 20 ఏళ్లుగా దొంతాన్‌పల్లిలోని ఇస్ఫాయ్ విశ్వవిద్యాలయం పక్కన గుడిసెలో నివసిస్తున్నారు. వెంకటమ్మ అదే విశ్వవిద్యాలయంలో హౌస్‌కీపింగ్ పనిచేస్తుండగా, ఆమె భర్త గోపాల్ ప్రైవేటుగా కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వెంకటమ్మ విధులకు వెళ్లే సమయంలో గుడిసెకు తాళం వేసి వెళ్లగా, ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మొకిలా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా, చేవెళ్ల అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని నిత్యావసర సరుకులు, దుస్తులు, మూడు మాసాల బంగారం, రూ.1,800 నగదు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. గుడిసె పక్కన ఉన్న రెండు మూడు ద్విచక్ర వాహనాలు కూడా దగ్ధమయ్యాయి. ఘటనపై మొకిలా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గద్వాల జిల్లా దశాబ్ది ఉత్సవాలు



- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థి సదస్సు, జోష్‌గా సాగిన 5కే రన్

**గద్వాల, అక్టోబర్ 10 (జనం సాక్షి) :** విద్యార్థి, యువజన సదస్సు,గద్వాల జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన సదస్సు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్ కేక్ కట్ చేశారు. కేసీఆర్ హయాంలో జిల్లా ఏర్పాటుతోపాటు మెడికల్, నర్సింగ్ కళాశాలలు అందుబాటులోకి వచ్చాయని హనుమంతు నాయుడు పేర్కొన్నారు.

జోష్‌గా 5కే రన్ ను,గద్వాల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్తో కలిసి పట్టణంలో 5కే రన్ ప్రారంభించారు. కేసీఆర్ హయాంలోనే మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ వంటి అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని హనుమంతు నాయుడు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే పరుగు నిర్వహించామన్నారు.ఈ దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా గద్వాల పట్టణం గులాబీ మయంగా మారింది.యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి 5కే రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.స్వరాష్ట్రంలో గద్వాల ను ప్రత్యేక జిల్లాగా మార్చడం వల్లే పాలన ప్రజలకు చేరువైందని నేతలు కొనియాడారు.ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న గద్వాల, నేడు విద్యా హబ్‌గా మారుతోందని హనుమంతు నాయుడు అన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో స్థానిక పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.నాడు సాగునీరు లేక వలసలు పోయిన జిల్లా.. నేడు కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులతో పచ్చని పొలాలతో కళకళలాడుతోందని గుర్తుచేశారు. కొత్త కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయాల నిర్మాణంతో జిల్లా రూపురేఖలే మారిపోయాయని నేతలు వివరించారు.జిల్లా సాధన కోసం నాడు జరిగిన ఉద్యమాలను, స్థానిక ప్రజల ఆకాంక్షలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు.రాబోయే రోజుల్లో నూ జిల్లా అభివృద్ధి కోసం యువత, విద్యార్థులు కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కేక్ కటింగ్ అనంతరం విద్యార్థులకు, రన్నర్లకు ప్రతిభా పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ ఉద్యమకారిణి గుడ్ల జ్యోతి కిరణ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

- సిరిసిల్ల పద్మశాలి సంఘం, కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి
- పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌కు విజ్ఞప్తి



హైదరాబాద్ (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అడ్వకేట్ జేఏసీ కో-కన్వీనర్‌గా చురుకైన పాత్ర పోషించిన సిరిసిల్లకు చెందిన సీనియర్ న్యాయవాది గుడ్ల జ్యోతి కిరణ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సిరిసిల్ల పద్మశాలి సంఘం, కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఆమె అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఇటీవల సిరిసిల్ల పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పద్మశాలి సామాజికవర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఆ హామీకి అనుగుణంగా గుడ్ల జ్యోతి కిరణ్‌కు అవకాశం ఇవ్వాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో అడ్వకేట్ జేఏసీ కో-కన్వీనర్‌గా ఆమె నిర్వహించిన పాత్రను, ప్రజా సమస్యలపై చేసిన కృషిని, సమాజ సేవలో పాల్గొన్న సందర్భాలను పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులకు రాజకీయంగా తగిన గుర్తింపు లభించాలని నాయకులు పేర్కొన్నారు. జ్యోతి కిరణ్‌కు శాసనమండలిలో అవకాశం కల్పించడం ద్వారా తెలంగాణ ఉద్యమంలో ఆమె చేసిన సేవలకు గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆమె అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పరిశీలించి ఎమ్మెల్సీగా ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎల్లారెడ్డిపేట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ గౌస్, కాంగ్రెస్ నాయకుడు వైద్య శివప్రసాద్, జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ కోడం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, వంగరి దేవదాసు, మేన ప్రసాద్, చేపూరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నదాత భాను, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ స్వర్గం రాజు, సాయిబాబా ఆలయ డైరెక్టర్ అడ్డగట్ల శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రేగొండ సందీప్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ గుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్

## నవంబర్ 19 నుంచి 22 వరకు..

- 3,000 మంది ప్రతినిధులు.. 400 ప్రదర్శన శాలలు
- గ్లోబల్ సమ్మిట్ స్థాయిలో ఏర్పాట్లు చేయాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 9 (జనంసాక్షి): హైదరాబాద్‌లో నవంబర్ 19 నుంచి 22 వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో నాలుగు గంటలపాటు జరిగిన సమీక్షలో వసతి, రవాణా, ఆతిథ్యం, పర్యాటక ప్రాంతాల సందర్శనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుమారు 3,000 మంది ప్రతినిధులు, 400 ప్రదర్శన శాలలతో జరిగే సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతోపాటు వివిధ రాష్ట్రాల మంత్రులు హాజరుకానున్నారు.

### రోడ్ల అభివృద్ధికి కీలక ప్రాజెక్టులు

సదస్సుకు వచ్చే ప్రతినిధులకు విమానాశ్రయం నుంచి తిరుగు ప్రయాణం వరకు సహాయ సహకారాలు అందించేందుకు విభాగాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని మంత్రి సూచించారు. రహదారుల నిర్మాణం, ఆధునిక సాంకేతికత, భద్రత, మౌలిక సదుపాయాలపై చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో రూ.25 వేల కోట్లతో నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు ప్రధాన లేన్లు, రెండు సర్వీస్ లేన్లతో విస్తరించేందుకు రూ.12,073 కోట్ల ప్రాజెక్టుకు తుది అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి భూసేకరణ పూర్తయిందని, మళ్లీ టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దక్షిణ భాగాన్ని కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు రూ.7,600 కోట్ల అంచనా వ్యయంతో 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించినట్లు వెల్లడించారు. దీనివల్ల భక్తుల ప్రయాణం సురక్షితంగా మారడంతోపాటు నల్లమల అటవీ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ఐఆర్‌సీ ద్వారా తెలంగాణకు జాతీయ స్థాయిలో గుర్తింపు, పెట్టుబడులకు అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షలో ఐఆర్‌సీ కార్యదర్శి జనరల్ రాహుల్ గుప్తా, డైరెక్టర్ సురేందర్ గర్గ్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, కేంద్ర రహదారుల శాఖ ప్రాంతీయ అధికారి కృష్ణప్రసాద్, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు ధర్మారెడ్డి, వసంత్ నాయక్, బి.వి.రావు, నర్సింగరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యలో ముందుండాలి

- టీసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : డిజిటల్ విద్య అనుసరించడంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు దేశంలోనే మొదటి స్థానంలో నిలవాలని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ టి-సాట్ కార్యాలయంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన పీఎం ఈ విద్య డీటీహెచ్ చానళ్ల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ముగింపు సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ప్రతిభ కల్గిన ఉపాధ్యాయులు రాష్ట్రంలోని సుమారు 20 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్న విద్యార్థులకు డిజిటల్ విద్యను నేర్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ఉండే మొబైల్ ఫోన్లలో టి-సాట్ యాప్ తో పాటు పీఎంఈ-విద్య యాప్ సైతం డౌన్ లోడ్ చేసి డిజిటల్ పాఠాలపై ఆసక్తి పెరిగే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ కు డిజిటల్ కంటెంట్ రూపొందించడంలో మెలకువలు నేర్పే లక్ష్యంతో కేంద్ర విద్యాశాఖ ఎస్సీఈఆర్టీ, సీఐఈటీ ఆధ్వర్యంలోని పీఎం ఈ విద్యా డీటీహెచ్ చానళ్ల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యపై అమితాశక్తిని చూపిస్తారని, అందుకే విద్యాశాఖను ఆయనే నిర్వహిస్తున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు, టీచర్ల నియామకాలు కొనసాగిస్తూ విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగాన్ని దేశంలో అత్యుత్తమంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆర్. రమేశ్ కుమార్ మాట్లాడుతూ టెలివిజన్ ప్రొడక్షన్, స్క్రిప్ట్ రైటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, ఏఐ టూల్స్ వినియోగం వంటి అంశాలపై నాలుగు రోజులు శిక్షణ అందుకున్న ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగతా ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యపై అవగాహన కల్పించాలని సూచించారు. 2027 నవంబర్ లో నిర్వహించే 'పరాక్' ఎవాల్యూయేషన్ టెస్ట్ తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి 10 ర్యాంకుల్లో నిలిపే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నాలు మొదలు పెట్టాలని సూచించారు. టి-సాట్ లో నేర్చుకున్న అంశాలను రోజువారి పాఠశాల పనుల్లో ఆచరించాలని, దీర్ఘకాలం వీటిపట్ల ఆసక్తితో ఉండాలన్నారు. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో ఎలా అమలుపరుస్తున్నారో చెక్ చేసేవిధంగా మూడునెలలకోసారి కెపాసిటీ బిల్డింగులో పాల్గొన్న ఉపాధ్యాయులతో జూమ్ మీటింగులు నిర్వహించి నిరంతర పర్యవేక్షణ చేస్తామన్నారు. పీఎం ఈ విద్య తెలంగాణ కో-ఆర్డినేటర్ డాక్టర్ కోమల్ అరోరా పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నంద్యాల కళ్యాణి రెడ్డి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించగా టి-సాట్ ఈడీ సాధిక్ పాషా, జీఎం లింగారెడ్డి, ఎస్సీఈఆర్టీ, సీఐఈటీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర బెహరా, పీఎం ఈ విద్య డీటీహెచ్ చానల్ ఇంచార్జి ప్రొఫెసర్ అభయ్ కుమార్, సీఐఈటీ పీఎం ఈవిద్యా ఇంచార్జి హెడ్, ఈడీ పూర్వీ చాజెడ్ జూమ్ లో సందేశమివ్వగా అకడమిక్ కన్సల్టెంట్, పీఎం ఈవిద్య టీవీ ప్రొడ్యూసర్ బినితా రాయ్, అకడమిక్ కన్సల్టెంట్ డా. వైశాలి, అకడమిక్ కన్సల్టెంట్ రుచి ఎల్ ఖాత్రి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ, సైట్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా 100 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో బదిలీలు.. పోస్టింగ్‌లు

హైదరాబాద్ (జనంసాక్షి) : రెవెన్యూ శాఖలో పలువురు డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు బదిలీలు, కొత్త పోస్టింగ్‌లు ఇస్తూ ఈ శాఖ ముఖ్యకార్యదర్శి లోకేష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి. రాజా గౌడ్ ను నిజామాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. ప్రసూనాంబను జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. రవాణా, రోడ్లు-భవనాలు (హౌసింగ్) శాఖలో డిప్యుటేషన్‌పై ఉన్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి. వెంకట మాధవరావును నిర్మల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. మహబూబ్‌నగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)గా ఉన్న డిప్యూటీ కలెక్టర్ పి. రామిరెడ్డిని వనపర్తి జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్ఓ)గా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ ఎ. యాదగిరికి మహబూబ్‌నగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) బాధ్యతలు అప్పగించారు. వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ మోహన్ సింగ్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)గా బాధ్యతలు అప్పగించారు. డిప్యూటీ కలెక్టర్ పి. పద్మప్రియకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) సేవలకు డిప్యుటేషన్‌పై పోస్టింగ్ ఇచ్చారు. తొలుత ఏడాది పాటు సాధారణ ఎఫ్.ఎస్. నిబంధనలు, షరతుల ప్రకారం ఆమె సేవలు అందించనున్నారు. డిప్యూటీ కలెక్టర్ కృష్ణయ్యకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యూఎల్‌సీ)గా పోస్టింగ్ ఇచ్చారు. తహసీల్దార్ జి. కుమారస్వామిని రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) కార్యాలయం నుంచి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)గా బదిలీ చేశారు.

# ఐజేయూ పేరుతో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

- ఐజేయు, టీయూడబ్ల్యూజే సంఘాల వెల్లడి

హైదరాబాద్ (జనంసాక్షి) : ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు)కు చెందిన ముగ్గురు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులుగా నియామకమైనట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ రికార్డుల్లో ఎలాంటి నామ రూపాలు లేని ఓ సంఘం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) జాతీయ ఉపాధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, నగునూరి శేఖర్ లు సంయుక్త ప్రకటనలో ఖండించారు. వాస్తవానికి, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను బలహీనపరచడంతో పాటు, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, ఐజేయు సహా పలు జాతీయ జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా చేసిందని, ప్రస్తుతం కొన్ని రాష్ట్ర స్థాయి జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్‌లకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించబడిందని వారు తెలిపారు. అందులోనూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నవారికే ప్రాతినిధ్యం కల్పించారనే విమర్శలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై కనీస అవగాహన లేకుండా ఓ సంఘం గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. తమవారిగా చెప్పు కుంటున్న ఆ ముగ్గురు ప్రతినిధులు జాతీయ సంఘ నాయకులు కాదని, ఆయా రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టు సంఘాల నాయకులు మాత్రమేనని వారు అన్నారు. ఆరు సంవత్సరాల క్రితమే ఐజెయు నుంచి బహిష్కరించబడిన వ్యక్తులను ఇప్పటికీ ఐజెయు నాయకులుగా చిత్రీకరిస్తూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని జర్నలిస్టులు నమ్మవద్దని వారు కోరారు. ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ లో సదరు వ్యక్తులు ఐజెయు కు సంబంధించిన వారని ఎక్కడ పేర్కొన్నారో? చూపించాలని వారు సవాల్ చేసారు. పీసీఐ లో ఆ ముగ్గురు ఏ కేటగిరి క్రింద నియమించబడ్డారో నోటిఫికేషన్ లో స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, ఐజేయు సంఘం పేరును వాడడం సహించరాని దన్నారు. ఐజేయు ప్రతినిధులనే పదం నోటిఫికేషన్ లోనే కాదు, వారి దరఖాస్తుల్లో కూడా ఉండదని వారు స్పష్టం చేసారు. వాస్తవాలను వక్రీకరించి, ఐజెయు పేరును ఉపయోగించుకుని తప్పుడు ప్రచారం చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఐజేయు, టీయూడబ్ల్యూజే నేతలు విరాహత్ అలీ, రాంనారాయణ, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, శేఖర్ లు హెచ్చరించారు.

# గుడ్డు పోషక విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

- పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అండ
- ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యం
- మంత్రి వాకిటి శ్రీహరి




హైదరాబాద్, అక్టోబర్ 9 (జనంసాక్షి) : ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, అందులో గుడ్డు ఎంతో ముఖ్యమైనదని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అంతర్జాతీయ ఎగ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో గుడ్డు పోషక విలువలపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గుడ్డు, పాలు, మాంసం వంటి పోషకాహార పదార్థాల వినియోగంపై సమాజంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, సమతుల ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని మంత్రి అన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ గుడ్డు పోషక విలువల గురించి తెలియజేయాలని సూచించారు. జీవితంలో ఎన్ని విజయాలు సాధించినా ఆరోగ్యం బాగాలేకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. తాను కూడా ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని వ్యక్తిగత అనుభవాల ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

### పౌల్ట్రీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గుడ్డు ఉత్పత్తి అనేది కేవలం కోళ్ల పెంపకానికే పరిమితం కాదని, దాని వెనుక రైతులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు, పశు వైద్యులు, శాస్త్రవేత్తలు, రవాణా, మార్కెటింగ్ రంగాలకు చెందిన అనేక మంది శ్రమ దాగి ఉందని మంత్రి అన్నారు. పౌల్ట్రీ రంగం అభివృద్ధి చెందితే రైతులకు ఉపాధి, ప్రజలకు పోషకాహారం అందుబాటులోకి రావడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లే పౌల్ట్రీ రంగంలోని సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమ ప్రతినిధులు, పౌల్ట్రీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే పోషకాహారం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పిల్లలకు గుడ్డు అందించే కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తించి, పోషకాహారంపై అవగాహనను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల గిరిజన తండాల వరకు గుడ్డు వినియోగం, పోషక విలువలపై ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన గుడ్లు అందించడం ఎంత ముఖ్యమో, వాటి ఉత్పత్తి, నిల్వ, రవాణా, విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. వినియోగదారులకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా సంబంధిత వర్గాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశ్రమ ప్రతినిధులతో చర్చించి, ప్రభుత్వ స్థాయిలో పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం, రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, వైద్య నిపుణులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గుడ్డు పోషక విలువలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు, పౌల్ట్రీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పౌల్ట్రీ రంగం యజమానులు, ముఖ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి నా కుటుంబాన్ని లాగొద్దు

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్ (జనంసాక్షి) : ఏఐఎంఐఎం శాసనసభా పక్ష నేత, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై స్పందిస్తూ అత్యంత కీలక వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. ఇటీవలే తాను రాజకీయాల నుంచి వైదొలుగుతానని చేసిన ప్రకటనలపై భిన్నమైన చర్చలు సాగుతున్న నేపథ్యంలో ఆయన తాజా అంశాలపై స్పష్టతనిచ్చారు. తన కుటుంబాన్ని అనవసరంగా రాజకీయాల్లోకి లాగొద్దని, రాజకీయ ప్రత్యర్థులను ఆయన గట్టిగా హెచ్చరించారు. తన వ్యక్తిగత నిర్ణయం కంటే పార్టీ, ప్రజల అభీష్టమే తనకు సర్వోన్నతమని పేర్కొంటూ.. జమాత్ ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట నుంచే కచ్చితంగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. తాను ఎల్లప్పుడూ నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేశానని, అందుకే నియోజకవర్గ ప్రజలు వరుస ఎన్నికల్లో తనను తిరుగులేని మెజారిటీతో గెలిపిస్తూ వస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా తన సేవా కార్యక్రమాలు, కుటుంబ అంశాలపై అక్బరుద్దీన్ ఒవైసీ భావోద్వేగంగా స్పందించారు. ఇటీవల తన కుమార్తె వివాహం నిశ్చయమైన వేళ ఒక తండ్రిగా ఎంతో ఆనందించినప్పటికీ.. సమాజంలోని అనాథ పిల్లల భవిష్యత్తును విస్మరించలేదని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు 12 రోజుల సెలవులు

- బతుకమ్మ, దసరా సందర్భంగా నిర్ణయం
- లబ్ధిదారులకు ముందస్తుగానే టేక్ హోమ్ రేషన్ పంపిణీకి అనుమతి

హైదరాబాద్ (జనంసాక్షి) : మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు 12 రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవుల కాలంలో లబ్ధిదారులకు సాధారణంగా అందించే వేడి భోజనం (హాట్ కుక్డ్ మీల్)కు బదులుగా టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయి. ఈ మేరకు తమ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, హెల్పర్లకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారులు, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులను శాఖ ఆదేశించింది. ప్రభుత్వ స్కూల్ టీచర్ల మాదిరిగానే తమకు బతుకమ్మ, దసరా సెలవులు మంజూరు చేసినందుకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. అంగన్వాడీ చరిత్రలోనే మొదటిసారిగా దసరా సెలవులు ఇచ్చి అంగన్వాడీ టీచర్స్ ని హెల్పర్స్ ని బతుకమ్మ సంబరాలు సంబరంగా చేసుకోమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కి ఇంద్ర ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షురాలు డి అన్నపూర్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370